# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం


ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం, 10 జూన్ 2024 | సంపుటి: 17 | సంచిక: 37 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , జేష్ఠ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:51 AM , సూర్యాస్తమయం : 06:4... ...గము : ధాత్రి యోగము, ఫలితము: కార్యజయం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http... Mail: prajajyothidaily@gmail.com


## నైరుతి రుతుపవనాల ప్రభావం

### రానున్న మూడు రోజులు వర్షాలు




రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు దాదాపు విస్తరించాయని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే కురిసే అవకాశం ఉందని తెలిపింది. అంతే కాకుండా అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. కొన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్ కూడా జారీ

మిగతా 2లో..

## యాదగిరిగుట్టలో భక్తుల సందడి

**పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు**



యాదాద్రి భువనగిరి : యాదగిరి గుట్టకు భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవు కావడంతో పెద్ద సంఖ్యలో తరలివచ్చి లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్నారు. భక్తజనంతో ఆలయ మాఢవీధులు, క్యూలైన్లు, ప్రసాద విక్రయశాలలు

మిగతా 2లో..





# నరేంద్రమోదీ అనే నేను..

## మూడోసారి ప్రధానమంత్రిగా మోదీ ప్రమాణ స్వీకారం


చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. 3వ సారి ప్రధానిగా నరేంద్రమోదీ ప్రమాణం చేసి.. నెహ్రూ రికార్డును సమం చేశారు. హ్యాట్రిక్ విజయాలతో ఎన్డీఏ కూటమిని అధికారంలోకి తీసుకువచ్చిన మోదీ.. ముచ్చటగా 3వ సారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. తరలి వచ్చిన విదేశీ అతిథులు, వీవీఐపీలు, సెలబ్రిటీలు, వేలాది మంది ప్రజల సమక్షంలో రాష్ట్రపతిభవన్‌లో కన్నులపండువగా ఈ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తొలుత నరేంద్ర మోదీతో ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రధాని మోదీ ప్రమాణం అనంతరం ద్రౌపది ముర్ము కేబినెట్ మంత్రులు, సహాయ మంత్రులతో ప్రమాణస్వీకారం చేయిస్తున్నారు.. ప్రధాని ప్రమాణం తర్వాత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాజ్‌నాథ్‌సింగ్, అమిత్‌షాతో ప్రమాణం చేయించారు.

- ప్రముఖులతో కిక్కిరిసిన రాష్ట్రపతి భవన్
- దేశ, విదేశాల నుంచి ప్రముఖులు హాజరు
- రాష్ట్రపతి భవన్ చుట్టూ మూడంచెల భద్రత
- ఆవిష్కృతమైన చారిత్రక ఘట్టం..
- 72 మందితో కొలువుదీరిన నమో 3.0 ప్రభుత్వం
- విపక్షాలకు 11 మంత్రి పదవులు
- అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత

ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ మూడోసారి ప్రమాణ స్వీకారం చేశారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఆదివారం మోదీతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణం చేయించారు. దీంతో మోదీ వరుసగా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రెండో నేతగా రికార్డు సృష్టించారు. అంతకుముందు తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ మూడుసార్లు ప్రధానిగా ప్రమాణం చేసిన సంగతి తెలిసిందే. కాగా, మోదీ ప్రమాణ స్వీకారం సందర్భంగా రాష్ట్రపతి భవన్ చుట్టూ మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. రాష్ట్రపతి భవన్‌లో దేశ ప్రధానిగా మోదీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి దేశ, విదేశాల నుంచి ప్రముఖులు హాజరయ్యారు. దీంతో రాష్ట్రపతి భవన్ కిక్కిరిసిపోయింది. ఈ వేడుకలకు బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనాతోపాటు శ్రీలంక, భూటాన్, నేపాల్, మారిషస్, షేరింగ్ టోబ్గె నేతలు హాజరయ్యారు. అదే విధంగా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతోపాటు మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, రాజకీయ, సినీ, వ్యాపారస్తులు తరలివచ్చారు. 72 మందితో మోదీ కేబినెట్ సిద్ధం అయింది. వీరిలో 30 మందికి కేబినెట్ హోదా..–ఐదుగురు సహాయ మంత్రులు ,36 మంది సహాయ మంత్రులుగా ప్రమాణం చేశారు. మోదీ కేబినెట్‌లో 27 మంది ఓబీసీలు, ఎస్సీ–10, ఎస్టీ–5, మైనార్టీలు–ఐదుగురు ఉన్నారు. మిత్రపక్షాలకు 11 మంత్రి పదవులు ఇచ్చారు. 43 మందికి మూడుసార్లు మంత్రులుగా పనిచేసిన అనుభవం ఉండగా..23 మందికి రాష్ట్రాల్లో మంత్రులుగా పనిచేసిన అనుభవం ఉంది.కాగా.. ప్రధానిగా నరేంద్రమోదీ మోడోసారి

మిగతా 2లో..





## కేంద్రమంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన బండి సంజయ్, కిషన్ రెడ్డి

భారత ప్రధానిగా మోదీ ప్రమాణస్వీకారం చేశారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో ఆయన ప్రమాణస్వీకారం చేశారు. మోదీ తరువాత పలువురు ఎంపీలు కేంద్రమంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. వీరిలో తెలంగాణకు చెందిన ఎంపీలు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు కూడా ఉన్నారు. ముందుగా కిషన్ రెడ్డి చేశారు. ఆ తరువాత బండి సంజయ్ చేశారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్రమంత్రులుగా ప్రమామణ స్వీకారం చేయడంతో వారికి కుటుంబ సభ్యులు, తెలుగు ప్రజలు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలుపుతున్నారు. కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి రెండోసారి ప్రమాణస్వీకారం చేశారు. బండి సంజయ్

మిగతా 2లో..

## జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు విడుదల

**ఫలితాల్లో తెలంగాణ విద్యార్థులు సత్తా**

**టాప్ -10 ర్యాంకుల్లో మూడు రాష్ట్ర విద్యార్థులే**



జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు విడుదలయ్యాయి. ఐఐటీ మద్రాస్ ఉదయం 10 గంటలకు ఫలితాలను విడుదల చేసింది. ఫలితాలు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. కాగా జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో తెలంగాణ విద్యార్థులు సత్తాచాటారు. టాప్ -10 ర్యాంకుల్లో మూడు రాష్ట్ర విద్యార్థులే కైవసం చేసుకున్నారు. హైదరాబాద్ విద్యార్థి బీ సందేశ్ ఆలిండియా మూడోర్యాంకుతో అదరగొట్టాడు. ఇక పుట్టి కుశాల్‌కుమార్ ఐదోర్యాంకు, ఎస్ఎస్‌డీబీ సిద్ధిక్ పదో ర్యాంకుతో సత్తాచాటారు. జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు ఆదివారం విడుదలయ్యాయి. ఐఐటీ మద్రాస్ ఈ ఫలితాలను విడుదల చేసింది.ఆలిండియా టాప్ -10లో ఐఐటీ మద్రాస్ జోన్ నుంచి నలుగురు విద్యార్థులు చోటు దక్కించుకున్నారు. దీంట్లో ముగ్గురు తెలంగాణ విద్యార్థులుండటం విశేషం. మద్రాస్ జోన్ నుంచి టాప్ -100లో 9, టాప్ -200లో 13, టాప్ -300లో 27, టాప్ -400లో 38, టాప్ -500లో 48 మంది విద్యార్థులున్నారు.

మిగతా 12లో..

## గ్రూప్-4 మెరిట్ జాబితా విడుదల

తెలంగాణ గ్రూప్-4 మెరిట్ జాబితాను టీజీపీఎస్సీ విడుదల చేసింది. రాష్ట్రంలో 8,180 గ్రూప్-4 పోస్టుల భర్తీ ప్రక్రియలో కీలకమైన ధృవపత్రాల పరిశీలనకు టీజీపీఎస్సీ తేదీని ఖరారు చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి 9న జనరల్ ర్యాంకుల జాబితాను ప్రకటించిన విషయం తెలిసిందే.

మిగతా 12లో..

## రామోజీరావుకు అంతిమ వీడ్కోలు



ఈనాడు గ్రూప్ ఛైర్మన్ రామోజీరావు అంత్యక్రియలు ముగిశాయి. తెలంగాణ ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో కార్యక్రమాన్ని పూర్తి చేశారు. గౌరవ సూచకంగా పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. రామోజీ ఫిల్మ్ సిటీలోని ఆయన నిర్మాణం చేయించుకున్న స్మృతి వనం వద్ద అంతిమ సంస్కారాలు జరిగాయి. రామోజీరావు చితికి ఆయన కొడుకు కిరణ్ నిప్పుపెట్టారు. ఈనాడు గ్రూప్ సిబ్బంది, అభిమానుల మధ్య రామోజీరావు అంత్యక్రియలు ముగిశాయి. రామోజీరావు అంత్యక్రియలు కార్యక్రమానికి టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు హాజరయ్యారు. రామోజీ నివాసం నుంచి స్మృతివనం వరకు అంతిమయాత్ర సాగింది. ఇందులో పాల్గొన్న చంద్రబాబు, ఆయన పాడి మోశారు. అంత్యక్రియల్లో టీడీపీ అధినేత చంద్రబాబు, నారా లోకేష్, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, తెలంగాణ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, సీతక్కతోపాటు పలువురు బీజేపీ ఎంపీలు హాజరయ్యారు.

ఏపీ నుంచి సుజనాచౌదరి, ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి పుల్లారావు, చింతమనేని, రఘురామకృష్ణరాజు, అరిమిల్లి రాధాకృష్ణ, వెనిగండ్ల రాము హాజరయ్యారు.



## నరాలు తెగే ఉత్కంఠ పోరులో పాక్‌ను చిత్తు చేసిన భారత్

టీ20 వరల్డ్ కప్– 2024లో న్యూయార్క్ వేదికగా పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. చివరి నిమిషం వరకు ఉత్కంఠతో సాగిన ఈ మ్యాచ్‌లో భారత్ జట్టు చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌ను 6 పరుగుల తేడాతో ఓడించింది. టాస్ ఓడి తొలుత భారత్ బ్యాటింగ్ చేపట్టిన కాసేపటికే వరుణడు ఆటంకం సృష్టించాడు.

మిగతా 2లో..

## టెర్రరిస్టుల పంజా..

### బస్సులో వెళ్తున్న యాత్రికులపై కాల్పులు 10 మంది మృతి, 33 మందికి గాయాలు

జమ్మూకాశ్మీర్‌లో టెర్రరిస్టులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 10మంది యాత్రికులు మృతిచెందారు. ఆదివారం రీయాసీ జిల్లాలో యాత్రికులు ప్రయాణిస్తున్న బస్సుపై ఉగ్రవాదులు ఒక్కసారిగా కాల్పులు జరిపారు. బస్సు శివఖోడా ఆలయం నుంచి కత్రాకు తిరిగి వస్తున్న తరుణంలో ఉగ్రవాదులు కాల్పులకు పాల్పడ్డారు. ఈ ఘటన జరగడంతో బస్సు ఒక్కసారిగా లోయలో పడిపోయింది. అందులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు 10 మంది మృతిచెందారు. 33 మంది వరకు గాయపడ్డారు. దాడి జరిగిన

మిగతా 12లో..




## ఎన్నికల కోడ్ ముగిసింది..

**అధికారులు జవాబుదారీ తనంతో పనిచేయాలి**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

ఖమ్మం జిల్లా మధిర క్యాంపు కార్యాలయంలో మధిర అభివృద్ధిపై అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల కోడ్ ముగిసింది అధికారులు అభివృద్ధి పనుల వేగవంతం పెంచాలన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం ప్రజలకు హామీలు ఇచ్చామన్నారు. అధికారుల జవాబుదారీ తనంతో పనిచేయాలని తెలిపారు. మధిర అండర్ డ్రైనేజీ నిర్మాణం కోసం 25 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు.

మిగతా 12లో..





## గల్లీ నుండి ఢిల్లీ స్థాయికి బండి.. కేంద్ర మంత్రిగా బండి సంజయ్

- రెండు సార్లు సహకార బ్యాంకు డైరెక్టర్
- రెండు పర్యాయాలు కార్పొరేటర్
- రెండు దపాలుగా కరీంనగర్ ఎంపీ
- ఇప్పుడు కేంద్ర మంత్రి గా బండి సంజయ్

జమ్మికుంట, జూన్9( ప్రజా జ్యోతి):

దేశంలో మోదీ మూడో సారి ప్రధానిగా ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు..ఈ క్రమంలో 50 మందికిపైగా మంత్రులతో కూడిన జంబో కేబినెట్ కూడా ఇవాళ ప్రమాణ స్వీకారం చేశారు. అయితే తెలంగాణ నుంచి ఇద్దరికి మంత్రి పదవి వరించగా అందులో ఒకరు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్..ఆర్ఎస్ఎస్‌లో స్వయం సేవకుడిగా ప్రారంభమైన ఆయన ప్రయాణం కేంద్ర మంత్రి వరకు సాగింది...బండి సంజయ్ వరుసగా రెండోసారి కరీంనగర్ నుంచి ఎంపీగా విజయం

మిగతా 12లో..

# సంపాదకీయం

## రాజకీయాలను పక్కన పెట్టాలి

కేంద్రంలో ఎన్‌డిఎ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం ఏర్పడబోతోంది. ఎపిలో కూడా చంద్రబాబు నాయుడు మరోమారు అధికార పగ్గాలు చేపట్టబోతున్నారు. ఈ క్రమంలో ఎన్‌డిఎ ప్రభుత్వం గతం కన్నా మిన్నగా పనితీరు ప్రదర్శించాల్సి ఉంది. ప్రజల సమస్యలపై తక్షణం స్పందించాలి. దేశాభివృద్ధికి రూట్‌మ్యాప్ సిద్దం చేసుకోవాలి. రాష్ట్రాలను అభివృద్ధి చేసే క్రమంలో పార్టీలకు అతీతంగా నడుచుకోవాలి. అలాగే అధికారం అడ్డం పెట్టుకుని అవినీతి, అక్రమాలకు పాల్పడి, రాష్ట్రాలను దివాళా తీయించిన నిరంకుశ నేతలను ప్రజల ముందు దోషులుగా నిలబెట్టి చర్యలు తీసుకోవాల్సిందే. ఈ క్రమంలో ఎపిలో జగన్, తెలంగాణలో కెసిఆర్ అవినీతి అక్రమాస్తుల కేసులు మళ్లీ ముందుకు రానున్నాయి. జగన్ ఇప్పటికే బెయిల్‌పై ఉంటూ రాజ్య మేలారు. అలాగే అనేక అవినీతి కేసుల్లో పీకల్లోతు వరకు మునిగారు. వీటిని తవ్వి తీయడానికి అధికారంలోకి వచ్చే తెలుగుదేశం తప్పకుండా ప్రయత్నం చేస్తుంది. ఇక్కడ తెలంగాణలో కూడా కెసిఆర్ ఫోన్‌ట్యాపింగ్ ప్రకంపనలు సృష్టిస్తోంది. మరోవైపు ఒక్కటంటే ఒక్క ఎంపి సీటు గెలవకపోవడంతో బిఆర్‌ఎస్ ప్రభ పూర్తిగా దెబ్బతిన్నది. దీంతో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కూడా ఉంటారో..జారుకుంటారో తెలియని పరిస్థితి ఉంది. ఈ క్రమంలో ఇరు తెలుగు రాష్ట్రాల్లో ఓటమి పాలయిన మాజీ ముఖ్యమంత్రులకు కేసులను ఎదుర్కోక తప్పని పరిస్థితి రాబోతున్నది. మొన్నటి వరకు ఎన్నికల కోడ్ కారణంగా కొంత స్తబ్దత ఏర్పడింది. జగన్ కూడా అధికారంలో ఉండగా విచ్చలవిడిగా అధికార దుర్వినయోగానికి పాల్పడ్డారు. చంద్రబాబును, ఆయన అనుచరులను వేటాడి వెంటాడారు. ఇవన్నీ చూస్తూ ఊరుకునే కేసులు కావు. ప్రధానంగా ఇసుక, మట్టి మాఫియాలు దోచుకున్నాయి. అలాగే మద్యపాన నిషేధం చేయకపోగా లోకల్ బ్రాండ్లతో వేలకోట్లు దొచారు. వీటన్నటిపైనా టిడిపి శ్రేణులు గత ఐదేళ్లుగా పోరాడుతున్నారు. అనేక కేసులు ఎదుర్కొన్నారు. ఇలాంటి వాటిని చూస్తూ ఊరుకుంటారనడానికి లేదు. అనేక రంగాల్లో అవతవకలు జరిగాయి. భూ ఆక్రమణలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. అన్నింటికి మించి వివేకానందరెడ్డి మర్డర్ కేసును సిబిఐ దర్యాప్తు చేస్తోంది. ఈ కేసు సక్రమంగా సాగడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. కేంద్రంలో ఇప్పుడు మోడీ ప్రభుత్వం ఏర్పడ్డా ఎన్‌డిఎ భాగస్వాములకు ప్రాధాన్యం పెరిగింది. చంద్రబాబుకు కూడా ప్రాధాన్యం మరింతగా పెరిగినట్లే . ఈక్రమంలో అనేక అవినీతి కేసుల్లో చరంద్రబాబు చూస్తూ ఊరుకుంటారనడానికి లేదు. కేంద్రంపై ఒత్తడి తెచ్చికేసుల దర్యాప్తులో వేగం పెంచే అవకాశం ఉంది. అలాగే ఎన్‌డిఎ ప్రభుత్వంలో చేరితే తెలుగుదేశం పార్టీ కీలకమైన మంత్రి పదవులను పట్టుబట్టి తీసుకునే అవకాశం ఉంటుంది. దీంతో కేంద్రంలో కీలకంగా ఉంటారు. ఇకపోతే తెలంగాణలో కూడా ఇదే పరిస్థితి ఉంది. బిజెపి ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్‌ను ఇరికించే ప్రయత్నం చేశారన్న విషయంలో బిజెపి ఊరుంటుందనడానికి లేదు. ఇప్పుడు బిఆర్‌ఎస్‌తో అంటకాగాల్సిన అవసరం కూడా బిజెపికి లేదు. వందల మంది ఫోన్లను ట్యాప్ చేయించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చివరకు రాజకీయంగా అతఃపాతాళానికి తొక్కివేయబడ్డారు. రాజకీయంగా ఇప్పటికప్పుడు చక్రం తిప్పేది లేదు. మరో ఐదేళ్ల వరకు రాజకీయాలు ఎలా ఉంటాయో తెలియదు. అప్పటి వరకు బిఆర్‌ఎస్ నిలదొక్కుకునేది కూడా కష్టమే. ఉన్న ఎమ్మెల్యేలు కూడా అంటిపెట్టుకుని ఉంటారని కూడా లేదు. ఈ క్రమంలో కేసుల్లో ఇరుక్కోకుండా ఉండేందుకు సాయం చేసేవారు కూడా లేదు. సొంత మనుషులను పరాయివాళ్లలా అనుమానించి దూరం చేసుకున్నారు. ఉద్యమం నాడు వెన్నంటి నడిచిన వారెవరూ ఆయన వెంటలేరు. ఇప్పుడు ఆయనే ఒంటరి అయ్యారు. పార్లమెంట్ ఎన్నికలతో పార్టీ మొత్తంగా దెబ్బతింది. ఒక్కటంటే ఒక్క ఎంపి సీటు గెలవకపోవడం, డిపాజిట్లు కూడా దక్కకపోవడంతో ప్రజల్లో ఉన్న ఆదరణ కూడా పోయింది. అధికారమంటే బాధ్యత అనే విషయం విస్మరించి, తమకు ప్రత్యర్థులే ఉండకూడదన్న ధోరణితో వ్యవహరించడం వల్లనే కేసీఆర్‌కు ప్రస్తుత దుస్థితి దాపురించింది. కేసీఆర్ తరహాలో అధికారంతో విర్రవీగిన వారికి ఈ తరహా పతనమే తప్పదని జగన్ కూడా రుజువు చేశారు. కేంద్రంలో మోడీ కూడా ఇదే తరహాలో అధికార ఆధిపత్యం చెలాచించినా..గుడ్డిలో మెల్లలా కూటమితో బయటపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు అహంకారంతో వ్యవహరించరాదని మోడీ, జగన్, కెసిఆర్‌ల ఉదాహరణలు చెప్పుకోవాలి. బలమైన నాయకులను పక్కన పెట్టుకోగూడదని కోరుకుంటారు. ప్రాంతీయ పార్టీలలో ఈ ధోరణి అధికంగా ఉంటుంది. కేసీఆర్,జగన్ కూడా ఇదే మార్గంలో పయనించి ఇప్పుడు అధికారం కోల్పోయారు. తెలంగాణ ఉద్యమంతో మమేకమై పార్టీని నమ్ముకొని ఉన్నవాళ్లను కాదని ప్రజాబలం లేని వాళ్లను, తనకు వంత పాడే వాళ్లను కేసీఆర్ తన చుట్టూ నింపుకొన్నారు. ఫలితంగా బలమైన నాయకులు దూరమయ్యారు. ప్రజాబలం లేకపోయినా కేసీఆర్ మనసెరిగి వ్యవహరించడం ద్వారా లాభపడుతూ వచ్చిన వాళ్లు ఇప్పుడు ఒక్కొక్కరుగా ఆయనను విడిచి వెళ్లిపోయారు. ఎన్‌డిఎ పక్షాలకు ఇంకా కొంచె ఎక్కువ సీట్లు వచ్చి, బిజెపికి తక్కువ సీట్లు వచ్చివుంటే మోడీ పరిస్థితి కూడా రివర్స్ అయ్యేది. కానీ అదృష్టంకొద్దీ మోడీ బయట పడ్డారు. మోడీ కూడా తన విధానాలను సమీక్షించుకోవాలి. ప్రజలు మెచ్చే పాలన అందించే ప్రయత్నం చేయాలి. ప్రజలు పడుతున్న బాధలను తెలుసుకుని వాటి పరిష్కారానికి పనిచేయాలి. ఎన్‌డిఎ పక్షాలు ఇప్పుడు కీలక భూమిక పోషించాలి. రాష్ట్రాల్లో విచ్చలవిడిగా వ్యవహరించి, అప్పుల కుప్ప చేసిన రాష్ట్రాలను గాడిలో పెట్టాలి. రాజకీయాలకు అతీతంగా కేంద్ర, రాష్ట్రాలు కలసి పనిచేయాలి. ప్రజలకు అవసరమైన పనుల విషయాలో రాజకీయాలను పక్కన పెట్టాలి. ఉమ్మడి ఎజెండాకు అనుగుణంగా, అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగాలి. అలాగే అవినీతికి పాల్పడ్డ నేతలను బజారులో నిలబెట్టాల్సిందే. అవినీతి, అధికార దుర్వినియోగం చేసిన వారిని ఉపేక్షించరాదు. కెసిఆర్ లేదా, జగన్‌లు ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకొని లేచి నిలబడే ప్రయత్నం చేస్తే భవిష్యత్తు ఉండవచ్చు. కానీ వారి వ్యవహార శైలి మార్చుకోకపోతే ప్రయోజనం ఉండదు. ప్రాంతీయ వాదంతో కేసీఆర్ ఇంత కాలం రాజకీయాల్లో రాణించారు. కానీ సెంటిమెంట్‌తో ఇక రాజకీయాలు చేయడం సాధ్యం కాదు. అధికారంలో ఉన్నప్పుడు మీడియాను భయపెట్టి లొంగదీసుకున్నారు. మీడియాను కూడా దూరం చేసుకోవడంతో వారు కూడా కెసిఆర్‌కు దూరం అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో పీఎస్సార్ ఆంజనేయులు, రఘురామి రెడ్డి, రవిశంకర్ రెడ్డి, రిషాంత్ రెడ్డి వంటి వాళ్లు అన్ని రకాల పరిధులను అతిక్రమించి వ్యవహరించినట్టు వార్తలు వస్తున్నాయి. హద్దులు దాటి ప్రవర్తించే అధికారులు ఎప్పటికైనా మూల్యం చెల్లించుకోవలసిందే!

## కేంద్రమంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన బండి సంజయ్, కిషన్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

మాత్రం కేంద్రమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం ఇదే తొలిసారి. కరీంనగర్ కు చెందిన బండి సంజయ్ బాల్యం నుంచే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కార్యకర్తగా ఉన్నారు. సరస్వతీ శిశుమందిర్ లో విద్యాభ్యాసం చేసిన బండి సంజయ్ తొలి నుంచి హిందుత్వ బాటలోనే నడిచారు. 1992లో అయోధ్య కరసేవకుడిగా పనిచేసిన ఆయన ఎల్ కే అద్వానీ సురాజ్ రథయాత్ర సమయంలో వాహన బాధ్యుడిగా పనిచేశారు. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు పార్టీ పనుల నిమిత్తం ఢిల్లీకి వచ్చిన తొలినాళ్లలో ఆయన సహాయకుడిగా ఉన్నారు. భారతీయ జనతా యువమోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షుడిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా.. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా.. జాతీయ కార్యవర్గ సభ్యుడిగా పని చేశారు. పలు రాష్ట్రాలకు ఇన్ చార్జిగా పనిచేశారు. 2020 మార్చిలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించి.. 2023 జులై వరకు కొనసాగారు. ఆ సమయంలో పార్టీ బలోపేతానికి కృషి చేశారు. జులైలో పార్టీ అధిష్టానం ఆయనను ఆ పదవి నుంచి తప్పించి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించింది.





# నరేంద్రమోదీ అనే నేను..

మొదటిపేజీ తరువాయి..

ప్రమాణం చేసిన అనంతరం సంతకం చేశారు. తెలుగు రాష్ట్రాల నుంచి ఐదుగురికి కేబినెట్‌లో చోటు దక్కింది. శ్రీకాకుళం ఎంపీగా గెలిచిన రామ్మోహన్‌నాయుడు కేబినెట్ మంత్రిగా



ప్రమాణం చేశారు. కేంద్ర సహాయ మంత్రిగా పెమ్మసాని చంద్రశేఖర్ ప్రమాణం చేశారు. నరసాపురం నుంచి ఎంపీగా గెలిచిన భూపతిరాజు శ్రీనివాసవర్మ...కేంద్ర సహాయ మంత్రిగా ప్రమాణం చేశారు. సికింద్రాబాద్ నుంచి గెలిచిన కిషన్‌రెడ్డి కేబినెట్ మంత్రిగా ప్రమాణం చేశారు. కరీంనగర్ నుంచి ఎంపీగా గెలిచిన బండి సంజయ్ కేంద్ర సహాయ మంత్రిగా ప్రమాణం చేశారు. తెలుగు రాష్ట్రాల నుంచి టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినత పవన్ కల్యాణ్, కిషన్ రెడ్డి, బండి సంజయ్.. జేడీయూ అధినేత నితీశ్ కుమార్, సుప్రీంకోర్టు సీజే జస్టిస్ డీవై చంద్రచూడ్, రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ, సినీనటులు షారుక్ ఖాన్, రజినీకాంత్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చినజీయర్ స్వామి హాజరయ్యారు. వీళ్లతోపాటు 8వేలమంది ప్రత్యేక అతిథులు హాజరయ్యారు.మోదీ మంత్రి వర్గంలో 72 మంది మంత్రులు ఉన్నారు. ఇందులో 30 మంది కేబినేట్ మంత్రులు, 5 మంది సహాయ మంత్రులు(స్వతంత్ర హోదా), 36 మంది సహాయ మంత్రి పదవులు దక్కాయి. కేబినేట్‌లో 27 మంది ఓబీసీలు, ఎస్సీ 10, ఎస్టీ 5, మైనార్టీలు 5, ఎన్డీఏ మిత్ర పక్షాలకు 11 మంత్రి పదవులు దక్కాయి. ఇందులో 43 మందికి



మూడుసార్లు మంత్రులుగా పనిచేసిన అనుభవం ఉండడం విశేషం.కేంద్ర మంత్రులుగా అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీ, శివరాజ్ సింగ్ చౌహాన్, పీయూష్ గోయల్, నిర్మలా సీతారామన్, జైశంకర్, మనోహర్ లాల్ ఖట్టర్, కుమార స్వామి, ధర్మేంద్ర ప్రధాన్, జితన్ రామ్ మాంజీ, లాలన్ సింగ్, శర్బనందా సోనోవాల్, వీరేంద్ర కుమార్, రామ్మోహన్ నాయుడు, ప్రహ్లాద్ జోషి, జుయల్ ఓరమ్, గిరిరాజ్ సింగ్, అశ్వినీ వైష్ణవ్, జ్యోతిరాదిత్య సింధియా, భూపేంద్ర యాదవ్, గజేంద్రసింగ్ షెకావత్, అన్నపూర్ణాదేవి, కిరణ్ రిజిజు, హర్దీప్ సింగ్, మన్ సుఖ్ మాండవియా, కిషన్ రెడ్డి, చిరాగ్ పాసవాన్, సీఆర్ పాటిల్, జితేంద్ర సింగ్, అర్జున్ రామ్ మేఘవాల్, ప్రతాప్ రావ్ గణపత్ రావు జాదవ్, జయంత్ చౌదరి, జితిన్ ప్రసాద్, శ్రీపాద్ యశో నాయక్, పంకజ్ చౌదరి, క్రిషన్ పాల్, రాందాస్ అఠవలే, రామ్ నాథ్ ఠాకూర్, నిత్యానంద్ రాయ్, అనుప్రియా పటేల్, సోమన్న, పెమ్మసాని చంద్రశేఖర్, ఎస్పీ సింగ్ బఘేల్, శోభా కరంద్లాజే, కీర్తి వర్ధన్ సింగ్, బీఎల్ వర్మ, శాంతను ఠాకూర్, సురేశ్ గోపి, ఎల్ మురుగన్, అజయ్ తంప్టా, బండి సంజయ్, కమలేశ్ పాసవాన్, భగీరథ్ చౌదరి, సతీశ్ చంద్ర దూబె, సం.య్ సేథ్, రవ్‌నీత్ సింగ్, దుర్గాదాస్, రక్షా నిఖిల్ ఖడ్సే, సుఖాంత్ మజుందార్, సావిత్రి ఠాకూర్‌తోపాటు పలువురు ప్రమాణ స్వీకారం చేశారు.

# అతిగా డాట్ బాల్స్ ఆడటంతో మ్యాచ్‌ను కోల్పోయాం

## పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ అజామ్

టీ20 వరల్డ్ కప్-2024లో భారత్ మరో ఘన విజయం సాధించింది. నాసా కౌంటీ




ఇంటర్నేషనల్ స్టేడియంలో పాకిస్థాన్‌తో జరిగిన హైవోల్టేజ్ మ్యాచ్‌లో టీమిండియా ఆరు పరుగుల తేడాతో గెలిచింది. ఆఖరి వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో మందకొడి పిచ్‌పై బ్యాటర్లు తడబడినా భారత బౌలర్లు గొప్పగా రాణించి జట్టును గెలిపించారు. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 19 ఓవర్లలో 119 పరుగులకు ఆలౌటైంది. రిషభ్ పంత్ (42బీ 31 బంతుల్లో, 6 ఫోర్లు) టాప్ స్కోరర్. పాకిస్థాన్ బౌలర్లలో నసీమ్ షా (3/21), హారిస్ రవూఫ్ (3/21) చెరో మూడు వికెట్లు, మహ్మద్ అమీర్ (2/23) రెండు వికెట్లతో సత్తాచాటారు. అనంతరం ఛేదనలో పాకిస్థాన్ 20 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 113 పరుగులు చేసింది. బుమ్రా (3/14) మూడు, హార్దిక్ పాండ్య రెండు (2/24), అర్షదీప్ (1/31), అక్షర్ పటేల్ (1/11) చెరో వికెట్ తీశారు. మహ్మద్ రిజ్వాన్ (31బీ 44 బంతుల్లో, 1 ఫోర్, 1 సిక్సర్) పోరాడాడు. టీ20 వరల్డ్ కప్‌లో పాకిస్థాన్‌పై భారత్‌కు ఇది ఏడో విజయం. ఇరు జట్లు ఇప్పటివరకు ఎనిమిది మ్యాచ్‌ల్లో తలపడగా టీమిండియాదే పైచేయి. కాగా, మ్యాచ్ అనంతరం పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ అజామ్ తమ జట్టు ఓటమికి గల కారణాలు వివరించాడు. అతిగా డాట్ బాల్స్ ఆడటంతో మ్యాచ్‌ను కోల్పోయామని అన్నాడు. మ్యాచ్ ప్రారంభానికి ముందు తీవ్ర చర్చనీయాంశంగా మారిన పిచ్ గురించి మాట్లాడుతూ.. పిచ్ బాగానే ఉందని, ఎలాంటి ఫిర్యాదులు లేవని తెలిపాడు. అయితే కొన్నిబంతులు ఎక్స్‌ట్రా బౌన్స్ వచ్చాయని పేర్కొన్నాడు. "మేం బౌలింగ్‌లో సత్తాచాటాం. కానీ బ్యాటింగ్‌లో విఫలమయ్యాం. వరుసగా వికెట్లు కోల్పోవడం, అధికంగా డాట్ బాల్స్ ఆడటం ప్రతికూలంగా మారింది. ఛేదన కోసం ప్రత్యేక ప్రణాళికలతో బరిలోకి దిగలేదు. సింపుల్‌గా నార్మల్‌గా ఆడాలనుకున్నాం. స్ట్రైక్ రొటేట్ చేస్తూ వీలుచిక్కినప్పుడల్లా బౌండరీ సాధించాలనుకున్నాం. కానీ ఈ ప్రక్రియలో డాట్ బాల్స్ ఎక్కువగా ఎదుర్కొన్నాం. ఛేదనలో టెయిలెండర్ల నుంచి పెద్దగా ఆశించలేదు"

"పవర్‌ప్లేను వీలైనంత ఎక్కువగా ఉపయోగించాలనుకున్నాం. కానీ ఓ వికెట్ పడగానే పరిస్థితి మారిపోయింది. తొలి ఆరు ఓవర్లలో మా మార్క్‌ను చూపించలేకపోయాం. పిచ్ విషయానికొస్తే..ఇది బాగుంది. బంతి మంచిగానే వస్తుంది. కానీ కాస్త స్లోగా ఉంది. కొన్ని బంతులు ఎక్స్‌ట్రా బౌన్స్ వచ్చాయి. ఇక మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో విజయం సాధించడానికి ప్రయత్నిస్తాం. కూర్చొని మా తప్పుల గురించి విశ్లేషించుకుంటాం" అని బాబర్ అజామ్ అన్నాడు. అమెరికాతో జరిగిన తొలి మ్యాచ్‌లో పాక్ ఓడిపోయిన విషయం తెలిసిందే.

# టీ20ల్లో టీమిండియా చెత్త రికార్డు!

న్యూయార్క్ వేదికగా పాకిస్థాన్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో భారత్ 19 ఓవర్లలో 119 పరుగులకు ఆలౌటైంది. రిషభ్ పంత్ (42బీ 31 బంతుల్లో, 6 ఫోర్లు), అక్షర్ పటేల్ (20బీ 18 బంతుల్లో, 2 ఫోర్లు, 1 సిక్సర్) మినహా మిగిలిన బ్యాటర్లు నిరాశపరిచారు. పాకిస్థాన్ బౌలర్లలో నసీమ్ షా (3/21), హారిస్ రవూఫ్ (3/21) చెరో మూడు వికెట్లు, మహ్మద్ అమీర్ (2/23) రెండు వికెట్లతో సత్తాచాటారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు పేలవారంభం దక్కింది. సీనియర్లు విరాట్ కోహ్లి (4బీ 3 బంతుల్లో, 1 ఫోర్), రోహిత్ శర్మ (13బీ 12 బంతుల్లో, 1 ఫోర్, 1 సిక్సర్) ఆదిలోనే పెవిలియన్‌కు చేరారు. ఈ దశలో వచ్చిన అక్షర్ పటేల్ (20బీ 18 బంతుల్లో, 2 ఫోర్లు, 1 సిక్సర్) తో పంత్ ఇన్నింగ్స్ చక్కదిద్దడానికి ప్రయత్నించాడు. అక్షర్ ఔటైనా పంత్ రాణించడంతో భారత్ 10 ఓవర్లకు 81/3తో మెరుగైన స్థితిలో నిలిచింది. కానీ ఆ తర్వాత తొమ్మిది ఓవర్లలో 38 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయి ఆలౌటైంది. పెవిలియన్‌కు క్యూ కట్టడానికి బ్యాటర్లు పోటీపడ్డారు. అయితే ఈ క్రమంలో టీమిండియా చెత్త రికార్డు నమోదు చేసింది. టీ20 ఫార్మాట్‌లో పాకిస్థాన్ చేతిలో తొలిసారి ఆలౌటైంది. పాకిస్థాన్‌పై భారత్ ఆడిన ఎనిమిది మ్యాచ్‌ల్లో ఔటవ్వడం ఇదే మొదటిసారి. అంతేగాక టీ20 వరల్డ్ కప్‌లో టీమిండియాకు ఇది నాలుగో అత్యల్ప స్కోరు. టీ20 ప్రపంచకప్‌లో భారత్ అత్యల్ప స్కోరులు వరుసగా.. 79 వర్సెస్ న్యూజిలాండ్ (2016), 110/7 వర్సెస్ న్యూజిలాండ్ (2021), 118/8 వర్సెస్ దక్షిణాఫ్రికా (2009), 119 వర్సెస్ పాకిస్థాన్ (2024) వరుసగా ఉన్నాయి. అయితే భారత్ 119 పరుగులు అయినా సాధించిందంటే అది టెయిలెండర్ల కృషినే. ప్రధాన బ్యాటర్లంతా విఫలమైనా అర్షదీప్ సింగ్ (9బీ 13 బంతుల్లో, 1 ఫోర్), సిరాజ్ (7 నాటౌట్‌బీ 7 బంతుల్లో) కీలక పరుగులు సాధించారు.




## నైరుతి రుతుపవనాల ప్రభావం

మొదటిపేజీ తరువాయి..

చేసింది. రాష్ట్రవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు విస్తరించాయని వాతావరణ శాఖ పేర్కొంది. దీంతో గాలులు గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని తెలిపింది. నిజామాబాద్ దిశగా నైరుతి రుతుపవనాల ఉత్తర పరిమితి వెళు



తుందని వాతావరణ శాఖ వెల్లడించింది. రాష్ట్రంలో క్రింది స్థాయి గాలులు ప్రధానంగా నైరుతి దిశ నుంచి వీస్తున్నాయని పేర్కొంది. ఈ రోజు ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు నిజామాబాద్ సిద్దిపేట, కరీంనగర్, యాద్రాద్రి, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి, మెదక్‌తో పాటు పలు ప్రాంతాతాల్లో కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది, రాష్ట్రంలో సోమవారం కూడా ఈదురుగాలుతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. నిర్మల్, రాజన్న సిరిసిల్ల, నల్గొండ, సిద్దిపేట్, రంగారెడ్డి, హైదరాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, వరపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాలతో పాటు మరికొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణలో మంగళవారం ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. నల్గొండ, రంగారెడ్డి, హైదారాబాద్, వికారాబాద్,కామారెడ్డి, వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాలతో పాటు పలు ప్రాంతాల్లో ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది.

## యాదగిరిగుట్టలో భక్తుల సందడి

మొదటిపేజీ తరువాయి..

కిక్కిరిసిపోయాయి. లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో భక్తుల కొలాహలం నెలకొన్నది. ఆదివారం సెలవు కావడంతో ఆలయ మాఢవీధులు, క్యూలైన్లు, ప్రసాద విక్రయశాల భక్తులతో నిండిపోయాయి. తెల్లవారుజామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు



సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వయంభూ ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. నిజరూప దర్శనంలో స్వయంభూ నారసింహస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శనభాగ్యం కల్పించారు. స్వామి, అమ్మవార్లకు నిత్య తిరుకల్యాణోత్సవం శాస్త్రోక్తంగా జరిగింది.

## నరాలు తెగే ఉత్కంఠ పోరులో పాక్‌ను చిత్తు చేసిన భారత్

మొదటిపేజీ తరువాయి..

దీంతో కొంత ఆలస్యంగా మ్యాచ్ ప్రారంభమైంది. భారత బ్యాటర్లు తడబడ్డారు. పాక్ పేసర్ల ధాటికి 19ఓవర్లలో 119 పరుగులకే భారత్ ఆలౌటైంది. ఓపెనర్‌గా క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లి 4 పరుగులకే క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. తర్వాత రోహిత్ శర్మ(12), రిషభ్ పంత్(42) మ్యాచ్‌ను ముందుకు తీసుకెళ్లారు. అయితే పిచ్ బౌలింగ్‌కు అనుకూలించడంతో భారత బ్యాటర్లు పరుగులు చేయలేకపోయారు. అక్షర్ పటే(20), సూర్యకుమార్ యాదవ్(7), శివమ్ దూబే(3) విఫలమయ్యారు. పాండ్యా(12), రవీంద్ర జడేజా(0), అర్షదీప్(9) పరుగులు చేశారు. పాక్ బౌలర్లలో నసీంషా, రవూఫ్ చెరో మూడు వికెట్లు, అమీర్ 2, షాహీన్ ఒక వికెట్ పడగొట్టారు. భారత బ్యాటర్లు తడబడినా బౌలర్లు రాణించి





భారత్‌ను గెలుపు బాట నడిపించారు. 120 పరుగుల లక్ష్య ఛేదనకు దిగిన పాకిస్తాన్.. 20ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 113 పరుగులుచేసింది. మొదట పాక్ తన ఇన్నింగ్స్‌ను దూకుడుగానే ఆరభించింది. కానీ, చివరి వరకూ కొనసాగించలేకపోయింది. చివరి రెండు ఓవర్లలో 21 పరుగులు చేయాల్సి ఉండగా.. భారత బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పాక్ ఓటమిపాలైంది. రిజ్వాన్(31) రాణించాడు.

బుమ్రా 3 వికెట్లు, పాండ్యా రెండు, అర్ష్ దీప్, అక్షర్ పటేట్ చెరో వికెట్ పడగొట్టారు. ఈ ఓటమితో పాక్.. సూపర్ 8 అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. గ్రూప్- ఏలో భారత్ మొదటి స్థానంలో ఉండగా.. అమెరికా రెండో స్థానంలో ఉంది.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రామకృష్ణాపూర్, జూన్ 09, ప్రజాజ్యోతి:- రామకృష్ణాపూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర బాలికల ఉన్నత పాఠశాలలో 1990-91 బ్యాచ్ 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనాన్ని ఆర్కే సిఓఏ క్లబ్ నందు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పూర్వ



విద్యార్థులందరూ ర్యాలీగా సూపర్ బజార్ మీదుగా డిజె సౌండ్స్ మధ్య డ్యాన్సులు చేస్తూ క్లబ్ కు చేరుకున్నారు.ఒకే పాఠశాలలో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకున్న అద్భుత సన్నివేశం చోటు చేసుకుంది.34 ఏళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకొని నాటి జ్ఞాపకాలను అప్పుడు గడిపిన మధురస్మృతులను గుర్తు చేసుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు.సుమారు 150 మంది పూర్వ విద్యార్థులు అందరూ ఒకే చోట చేరడంతో సందడి నెలకొంది. తామంతా ఇక్కడికి రావడం పూర్వవిద్యార్థుల సమ్మేళనంలో కలుసుకున్నందుకు ఆనందంగా ఉందనిహోపూర్వ విద్యార్థులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.అనంతరం అప్పటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

## ఫీజుల్లో రాయితీని సద్వినియోగం చేసుకోండి

### ప్రిన్సిపాల్ పొన్నాల సుమన్

రామకృష్ణాపూర్, జూన్ 09, ప్రజాజ్యోతి:- రామకృష్ణాపూర్ పట్టణంలోని సెయింట్ జాన్స్ హై స్కూల్లో ఈ విద్యా సంవత్సరంనుండి చేరే ప్రతి విద్యార్థికి ఫీజులో 50శాతం రాయితీ కల్పిస్తున్నట్లు




పాఠశాల ప్రిన్సిపాల్ పొన్నాల సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో విద్యార్థి చేరే తరగతి నుండి పదో తరగతి వరకు 50 శాతం రాయితీ వర్తిస్తుందని అన్నారు.ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ఒక్కరు చదువులకు దూరం కావద్దని మంచి ఉద్దేశంతో పట్టణంలో సెయింట్ జాన్స్ హై స్కూల్లో ఈ అవకాశాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. నేటి తరానికి తగ్గట్టుగా పాఠశాలలో అన్ని హంగులతో అనేక సంస్కరణలు చేపట్టడంతో పాటు అద్భుతమైన అకాడమిక్ ప్లాన్లు రూపొందించినట్టు తెలిపారు. విద్య రంగంలో శరవేగంగా దూసుకుపోతున్న మార్పులను దృష్టిలో ఉంచుకొని కార్పొరేట్ స్కూల్స్, అంతర్జాతీయ పాఠశాలలు అందించే అడ్వాన్స్ కోర్సులను సైతం ప్రస్తుతం సెయింట్ జాన్ హైస్కూల్లో అందుబాటులోకి తెచ్చినట్టు వివరించారు. జిల్లాలో ఏ ఇతర పాఠశాలలో లేని విధంగా పూర్తి అధునాతనమైన ఇంగ్లీష్ లాంగ్వేజ్ ల్యాబ్, ఇంటర్ యాక్టివ్ డిజిటల్ ప్యానెల్, ఆడియో విజువల్ రూమ్ ను సైతం ప్రారంభించినట్లు పేర్కొన్నారు. అత్యుత్తమ విద్య, అందుబాటులో ఫీజులు అనే సంకల్పంతో ముందుకు సాగటమే కాకుండా ఫీజుల్లో ఇచ్చిన గొప్ప రాయితీని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ కోరారు.

## ఆర్థిక సహాయం అందజేత

రామకృష్ణాపూర్, జూన్ 09, ప్రజాజ్యోతి:- క్యాతనపల్లి మున్సిపాలిటీ పరదిలోని అమరావది గ్రామంలో నివాసం ఉండే మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుడు వేముల రాజం విధులు నిర్వహిస్తున్న



సందర్భంలో ఎండ తీవ్రత తాకి మరణించడం జరిగింది. విషయం తెలిసిన వెంటనే చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకట స్వామి ఆదేశానుసారం పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పిన్నంటి రఘునాథ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య, జిల్లా నాయకులు ఒడ్నాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య, బత్తుల వేణు, పలిగిరి కనకరాజు, దాముక రమేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామదేవతలకు పూజలు

బోథ్. జూన్.9.( ప్రజా జ్యోతి) భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు చాలా గొప్పవి. నేటికీ మనసమాజంలో ప్రజలతో మమేకమై విడదీయరాని సంబంధం గా కొనసాగుతున్నాయి. ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలోని గ్రామాలలో ఇప్పటికీ ఏ రకమైనశుభకార్యాలైన వ్యవసాయకపరమైన ఎటువంటి పనులైనామొదటగా గ్రామ దేవతలకు పూజా కార్యక్రమాలను సమర్పించి పనులను కొనసాగించే పద్ధతులనుఅనాది నుండిమన పెద్దలు పాటించినా ఆచారాలఅనవాయతీ నేటికీ కొనసాగుతునే ఉంది పరిణామ క్రమంలో హర్షించదగ్గ విషయం.

బోథ్ మండలంలోని ఆదివారం నాడు ఆయా గ్రామాలలో పోచమ్మ దేవతకు మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి నైవేద్యాలను సమర్పించారు. ఇదే క్రమంలో సోనాల గ్రామంలో వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో గ్రామ పెద్దలు మహిళలు అంతా కలిసి డప్పుల చప్పులతో ఊరేగంపుగా వెళ్లి గ్రామదేవతలకు పూజలు బోనాలను సమర్పించి సమృద్ధిగా వానలు కురిసి పంటలు పండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.



# జెఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో మెరిసిన సి ఓ ఈ విద్యార్థులు

### జెఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో 4మందికి జాతియ స్థాయి ర్యాంకులు

### 1171 ర్యాంకుతో కళాశాల టాపర్ గా నిలిచిన ఆడె నవనీత్

### అభినందించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్,ఆర్సీఓ కొప్పుల స్వరూపరాణి

### ప్రిన్సిపాల్ ను ఘనంగా సన్మానించిన పేరెంట్స్ కమిటీ

మంచిర్యాల జిల్లా ( ప్రజాజ్యోతీ న్యూస్ ) జూన్ 9 పరీక్షలు ఏవైతేనేం ఫలితాల్లో ప్రభంజనమే అన్నట్లుగా బెల్లంపల్లి సిఓఈ విద్యార్థులు విజయాలు సాధించి తమకు తిరుగులేదనిపిస్తున్నారు.ఆదివారం






ఎన్టీఏ వెల్లడించిన జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సీ(సిఓఈ) బెల్లంపల్లి జాతీయ స్థాయి ఉత్తమ ర్యాంకులతో అబ్బురపరిచింది. కళాశాల నుండి హాజరైన 9 మంది విద్యార్థుల్లో నలుగురు క్వాలిఫై కావడమేకాకుండా జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి ఔరా అనిపించారు.వీరిలో ఆడె నవనీత్ 1171 ర్యాంక్ తో కళాశాల టాపర్ గా నిలిచాడు.అదేవిధంగా దుర్గం చరణ్ తేజ్(2778),వెలుతురు అఖిల్(3679), రాంటెంకి శివ(7476)లు జాతీయస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు.

**అభినందించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్**

జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించి బెల్లంపల్లి ప్రతిష్టను పెంచిన సిఓఈ విద్యార్థులు అభినందనీయులని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు.ఫలితాలు వెల్లడయిన సందర్భంగా ఫోన్ లో విద్యార్థులను పలకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక ప్రణాళికతో నాణ్యమైన విద్యను గ్రామీణ పేదింటి బిడ్డలకు అందించడానికి నిర్విరామంగా క్రుషిచేస్తున్న అధ్యాపకులను సమాజం గుర్తిస్తుందన్నారు.ఉత్తమ ఫలితాలతో ముందజలో ఉంటున్న సిఓఈ ఇతర విద్యాసంస్థలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు.అదేవిధంగా ఆదిలాబాద్ రీజియన్ సంక్షేమ గురుకులాల ఆర్సిఓ కొప్పుల స్వరూపరాణి విద్యార్థులను అభినందించారు.

క్వాలిఫై అయిన విద్యార్థులకు జోసా కౌన్సిలింగ్ లో ర్యాంకుల ఆధారంగా పలు ఐఐటి ల్లో సీట్లు కెటాయింపు జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు.విద్యార్థులను ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ కె.రాజ్ కుమార్,అధ్యాపకులు నాగిని శ్రీరామవర్మ,పిన్నింటి కిరణ్,చందా లక్ష్మీనారాయణ, మిట్ట రమేష్,కట్ల రవీంధర్,ముద్దసాని శోభ,అవునూరి రవి,అల్లూరి వామన్,తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా సిఓఈ ప్రిన్సిపాల్ ఐనాల సైదులును బెల్లంపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మ కారుకూరి రాంచందర్,పేరెంట్స్ కమిటీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లోని పేద పిల్లలకు చదువు విలువ తెలిపి ఒత్తిడి లేకుండా వారిలోని నైపుణ్యాలను వెలికితీస్తూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న బెల్లంపల్లి సిఓఈ రాష్ట్రంలోనే ఉత్తమంగా నిలిచిందన్నారు. నిస్వార్థంతో పనిచేస్తున్న ప్రిన్సిపాల్ సేవలు ఇతరులకు ఆదర్శమన్నారు.అంకితభావంతో పనిచేస్తున్న అధ్యాపకుల కృషి ఎనలేనిదన్నారు. విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న బెల్లంపల్లి సిఓఈ ఇక్కడి ప్రజలకు దేశ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు తెస్తూ తమదైన ముద్ర వేసుకునేలా పిల్లలను తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. గొప్ప ఫలితాలను సాధిస్తున్న బెల్లంపల్లి సిఓఈ ని స్థానిక ఎమ్మెల్యే సహకారంతో మరిన్ని సౌకర్యాలను కల్పించి అభివృద్ధిచేస్తామన్నారు. కార్యక్రమంలో సిఓఈ పేరెంట్స్ కమిటీ గౌరవాధ్యక్షులు దాగం తిరుపతి, అధ్యక్ష కార్యదర్శులు పుదారి నగేష్ గౌడ్,దాగం మహేష్,నాయకులు కారుకూరి రామచందర్, బత్తుల రవి,ఇప్ప రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన హెూటల్ భోజనంలో బల్లి

### కాగజ్ నగర్ హెూటల్లో ఆహారం ప్లేట్లో దర్శనమిస్తున్న బల్లులు

### ఆ హెూటల్లో భోజనం చేయాలంటేనే బెంబేలెత్తిపోతున్న భోజన ప్రియులు

### ఆహార భద్రత అధికారుల తనిఖీలు శూన్యం

### ఇట్టి విషయంపై స్థానిక మున్సిపాలిటీ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చిన నెలలు గడుస్తున్న చర్యలు లేవు

ప్రజా జ్యోతి,కొమరం భీం ఆసిఫాబాద్ : కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని హెూటల్లపై ఆహార భద్రత అధికారులు తనిఖీలు చేయడం లేదు కాగజ్ నగర్ పట్టణానికి వివిధ పనుల కోసం వచ్చే ప్రజల ఒక హెూటల్లో భోజనం చేసేందుకు వచ్చారు ఒక్కసారి భోజనం ప్లేట్లు బల్లి దర్శనం





ఇచ్చేసరికి కంగుతిన్న భోజనం ప్రియుడు ఇదేంటి భోజనంలో ఇలా బల్లి వచ్చిందని చెప్పేసి సదరు భోజనం ప్రియుడు యజమానిని అడగగా వారిపై దురుకుగా ప్రవర్తించి బయటికి వెళ్లగొట్టాడు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న హెూటల్ యజమానులు ఇట్టి విషయంపై ఆహార భద్రత అధికారులు చర్యలు తీసుకోకుండా ఉ ఒడడం గమనార్ధం స్థానిక మున్సిపాలిటీ కమిషనర్ కు ఇట్టి విషయంపై ఫిర్యాదు చేసి నెలలు గడుస్తున్న ఆ హెూటల్ యజమానిపై చర్యలు తీసుకోకుండా కాలం వెలదీస్తున్నారు హెూటల్లో వడ్డన చేసే రూముల్లో సరైన శుభ్రత అనేది పాటించకుండా వంటలు చేస్తున్నారు వంటలు చేస్తున్న క్రమంలో పైనుండి పురుగులు వస్తున్నాయా బల్లులు పడుతున్నాయని క్రమంలో వారు చూసుకోకుండా జాగ్రత్తలు పాటించడం లేదు వారు చేసే నిర్లక్ష్యం వల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు ఉందని వివిధ విషపూరితమైన పురుగులు భోజనంలో రావడం ద్వారా వాటి రసాయనాల ద్వారా భోజనం చేసే ప్రజలకు అనారోగ్యం పాలవుతున్నా రూ మరియు కాలం చెల్లిన మసాలాలు ఫ్రిడ్జ్ లో పెట్టిన మాంసాలు అపరిశుభ్రంగా ఉంచుతున్న హెూటల్ యజమానులపై చర్యలు తీసుకోకపోవడం గమనార్ధంగా దారితీస్తుంది ఈ విషయంపై స్థానికేతల నుండి పలుమార్లు అధికారులకు సూచనలు చేసిన చర్యలు లేవని హెూటల్ యజమాని తులం ఫలం ఇచ్చి అధికారులకు చేతివాటం చూపిస్తున్నారని పలు ఆరోపణలు వెల్లువిస్తున్నాయి సంవత్సరంలో ఒక్కరోజు కూడా తనిఖీలు నిర్వహించకుండా నామమాత్రపు తనిఖీలు నిర్వహించి చేతివాటం చూపించుకుని వెళ్ళిపోతున్న సంబంధిత అధికారులు ఈ విషయంతో పట్టణంలో హెూటల్లో భోజనం చేయాలంటేనే బెంబేలెత్తిపోతున్న భోజన ప్రియులు

ఆహార భద్రత అధికారులు పట్టణంలోని కాకతీయ హెూటల్లో తనిఖీలు నిర్వహించారు మరి వారిపై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి

# పకడ్బందీగా, ప్రశాంతంగా ము గిసిన గ్రూప్ 1 పరీక్ష

### బారి బందోబస్తు ఏర్పాటు .. పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ.. 1260 మంది గైర్హాజరు

ఆదిలాబాద్ బ్యూరో జూన్ 9, (ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ జిల్లాలో గ్రూప్- 1 పరీక్ష ఆదివారం పకడ్బందీగా ప్రశాంతంగా ముగిసింది. జిల్లా పాలనాధికారి రాజర్షి షా, ఎ స్పీ గౌస్ ఆలం ఈ పరీక్ష నిర్వా హణకు అన్ని ఏర్పాట్లు తో పాటు బారి






బందోబస్తు ఏర్పా టు చేశారు. ఛీఫ్ సూపరిటెం డెంట్లు, డిపార్టుమెంట్ ఆఫీస ర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారు లు, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్స్, బయోమెట్రిక్ ఆఫీసర్స్ గ్రూ ప్-1 పరీక్ష నిర్వాహణ పై ఒక రోజు ముందు గా ప్రత్యేక శిక్ష ణా నిర్వహించారు. పరీక్ష వ్రాసే అభ్యర్థులకు ఎలాంటి అసౌక ర్యం కలుగకుండా పరీక్షా కేంద్రా లలో అన్ని వసతులు ఏర్పాటు చేశారు. ఛీఫ్ సూపరింటెండెం ట్లు పరీక్ష నిర్వహణ చేపట్టారు. డిపార్ట్మెంట్ ఆఫీసర్లు కేంద్రాల లో సీటింగ్ అరెంజ్మెంట్, వస తులు పరిశీలించారు, పురు షులు, స్త్రీ అభ్యర్థులకు విడి విడిగా తనిఖీ ఏర్పాట్లు చేశా రు. పరీక్ష కేంద్రము లోకి ఇతరు లను ఎవరిని కూడా అనుమ తించలేదు. ఫ్లయింగ్ స్క్వాడ్స్, యాక్షన్ ప్లాన్ కార్యా చరణతో పరీక్షాల కేంద్రాలను పరిశీలిం చారు. ప్రతీ పరీక్ష సెంటర్ ను మూడు సార్లు పరిశీలించారు. ఐడెంటిఫి కేషన్ ఆఫీసర్లు అ భ్యర్థుల ఐడి కార్డులతో హాల్ టిక్కెట్లను పరిశీలించారు. పరీ క్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్లు ఎవరికీ అనుమతి ఇవ్వలేదు. ఒక ఛీఫ్ సూపరింటెండెంట్ కు మాత్రమే ఎమర్జెన్సీ పర్పస్ అనుమతి నిచ్చారు. ఆదిలా బాద్ లో ఈ గ్రూప్-1 పరీక్ష నిర్వహణకు 18 పరీక్షా కేంద్రా లు ఏర్పాటు చేశారు. ఉదయం 10.30 గంటల నుండి మధ్యా హ్నం 01.00 గంటల వరకు పరీక్ష నిర్వహించారు, మొత్తం 6729 మంది అభ్యర్థులకు గాను 5469 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 1260 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. నిమిషం ఆలస్యం నిభందన పకడ్బందీగా అమలు పర్చారు. అభ్యర్థులు పరీక్ష సమయం పూర్తయ్యే వరకు పరీక్షహాలు నుండి బయటకు వెళ్ళేందుకు అనుమతించలేదు. బయోమె ట్రిక్ ఇన్విజిలేటర్ ద్వారా అభ్య ర్థి తన బయోమెట్రిక్ ను క్యాప్చు ర్ చేసి పరీక్ష హాలు నుండి బ యటకు అ నుమతించారు. అభ్యర్థి బయోమెట్రిక్ ను ఇవ్వ కపోతే వారి ఓఎం ఆర్ ఆన్సర్ షీట్ మూల్యాంకనం చేయబడ దని తెలుపడం తో అభ్యర్థులం దరు బయోమెట్రిక్ ఇచ్చారు. ఈసారి చేతులకు మెహందీ, టాటూలతో పరీక్షకు వెళ్లకూడ దని, పరీక్షకు హాజరయ్యే అభ్య ర్థులు షూస్, సాక్స్ ధరించరా దని, కేవలము చెప్పులు మాత్ర మే ధరించాలని సూచించ డం తో అభ్యర్థులు ఆ నిభందనలు పాటించారు.పరీక్ష కేంద్రము లో నికి ప్రవేశించడానికి ఉదయం 09.00 గంటల నుండి 10.00 గంటల వరకు మాత్రమే అను మతించారు .ఉదయం 10.00 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైననూ పరీక్ష హాలు లోనికి అనుమతించలేదు. పరీక్ష కేంద్రము మెయిన్ గేట్ ఉ.10.00 గం.లకు మూసివే శారు.పరీక్ష కేంద్రము లోకి వాటర్ బాటిల్, కట్ చీఫ్, పాలీథీ న్ కవర్, ఎలక్ట్రానిక్ వస్తువు లు, మొబై ల్ ఫోన్ లు, కాలి క్యులేటర్లు, చేతి గడియారా లు, హాండ్ బ్యాగ్ లు, బ్లూటూ త్ డివైస్ లు, పెన్ డ్రైవ్ లు, రైటింగ్ ప్యాడ్ లు, తెల్ల కాగితా లు అనుమతించలేదు. పరీ క్ష కేంద్రము వద్ద వస్తువులు భద్ర పరచడాని కి కమిషన్ ఎలాంటి క్లోక్ రూమ్/ స్టోరేజీ సౌకర్యం కల్పిం చక పోవడం తో కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నారు.పరీక్ష వ్రాసే అభ్యర్థుల సౌలభ్యం కోసం, సమయాన్ని అంచనా వే యడానికి ప్రతి అరగంట పూర్త యిన తర్వాత హెచ్చరిక బెల్ మోగించారు.

**గ్రూప్-1 ప్రిలిమినరి పరీక్ష కేం ద్రాలను ఆకస్మికంగా తనిఖీ చే సిన జిల్లా కలెక్టర్**

ఆదివారం నిర్వహించిన గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష సందర్భంగా జిల్లా కేంద్రంలోని పలు పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆకస్మికంగా తనిఖీ చేశారు. బంగారి గూడ లోని తెలంగాణా మోడల్ స్కూల్ , టీచర్స్ కాల ని లోని ఎస్ ఆర్ డిజీ స్కూల్, మావల లోని శ్రీ చైతన్య స్కూ ల్, ఎస్ టి థామస్ స్కూల్, న లందా జూనియర్ డిగ్రీ కళాశా ల లలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను జిల్లా పాలనాధికారి రాజర్షి షా. ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష నిర్వహణను పరిశీలించారు.

# ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్

### షెడ్యూల్ విడుదల చేసిన విద్యాశాఖ

### 10, 11 తేదీల్లో దరఖాస్తుల పరిశీలన

### 12,13 తేదీల్లో సీనియార్టీ జాబితా ప్రకటన

### 14,15 తేదీల్లో అభ్యంతరాల స్వీకరణ, తుదిజాబితా విడు దల

### 16 నుంచి ఎస్జీటీలకు పదోన్న తు లు

### 21 నుంచి బదిలీలు

ఆదిలాబాద్ బ్యూరో జూన్ 8 (ప్రజా జ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయు లకు శుభవార్త చెప్పింది. ఎన్ని కల కోడ్ ముగిసిన వెంటనే బది లీలు, పదోన్నతుల ప్రక్రియ చేప డతామని ప్రకటించిన ప్రభు త్వం గత శుక్రవారం బదిలీలు, పదో న్నతుల షెడ్యూల్‌ను విడు దల చేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి పదోన్న తుల కోసం నిరీక్షిస్తున్న సెకండ రీ గ్రేడ్ టీచర్లు, పండిట్‌లు, పీఈటీలకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లుగా నిరుత్సా హాన్ని మిగిల్చింది. గత సంవ త్సరం గెజిటెడ్ హెడ్మాస్టర్ల పదోన్నతులు, ప్రక్రియ చేపట్టిన ప్రభుత్వం ఎస్జీటీ, ఎల్‌పీ, పీఈ టీలకు న్యాయం చేయలేదు. దీంతో కొంత మంది అర్హత ఉన్న ప్పటికీ ప్రస్తుతం ఉన్న హెూదా లోనే పదవీ విరమణ చేశారు. స్కూల్ అసిస్టెంట్ల పదోన్నతు లు, బదిలీ ప్రక్రియ చేపట్టినప్ప టికీ వారిని పనిచేస్తున్న చోటి నుంచి రిలీవ్ చేయకపోవడంతో బదిలీలు అయినవారు ఎక్కడి కక్కడే విధులు నిర్వహిస్తున్నా రు. వీరందరికీ న్యాయం జరిగే విధంగా శుక్రవారం రాష్ట్ర విద్యా శాఖ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియకు షెడ్యూ ల్ విడుదల చేసింది. దీంతో ఉ పాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**హర్షం వ్యక్తం చేస్తున్న ఉపాధ్యా యులు**

బదిలీలు, పదోన్నతులకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రభుత్వం విడుదల చేయడం తో ఉపాధ్యాయులు, ఉపాధ్యా య సంఘాలు హర్షం వ్యక్తం చే స్తున్నాయి. బదిలీలు, పదోన్న తుల కోసం అర్హులైన ఉపాధ్యా యులు ఈనెల 10,11వ తేదీ వరకు జిల్లా విద్యాశాఖ అధికా రికి దరఖాస్తు చేసుకున్నవాటిని పరిశీలన చేస్తారు. 12,13 తేదీ ల్లో ప్రభుత్వ మార్గదర్శకాల ఆధారంగా ఉన్న బదిలీలు, పదోన్నతుల సీనియార్టీ జాబితాను ప్రకటిస్తారు. ఏమైనా అభ్యంతరాలుంటే ఉన్నతాధి కారులకు ఆధారాలతో సహా తెలియపరుచుకునే అవకాశ ముంది. 14,15 తేదీల్లో అభ్యం తరాలను డీఈవోలు పరిశీ లించి తుది జాబితాను విద్యా శాఖ వెబ్‌సైట్‌లో పొందుపరుస్తా రు. 16 నుంచి 20వ తేదీ వరకు ఎస్జీటీలకు స్కూల్ అసిస్టెంట్లు గా పదోన్నతులను కల్పించే ప్రక్రియ చేపడతారు. 21 నుంచి 24వ తేదీ వరకు ఎస్జీటీల బది లీ ప్రక్రియను పూర్తి చేస్తారని చెబుతున్నారు. పదేళ్ల నిరీక్షణ తర్వాత ఎస్జీటీలు, ఎల్‌పీలు, పీఈటీలకు పదోన్నతులు, ఆరే ళ్ళ తర్వాత బదిలీ ప్రక్రియ చేప ట్టడంతో అర్హులైన వారు సంతో షం వ్యక్తంచేస్తూ పారదర్శకత తో పదోన్నతులు, బదిలీ ప్రక్రి య చేపట్టాలని కోరుతున్నారు.


# భగవాన్ బిర్సా ముండా వర్ధంతి

**-తన గిరిజన అటవీ జాతుల కోసం పోరాటం చేసిన యోధుడు-**

**-పాతికేళ్ల వయసులోనే దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన వీరుడు-**

**-నేటి యువతకు ఆదర్శవంతుడు-**

బోథ్.జూన్.9. (ప్రజా జ్యోతి) ఇచ్చోడ మండల కేంద్రంలో ఆదివాసి సంఘాల నాయకత్వంలో గిరిజన వీరుడైన బిర్సా ముండ 124 వ వర్ధంతిని ఆదివారం రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తన పవిత్ర భూమి కోసం సమాజం కొరకు అటవీ జాతుల సంస్కృతి కొరకై తన గిరిజన జాతుల ఆత్మగౌరవాన్ని అస్తిత్వాన్ని కాపాడే క్రమంలో భూమి బుక్తి విముక్తి పోరాటం కొరకు. తన జాతి యొక్క హక్కుల సాధనకు బ్రిటిష్ వారితో. పోరాటం చేసి చివరకు నేలకొరిగిన అమరవీరుడు అని కొనియాడారు. నేటి గిరిజన యువత ఆయన ఆశలు ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి కోడప నగేష్, తుడుం దెబ్బ మండల కార్యదర్శి, సీడం మురళీకృష్ణ, ప్రధాన సమాజ డివిజన్ అధ్యక్షుడు గడ్డం నాగేంద్ర, మేస్త్రందేవరావు, మాడవి భీం రావ్, సోయం విశ్వనాథ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# వీధి కుక్కల దాడిలో 9 మేకలు మృతి

**- ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వానికి బాధిత కుటుంబం వినతి**

వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 09(ప్రజా జ్యోతి ): వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్ కు చెందిన గంధం బర్ల బుచ్చమ్మ %ఒ/శీ% లేట్ గంధం బర్ల జాను వృత్తి గేదె పాలు మరియు మేకల పెంపకం తో ఎన్నో సంవత్సరాలుగా వాటిని నమ్ముకొని జీవనం గడుపుతున్నారు. ఈ



నేపథ్యంలో ఆదివారం తెల్లవారుజామున సుమారు మూడు గంటల సమయంలో బర్ల బుచ్చమ్మ బర్ల, మేకల షెడ్డులోకి వీధి కుక్కలు ప్రవేశించి విచక్షణ రహితంగా 9 మేకలపై దాడి చేసి చంపి వేయడం జరిగింది. ఈ క్రమంలో రోజువారీ దినచర్య లో భాగంగా పాలు పితకడానికి వచ్చిన కుటుంబ సభ్యులు అది చూసి బోరున విలపించారు. ఇప్పుడు మా కుటుంబానికి ఎలాంటి ఆధారము కానీ ఉపాధి గాని లేదు ప్రభుత్వమే మమ్ములను అన్ని విధాలుగా ఆదుకొని సహకరించాలని లేనియెడల ఆత్మహత్యే మాకు శరణ్యమని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. వీధి కుక్కల నుండి చిన్నారులకు మరియు గొర్ల పెంపకం దారులకు ఎన్నో సమస్యలు ఎదురవుతున్నాయి.ప్రభుత్వ అధికారులు వాటిని అరికట్టడంలో శ్రద్ధ వహించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాకనాటి కృష్ణ , మున్సిపల్ వైస్ చైర్మన్, డి.రవి ప్రసాద్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు గంధం లక్ష్మయ్య రిపోర్టర్ గంధం దినేష్, డి శేఖర్ బాధిత కుటుంబ సభ్యులను పరమార్శించి ఓదార్చారు.

## మృతుని కుటుంబానికి అండగా నిలిచిన మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి

కల్వకుర్తిజూన్9( ప్రజాజ్యోతి) కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో కావాలి కృష్ణయ్య అనారోగ్యంతో గత కొన్ని రోజుల క్రితం ఈ విషయం మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆ కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని



అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడం చాలా బాధాకరమన్నారు మీ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని వారు తెలిపారు. అనంతరం ఎంపిటిసి సంతోష మల్లేష్ 50 కేజీల బియ్యాన్ని అందజేస్తామని వారు తెలిపారు. మాజీ కోఆప్షన్ సభ్యులు దేశం వెంకట్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాలయ్య, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, మాజీ ఉపసర్పంచ్ మదన్మోహన్ రావు, శేఖరెడ్డి, మాజీ వార్డు సంకల శ్రీశైలం, సభ్యులు లింగం, నరేష్ గౌడ్, చంద్రశేఖర్, యువ నాయకులు తాండ్ర తిరుపతయ్య, యాదగిరి రెడ్డి, కదల రాజు, పెరుమాళ్ళ రమేష్, అల్లుడు కృష్ణ, గ్రామ నాయకులు కుటుంబ సభ్యులు ఉన్నారు.

## నేటి నుండి ప్రజావాణి కార్యక్రమ నిర్వహణ

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) జూన్ 09 : ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం తిరిగి జూన్10వ,తేదీ



(సోమవారం) నుండి నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పార్లమెంటు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గత కొన్ని వారాలుగా ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేయడం జరిగినందున,తిరిగి యధా విధంగా ఈరోజు సోమవారం నుండి ఉదయం 10:30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ప్రజలందరూ ఇట్టి కార్యక్రమంలో పాల్గొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు అందరు సకాలంలో పాల్గొని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

## సూగురు గ్రామంలో దర్గహ ఉర్సును దర్శించుకున్న వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 09(ప్రజా జ్యోతి): వనపర్తి సంస్థానంలోని పెబ్బేరు మండలం సూగూరు గ్రామంలో దర్గహ హజ్రత్ సయ్యద్ ఫకీరుల్లాషా



గంధోత్సవంలో ఉర్సును శనివారం వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘా రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో వర్షాలు బాగా కురిసి,రైతులకు పంటలు బాగా పండాలని.. ప్రజలు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు.

## దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జూపల్లి

వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 09(ప్రజా జ్యోతి): వీపనగండ్ల మండలం వల్లభాపురం గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల నారాయణ రెడ్డి మాతృమూర్తి రావుల బాలమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు పాల్గొని వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వీపనగండ్ల మండల ప్రస్తుత,మాజీ ప్రజాప్రతినిధులు,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# జిల్లాలో గ్రూప్-1పరీక్షలు ప్రశాంతం

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) జూన్ 09 : జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా ఉన్న14 పరీక్ష కేంద్రాల్లో గ్రూప్-1



ప్రిలిమ్స్ పరీక్షను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు.ఆదివారం గద్వాలలోని ప్రభుత్వ బాలుర,బాలికల ఉన్నత పాఠశాలల కేంద్రాల్లో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణను అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)అపూర్వ చౌహాన్ తో కలిసి పరిశీలించారు.పరీక్ష కేంద్రాల్లో ఎంత మంది అభ్యర్థులు హాజరైనారు, గైర్హాజరు ఐన వారి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.వారి ప్రశ్నాపత్రాల బుక్ లెట్స్,ఓఎంఆర్ షీట్స్ ను నిబంధనల ప్రకారం జాగ్రత్తగా సీల్ చేయాలన్నారు.పరీక్ష ప్రారంభానికి ముందే బయోమెట్రిక్ హాజరును పక్కాగా తీసుకున్నారో లేదోనని అడిగారు.ఏ ఒక్క అభ్యర్థి సెల్ ఫోన్స్,ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష హాల్లోకి తీసుకెళ్లకుండా పక్కాగా తనిఖీ చేసినట్లు అక్కడి అధికారులు కలెక్టర్ కు తెలిపారు. మిగిలిన



ప్రశ్నాపత్రాలు,ఓఎంఆర్ షీట్స్,జవాబు పత్రాలను నిబంధనల ప్రకారం నిర్దేశించిన పెట్టెలలో సీల్ చేయాలని,రూట్ అధికారుల పర్యవేక్షణలో ప్రత్యేక వాహనంలో టీజీపీఎస్సీకి పంపనున్నట్లు పరీక్షల జిల్లా సమన్వయకర్త రామ్మోహన్ వివరించారు. మొత్తం 5234 మంది జిల్లాలో పరీక్ష రాయవలసి ఉండగా 4200 మంది పరీక్షలకు హాజరయ్యారని,1034 మంది గైర్హాజరయ్యారని ఆయన పేర్కొన్నారు.ప్రతి పరీక్షా కేంద్రంలో డిపార్ట్మెంట్ అధికారితో పాటు అబ్జర్వర్లు విధులు నిర్వహించారన్నారు.నలుగురు ఫ్లయింగ్ స్క్వాడ్స్,ముగ్గురు రూట్ అధికారులు,51 మంది ఇతర అధికారులు పరీక్షలు సజావుగా జరిగేందుకు తమ బాధ్యతలు నిర్వర్తించినట్లు చెప్పారు.

## అమెరికా తెలుగు అసోసియేషన్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూలు జిల్లా (ప్రజా జ్యోతి ప్రతినిధి) జూన్ 9: నిన్న రాత్రి అమెరికాలో జరిగిన పాలమూరు ఎన్ఆర్ఐ( పి ఎన్ ఆర్ ఎఫ్)



మహబూబ్ నగర్ అమెరికా తెలుగు అసోసియేషన్ ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొన్న నాగర్కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్లా రాజేష్ రెడ్డికి, నాగర్ కర్నూల్ యూత్ కాంగ్రెస్ తాలూకా అధ్యక్షుడు హరీష్ గౌడ్ తమ్ముడు సాయి తేజ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్లా రాజేష్ రెడ్డి నిమర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది ఈ సమావేశంలో ఎన్ఆర్ఐ అసోసియేషన్ సభ్యులు వారితో ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో కూలిపోయిన గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ వచ్చే ఏడాది ఏప్రిల్ వరకు నాగర్ కర్నూల్ లో జూనియర్ కాలేజ్ కట్టిస్తానని పేర్కొన్నారు, అలాగే కాలేజీకి నాగర్కర్నూల్ నియోజకవర్గంలో



గవర్నమెంట్ స్కూల్స్ కట్టిస్తా అని వివరించడం జరిగింది, అలాగే గవర్నమెంట్ హాస్పిటల్ మెయింటెనెన్స్ మరియు హాస్పిటల్ డెవలప్మెంట్ 24 గంటలు డాక్టర్లను నర్సులను అందుబాటులో ఉండేటట్లు ఉండే విధంగా చర్యలు చేపడతామన్నారు. అదేవిధంగా ఎన్నారై ఫండ్స్ వస్తే, అవి రాజకీయ నాయకుల చేతిలో కాకుండా ప్రజల వద్దకు నేరుగా చేరుస్తానని అసోసియేషన్ సభ్యులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, పాల్గొనడం జరిగింది.

# వైద్య విద్యలో రాణించి ప్రజలకు సేవ చేయాలి

**టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు గుండ్రాతి మధు గౌడ్. సీనియర్ జర్నలిస్టు, నేషనల్ కౌన్సిల్ మాజీ సభ్యులు మల్యాల బాలస్వామి**

**నీట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని సన్మానించిన జిల్లా జర్నలిస్టులు**

వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 09(ప్రజా జ్యోతి): వైద్య విద్యలో రాణించి పేద ప్రజలకు ఉన్నత వైద్య సేవలు అందించాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు గుండ్రాతి మధు గౌడ్, సీనియర్ జర్నలిస్టు



నేషనల్ కౌన్సిల్ మాజీ సభ్యులు మల్యాల బాలస్వామి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ లో జర్నలిస్ట్ మాధవరావు, సుధా జ్యోతి దంపతుల కూతురు ప్రణతి సిందేను టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా జర్నలిస్ట్ యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సమాజ సేవలో జర్నలిస్టు పాత్ర పోషిస్తున్న మాధవరావు కూతురు ప్రణతి సిందే ఇటీవల విడుదలైన నీట్ పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంబిబిఎస్ సీటు సాధించడం ఆనందంగా ఉందన్నారు.జర్నలిజం లో ఉన్న ప్రతి ఒక్కరు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని సూచించారు.ప్రణతి సిందే భవిష్యత్తులో వైద్యరంగంలో ఉన్నతంగా స్థిరపడి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, తల్లిదండ్రులకు, జిల్లా ప్రజలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు యాకూబ్, బొడ్డుపల్లి లక్ష్మణ్, మహమ్మద్ ఖలీల్, గంధం దినేష్, కుమార్, మల్లికార్జున్, శ్రీనాథ్, తరుణ్, విద్యార్థిని తల్లిదండ్రులు మాధవరావు సిందే, సుధా జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# సురభి వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ

మల్కాజిగిరి, జూన్ 9, (ప్రజాజ్యోతి): మల్కాజి గిరికి చెందిన 'సురభి వారధి ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ ఎంబీ ఆర్ కామేశ్వ ర్ రావు ఆధ్వర్యంలో ఆదివారం నాగమయ్య కుంటలోని 100 మంది పేద విద్యార్థులకు రూ 15,000 ఖరీదు చేసే నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఇందులో విద్యార్థులకు



అవసరమైన లాంగ్ నోట్ బుక్స్ -200, లాంగ్ రూల్ నోట్ బుక్స్-200, పెన్స్- 100, పెన్సిల్స్- 100 ను అందచేశారు. ఈ సంద ర్భంగా కార్యక్రమ నిర్వా హకులు డాక్టర్ ఎంబీ ఆర్ కామేశ్వర్ రావు మాట్లా డుతూ...గత కొన్ని సంవత్సరాలుగా సురభి వారధి ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను కొన సాగిస్తున్నట్లుగా చెప్పారు. పేదల అభ్యున్నతికి తమ వంతు కృషి చేస్తున్నామ ని తెలిపారు. ప్రతి యేటా విద్యా సంవత్సరం ఆరం భంలోనే పేద విద్యార్థుల కు అవసరమైన పుస్తకా లు, నోట్ బుక్స్, స్టేషనరీ సామాగ్రిని అందచేస్తున్న ట్లు ఆయన చెప్పారు. తమ స్వంత డబ్బుతో పాటు పలువురు దాతలు అందచేసే ఆర్థిక సహకా రంతో ఇలాంటి సేవా కార్యక్రమాలను చేపడు తున్నట్లు ఆయన వివరిం చారు. దాతలు అందించే ఆర్థిక సహాయం మీ



పేరు న, మీ తరపున అనాధ ఆశ్రమాల పిల్లలకు, వృద్ధు ల భోజనానికి, వారి అవ సరాలకు ఉపయోగిస్తామ న్నారు. సహృదయులైన దాతలు, స్నేహితులు, బంధువులు ముందుకు వచ్చి తమ వంతు ఆర్థిక సహాయం అందించి ఇలాంటి సేవా కార్యక్రమా ల నిర్వహణకు తమ వంతు సహకారం అందిం చాలని ఆయన కోరారు. స్థానికురాలు అనూష నేతృత్వంలో నిర్వహిం చిన ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గుప్తా, మంజు నాధ, వెంకట్ రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

# సిరికొండ మహాలక్ష్మి ఆలయం లో ఊపందుకున్న పూజలు

## భక్తులతో కిటకిటలాడుతున్న ఆలయం .. ఆదివాసి గిరిజనుల విత్తనాల పూజ

సిరికొండ రూరల్ జూన్ 9, (ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ జిల్లా ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఆలయం వద్ద రైతుల పూజలు ఊపందుకున్నాయి. ఖరీఫ్ సీజన్



ప్రారంభం కావడంతో రైతులు ఈ మహాలక్ష్మి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు జరిపి ఖరీఫ్ పనులు ప్రారంభిస్తారు ఇది ఆయన వస్తోంది పుష్కలంగా పండాలని వర్షాలు పుష్కలంగా కురియాల అని ఆ మహాలక్ష్మి దేవతను పూజించి మొక్కలు తీర్చుకొని విత్తనాలు వెతుతారు. అయితే ఈ మహాలక్ష్మి ఆలయం వద్ద రైతుల పూజలు ఊపందుకున్నాయి భక్తులతో ప్రతిరోజు ఆలయం కిటకిటలాడుతోంది.ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలతో సిరికొండ మండల కేంద్రంలోని మహాలక్ష్మి దేవత ను పూజిస్తూ ఆలయంలో ఆదివాసి గిరిజను లు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. వివిధ మండలాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి మొక్కులు తీర్చు కుంటున్నారు. మహాలక్ష్మి దేవ తను విత్తనాల పూజలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఖరీఫ్ సీజన్ సమీపించడం తో మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామా నికి ఆదివాసీ లు అనేక మండలాల నుంచి



రైతులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివ చ్చారు. ప్రత్యేక పూజలు మధ్య విత్తనాలతో కూడిన నైవేద్యాన్ని దేవికి సమర్పిస్తున్నారు. ఆది వారం సిరికొండ మండల లోని కోసు పటేల్ గూడ, చింతగూడ తదితరులు గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆదివాసిలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. నైవేద్యాలు సమర్పించి విత్తన పూజలు చేశారు. ఈ కార్యక్ర మంలో గ్రామ పటేల్ కుమరం రావుజీ, దేవరి కుమరం జంగు బాపు, మహాజన్ కోరేగ వాగు, కార్భారి కుమరం కోసెరావ్, కుమరం యాదవ్ రావ్, కుమ రం జనార్దన్, శీవ కుమార్, మా రుతి, లక్ష్మణ్, ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

# సన్ సిటీ వెంచర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 09 (ప్రజా జ్యోతి): నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ శివారులో నారాయణపేట రోడ్ లో ఉన్న కాటన్ మిల్ సమీపంలో మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండేందుకు నూతనంగా ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి,కాంగ్రెస్ నేత గవినోళ్ల బాలక్రిష్ణారెడ్డి ఏర్పాటు చేసిన సన్ సిటీ వెంచర్ ను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి బ్రోచర్ లాంఛ్ చేసి ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డీటీసీపీ లే అవుట్ తో డ్రైనేజీ, సీసీ రోడ్లు ఇతర పూర్తి సదుపాయాలతో వెంచర్ ఏర్పాటు చేశారని, పట్టణాలకు ధీటుగా మక్తల్ అభివృద్ధి చెందాలని ఆవిష్కరించారు. కార్యక్రమంలో నేతలు లక్ష్మారెడ్డి , గవినోళ్ళ గోపాల్ రెడ్డి, సూర్యనారాయణ గుప్తా, నీలప్ప, శరత్, శ్రీనివాస్, పూజ శివ,రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా డీకే అరుణను కలసిన బిజెపి శ్రేణులు

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 09 (ప్రజా జ్యోతి): గత లోక్ సభ ఎన్నికల్లో మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గం



ఎంపీగా డీకే అరుణ గెలుపొందిన సందర్భంగా నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ బిజెపి నాయకులు ఆదివారం ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ గారిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మక్తల్ నియోజకవర్గ బిజెపి నాయకులు మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణతో పాటు కలిసి మూడోసారి నరేంద్రమోడీ దేశ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయనున్న కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బలరాం రెడ్డి,మక్తల్ నియోజకవర్గ కన్వీనర్ కర్ని స్వామి,దేవరింటి నరసింహారెడ్డి,రాజశేఖర్ రెడ్డి,మల్లికార్జున్, లక్ష్మీకాంత్ రెడ్డి బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మూడో సారి ప్రధాని ప్రమాణ స్వీకారం

### వనపర్తిలో బాణ సంచా కాల్చిన బీజేపీ శ్రేణులు

వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 09(ప్రజా జ్యోతి): భారత ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం



సాయంత్రం బీజేపీ శ్రేణులు వనపర్తి పట్టణంలోని రాజీవ్ చాక్ లో బాణాసంచా కాల్చి,స్వీట్లు పంచుకున్నారు.వనపర్తి నియోజకవర్గంలో 62,987 ఓట్లు బిజెపికి వేసిన నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

## శాంతికి మార్గం భక్తి- ప్రతీ ఒక్కరూ అలవరుచుకోవాలి

### హరి భక్త నారాయణ మహారాజ్ ఇచ్చోడ లో ఘనంగా సత్సంగ్

ఇచ్చోడ రూరల్ జూన్ 9, (ప్రజా జ్యోతి) భక్తి మార్గం ద్వారా శాంతీ సా మరస్యం నెలకొంటుందని, ప్రతీ ఒక్కరూ భక్తి మార్గం ను అలవ రు చుకోవాలని, హరి భక్తనారా యణ మహారాజ్ అన్నారు. ఆ దిలాబాద్ జిల్లా ఇచ్చోడ మం డల కేంద్రంలో స్థానిక విట్టల రు క్మిణి ఆలయంలో హరిభక్త పా రాయణ సంత్ నారాయణ మ హారాజ్ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా ప్రతి ఆదివా రం కొనసాగుతున్న సత్సంగ్ కార్యక్రమం కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఆదివారం



నారాయణ మహారాజ్ ఆధ్వ ర్యంలో సత్సంగ్ కార్యక్రమం ఘ నంగా జరిగింది. ఈ సంద ర్భం గా హాజరైన భక్తులకు మామిడి పళ్ళ రసం, బూరెల మహా భో జన కార్యక్రమాన్ని ఘనంగా ని ర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు భక్తులు ఆది లాబాద్ జిల్లా లోని పలు మం డలాల నుండే కాకుండా పక్కనే ఉన్న మహారాష్ట్ర రాష్ట్రంలోని కిన్వట్ తాలూకాలోని పలు గ్రా మాల నుండి పెద్ద ఎత్తున భక్తు లు తరలి వచ్చారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ, సనా తన ధర్మసేవ సమితి సభ్యులు చక్కటి ఏర్పాటు చేశారు.

## అమెజాన్ వారి ఆర్థిక సహాయంతో బాల వికాస ఆధ్వర్యంలో రుతుస్రావం పై అవగాహన

మరిపెడ,జూన్09( ప్రజా జ్యోతి ) బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో మహిళలు నెలసరి సమయంలో మెనుస్ట్రువల్ కప్ లను ఉపయోగించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని బాలవికాస ప్రతినిధి దావారి వసంత ఆదివారం బాల వికాస ఆధ్వర్యంలో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతు మహిళలు నెలసరి సమయంలో పాడ్స్ ను ఉపయోగించడం వల్ల చాలా



అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. కాన్సర్ తో పాటు వాతావరణం కాల్యుష్యం ఏర్పడుతుందన్నారు. వాతావరణం సైతం మనం కాపాడుకోవాలని సూచించారు. మహిళలకు . మెన్స్ వల్ కప్ లను ఉపయోగించడం వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయని,అప్పుడే మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు. 120 మందికి మెన్స్ వెల్ కప్ లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ గంధసిరి ఉపేంద్ర,జుజ్జూరి ఉపేంద్ర, డోనికెన ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మినీ గురుకులంలో దరఖాస్తుల ఆహ్వానం

మరిపెడ,జూన్09(ప్రజాజ్యోతి) మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల పరిధిలోని తెలంగాణ గిరిజన సంక్షేమ మినీ గురుకులం (బాలికల) లో 2024-25 విద్యా సంవత్సరానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రాంతీయ సమన్వయ అధికారిని ఏవి రాజ్యలక్ష్మి ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఒకటవ తరగతి ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాలకు 6 సంవత్సరాల వయసు కలిగిన బాలికలు అర్హులని తెలిపారు. ఒకటవ తరగతిలో 30 సీట్లు, 2వ తరగతి నుంచి 5వ తరగతి వరకు బ్యాక్లాగ్ ఖాళీలను కూడా భర్తీ చేయనున్నట్లు తెలిపారు. గురుకులం ఉన్న మరిపెడ మండలానికి చెందిన విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఉంటుందని, ఎంపికైన విద్యార్థినులకు ఉచిత భోజనం, వసతి, పుస్తకాలు, బెడ్ షీట్స్, దుస్తులు, నోట్ బుక్స్, తదితర అన్ని రకాలైన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈనెల 10వ తేదీ నుంచి 18వ తేదీ లోపు ఆసక్తి కలిగిన వారు నేరుగా మినీ గురుకులానికి వచ్చి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఇన్చార్జి హెచ్ఎం సెల్ నెంబర్ 9381153893 సంప్రదించాలని కోరారు.

## అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న వ్యక్తిని పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వర్ధన్నపేట, జూన్ 09 (ప్రజా జ్యోతి): వర్ధన్నపేట నియోజక వర్గం, వర్ధన్నపేట మండల కేంద్రంలో నీ, కట్ర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిక్కొండ లింగాలు అనారోగ్యంతో కుటుంబ ఆర్థిక బారమితో ఇబ్బంది పడుతున్నా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సందర్శించి లింగాలును పరామర్శించడం జరగింది.ఎలాంటి కంగారు బెంగ పెట్టుకోవద్దు అని



లింగాలుకు ధర్యం చెప్పి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజి రెడ్డి, టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నిమ్మాణి శేఖర్ రావు, డిసిసి వైస్ ప్రసిడెంట్ లు గుజ్జ రవీందర్ రెడ్డి, పొశాల వెంకన్న గౌడ్,ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి గజ్జెల సధయ్య, మైనార్టీ మండల పార్టీ అధ్యక్షుడు ఎండి అక్బర్,ఐనవోలు మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేష్ గౌడ్, కట్ర్యాల దేవస్థాన చైర్మన్ కట్ట వెంకటయ్య, కొంటెస్టెడ్ జడ్పిటిసి పోలేపెల్లి బుచ్చి రెడ్డి,జిల్లా నాయకులు నాంపల్లి రవీందర్, శ్రీ పాధి సతీష్,మండల పార్టీ మహిళ నాయకురాలు తీగల సునీత గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారి సతీష్ గౌడ్,యువ నాయకులు ఎలి కట్టే .చిన్న రాజు, తాటికాయా ల కుమారస్వామి,శ్రీ పాదీ కృష్ణ, ఎండి అంకుస్, మోటు యాకుబ్, ఎండి రహీమ్, మరిపట్ల సాయికుమార్, ఎండి ఇబ్రహీం, ఎండి వర్షిద్ లు పాల్గొన్నారు.

## మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

చిట్యాల( ప్రజా జ్యోతి ) జూన్ 9, మండలంలోని నవ పేట గ్రామంలో దానవేని ప్రవీణ్ ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పింగిలి జ్యోతి, సాయి సుధా రత్నాకర్ రెడ్డి, మోత్కూరి



రంజిత్, సర్వ శరత్, కాల్వ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చిట్యాల( ప్రజా జ్యోతి ) జూన్ 9, మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు 2004 -5 బ్యాచ్ కు సంబంధించినవారు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని స్థానిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసుకున్నారు. ముందుగా మరణించిన విద్యార్థులకు అధ్యాపకులకు నివాళులర్పించారు. బాల్యంలో ని తీపి జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ గురువుల పట్ల ప్రేమాను రాగలను పంచుకున్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలకు నమ్మకం కలిగింది : ఎమ్మెల్యే కడియం శ్రీహరి

### ఎంపీ గా కడియం కావ్యను గెలిపించినందుకు ప్రజలకు ధన్యవాదములు
### జూన్ 12 న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం

స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, జూన్ 09 ( ప్రజాజ్యోతి ) : నియోజకవర్గం కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కార్యాలయంలో చింత కుంట్ల నరేందర్ రెడ్డి, బెలిదే వెంకన్న ఆధ్వర్యంలో ఆదివారం పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి విచ్చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో ఇండియా కూటమి అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ని అత్యధిక మెజారిటీతో గెలిపించిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులకు ప్రజలకు పేరు పేరునా కృతజ్ఞతలు అన్నారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా కొంత మంది సభ్యత సంస్కారం లేకుండా కడియం కావ్య పై స్థాయిని మరిచి నీచమైన ఆరోపణలు చేశారు. ప్రజలు చాలా గొప్ప వారు అని, ప్రజల చెతుల్లో ప్రజాస్వామ్యం పదిలంగా ఉందన్నారు . ప్రజలు అసత్యపు ఆరోపణలను పట్టించుకోలేదు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం అత్యధిక మెజారిటీ అందించారు.తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల నమ్మకం పెరిగింది. పార్లమెంట్ ఎన్నికలలో ఓటింగ్ శాతం పెరిగింది. దేశంలో



బీజేపీ పార్టీకి ఓటింగ్ శాతం తగ్గింది. ఎన్డిఏ కూటమి ఓటింగ్ శాతం తగ్గితే ఇండియా కూటమి ఓటింగ్ శాతం పెరిగిందన్నారు . దేశ ప్రజలు మోడీనీ విశ్వసించడం లేదు. భక్తి వేరు రాజకీయాలు వేరు అని ప్రజలు తీర్పు ఇచ్చారు. రాబోయే రోజులలో ఇండియా కూటమిదే అధికారం, రాహుల్ గాంధీ యే ప్రధాన మంత్రి. బీజేపీ ప్రభుత్వం స్థిరత్వం లేదు. కాంగ్రెస్ పార్టీ ప్రజల గుండెల్లో పదిలంగా ఉంది. కేసీఆర్ అవగాహన రాహిత్యం ఏంటో బయట పడింది. ఒక్క సిటు కూడా గెలవని బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాటలు హాస్యాస్పదం అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందాం. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు నా జీవితాంతం ఋణపడి ఉంటానన్నారు. నియోజకవర్గ అభివృద్దే నా లక్ష్యం. అందుకు నా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. జూన్ 12న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఉంటుంది. మడికొండ సత్య సాయి కన్వెన్షన్ లో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ



కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బూర్ల శంకర్, పోగుల సారంగపాణి, జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, మామిడాల లింగా రెడ్డి, పొట్లపల్లి శ్రీధర్ రావు, నాగరబోయిన శ్రీరాములు, కోతి రాములు, పోశాల కృష్ణ మూర్తి, బొమ్మిశెట్టి బాలరాజు, భూక్యా రమేష్ తదితర కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఇసుక తవ్వకాలతో కరకట్టకు ముప్పు...

### నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు
### అనుమతులకు మించి లోతుగా తవ్వకాలు చేపడుతున్న కాంట్రాక్టర్
### పట్టించుకోని అధికార యంత్రాంగం .
### గత ఏడాది వరదలకు కరకట్టకు కొంతమేర ముప్పు
### జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ఇసుక తవ్వకాలు ఆపేలా చర్యలు తీసుకోవాలి.

ఏటూరు నాగారం, జూన్ 9 (ప్రజా జ్యోతి) ఏటూరు నాగారం గ్రామం చుట్టూ వరదల రక్షణ కోసం 15 ఏళ్ల క్రితం ఏర్పాటుచేసిన కరకట్ట కు ఇసుక తవ్వకాలతో ప్రమాదం ఏర్పడనుంది. ఏటూరు నాగారం గ్రామ శివారు మానసపల్లిలో పట్టా భూముల పేరిట ఇసుక తవ్వకాల కోసం ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. దాదాపు రెండు నెలలుగా ఈ తవ్వకాలు జరుగుతున్నాయి. పట్టా భూముల్లో గోదావరి దయ్యాలవాగు ల వరదలతో ఏర్పడిన ఇష్టమేటలను తొలగించి వ్యవసాయ అనుగుణంగా చేసుకుందామని జిల్లా కలెక్టర్కు రైతులు దరఖాస్తు చేసుకున్నారు ఈ దరఖాస్తులను పరిశీలించిన డిస్టిక్ సాండ్ లెవెల్ కమిటీ అనుమతులను మంజూరు చేసింది. ఈ తవ్వకాలను టీఎస్ఎండిసి ఆధ్వర్యంలో చేపడుతున్నారు. అయితే ఈ ఇసుక తవ్వకాలు కరకట్టకు కేవలం 200 నుంచి 300 మీటర్ల సమీపంలోనే జరుగుతున్నాయి. ఈ ఇసుక తప్పకాల వల్ల వచ్చే వర్షాకాలం కరకట్టకు ముప్పు వాటిలో అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వం అనుమతి ఇచ్చిన దానికంటే లోతుగా ఇసుక తవ్వకాలు కాంట్రాక్టర్ చేస్తూ సహజ వనరులను కొల్లగొడుతున్నారు.అయినప్పటికీ రెవెన్యూ మైనింగ్ టిఎస్ఎండిసి ఇరిగేషన్ అధికారులు ఎవరు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు.

ఇసుక తవ్వకాల సందర్భంగా భూమిని భూమిలో నీళ్లు బయటికి వచ్చినా కూడా తవ్వకాలను ఆపడం లేదు. నిబంధనల ప్రకారం నీరు వస్తే ఇసుక తవ్వకాలు నిలిపివేయాల్సిన అవసరం ఉంది అయినప్పటికీ కాంట్రాక్టర్ నింపుకోవడానికి ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేపడుతున్నారు.

ఈ తవ్వకాలతో భూగర్భ జలాలు అడుగంటిపోయి గ్రామంలోని బోర్లకు నీళు అందగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.కరకట్ట సమీపంలోని ఇసుక తవ్వకాలు చేస్తుండడంతో గ్రామస్తులు వచ్చే వర్షాకాలంలో వరదలు భారీ స్థాయిలో వస్తే మా పరిస్థితి ఏంటి అని ఆందోళన చెందుతున్నారు. రెండేళ్ల క్రితం ఇలాగే రాష్ట్రస్థాయిలో భారీ వరదలు గోదావరి నదికి రావడంతో గ్రామంలోని గోదావరి శివారు వార్డు ప్రజలను వందల మందిని పునరావాస కేంద్రాలకు తరలించిన విషయం జిల్లా యంత్రాంగానికి తెలుసు. అయినప్పటికీ మళ్లీ ఇదే కరకట్ట సమీపంలోనే పట్టా భూముల పేరిట ఇసుక రీచ్ లను మంజూరు చేసి చోద్యం చూస్తున్నారు. పట్టా భూముల్లో సాగు చేయడానికి ఇసుక మీటర్లను తొలగిస్తారు కానీ సాగు చేయడానికి మళ్లీ వర్షాకాలంలో వరదలు వచ్చినప్పుడు మళ్ళీ మీటర్ వేస్తాయి అంతే తప్ప సాగు చేయడం అనేది పెద్ద బోగస్ అని చెప్పవచ్చు. పట్టా భూముల వల్ల ఎవరికి పెద్దగా ఆదాయం వచ్చేది ఏమి ఉండదు కానీ కాంట్రాక్టు రైతుల పేరిట



కాంట్రాక్టర్లు లావు పడుతున్నారు ఏజెన్సీలోని సహజ వనరులను దోచుకోవడానికి రైతులని సాకుగా చూపిస్తూ కాంట్రాక్టర్లు పట్టా భూముల్లో ఇసుకను దోపిడీ చేస్తున్నారు.

**జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి...**

ఎటునాగారంలో పట్టా భూముల పేరిట చేపడుతున్న ఇసుక తవ్వకాలను జిల్లా కలెక్టర్ పరిశీలించి వెంటనే నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. గత ఏడాది వరదలు వచ్చినప్పుడు ఎటునాగారం ప్రజలు ఎంత ఇబ్బందులు పడ్డారో కలెక్టర్ మేడం కి తెలుసు. గత ఏడాది వరదలు వచ్చినప్పుడు కరకట్టకు ముప్పు ఏర్పడుతుంది ఏమోనని రెవెన్యూ యంత్రాంగం ఇసుక బస్తాలను కూడా సిద్ధం చేసి కరకట్ట బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో పెట్టారు. మళ్లీ ఇప్పుడు ఈ ఇసుక తప్పకాలతో ఈ వర్షకాలంలో కరకట్టకు ముప్పు తప్పేలా లేదు. కరకట్టకు ఎటునాగారం పరిధిలో రామన్నగూడెం రామ్ నగర్ ముళ్లకట్ట రాంపూర్ నాగారం ఆఫలవర్ గణపురం గ్రామాల పరిధిలో ఒక కిలోమీటర్ వరకు ఎటువంటి ఇసుక తవ్వకాలకు అనుమతులు ఇవ్వకుండా చర్యలు తీసుకుంటే బాగుంటుంది అని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మంచి భవిష్యత్ : డీఈవో రామారావు

కేసముద్రం ,జూన్ 09 (ప్రజాజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని డిఈఓ రామారావు అన్నారు. చదువుతున్న విద్యార్థులకు భవిష్యత్తులో భాగా రాణిస్తారని పిల్లలకు భద్రత కల్పించడంతో ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రాముఖ్యత వహిస్తారని, ప్రభుత్వ





ఆదివారం ఉప్పరపల్లి గ్రామంలో ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ సుశీల ఆధ్వర్యంలో గ్రామంలోని డ్వాక్రా మహిళలు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు ఉపాధ్యాయ బృందం ర్యాలీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన ఫారెస్ట్ డిపార్ట్మెంట్ లో ఏసిఎఫ్ గా పనిచేస్తున్న ఏసల్ల అప్పయ్య ర్యాలీలో పాల్గొని గ్రామస్తులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ బడి పిల్లలను పాఠశాలలో చేర్పించడానికి ముందుకు రావడం చాలా ఆనందకరమని ,ఇదే స్ఫూర్తితో కొనసాగాలించాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిఈఓ పి.రామారావు మాట్లాడుతూ పిల్లలలో పాఠశాలలో పిల్లలు చేర్పించడంతోపాటు ఫలితాలు కూడా ముఖ్యమైనవని ప్రభుత్వ పాఠశాలలో పాఠశాలలో విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలను కల్పిస్తుందని ,ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన విద్యా అర్హతలు మంచి అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత యూనిఫామ్స్ పోషక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనం నాణ్యమైన విద్యను అందించే అంకిత భావంతో పనిచేసే ఉపాధ్యాయులు ఉన్నారని వివరించారు .ఈ కార్యక్రమంలో గ్రామ సమైక్య కోఆర్డినేటర్ సి ఏ సాంబయ్య, కాంగ్రెస్ నాయకులు నూకల వెంకన్న ,కోమల, అరుణ ,ఎన్. నారాయణమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. రవీందర్, ఆర్. కోటేశ్వర్లు, ఆర్.ఏకాంబరం, ఎ. సంపత్ రెడ్డి, కృష్ణ మోహన్, దుర్గేశ్, మహమ్మద్ ఆలీ, పిఈటీ కొప్పుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే మురళి నాయక్

కేసముద్రం, జూన్ 09 (ప్రజా జ్యోతి): కేసముద్రం మండలంలోని కల్వల గ్రామానికి చెందిన నమస్తే తెలంగాణ జర్నలిస్టు కొండ్రెడ్డి యాకుబ్ రెడ్డి తండ్రి ఇటీవల మృతి చెందగా ఆదివారం రాంరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించి ,అనంతరం కేసముద్రం పట్టణానికి చెందిన మాజీ వార్డు సభ్యులు వీరన్న మృతి చెందగా ఆయన ప్రార్థివదేహానికి మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమాలలో కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు రావుల మురళి,పిసిసి సభ్యులు గుగులోత్ దస్రునాయక్ ,జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు బండారు దయాకర్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, మాజీ ఎంపీపీ కదిరె సురేందర్, గ్రామపార్టీ అధ్యక్షులు గండి శ్రీనివాస్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెరుమాండ్ల ఎల్ల గౌడ్, కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్, చిలువేరు సమ్మయ్య గౌడ్, పెదగాని రవి, కొంతం శ్రీను, గందసిరి శ్రవణ్, బాలకృష్ణారెడ్డి, సూర్యనారాయణ , యుగెంధర్, పోలేపాక నాగరాజు, ఎండి నవాజ్ అహ్మద్, ఎండి రషీద్ ఖాన్, సారంగ రెడ్డి, సామల నరసయ్య ,బాదావత్ సుమన్, బానోత్ నరేష్, బాల ,హనుమ, బద్య,ఉప్పునూతల శ్రీను తదితరులు పాల్గొన్నారు.





## ఇంటి ఇంటికి ఇందూజ్ఞాన ధర్మ ప్రచారం

జనగామ జూన్ 09 (ప్రజాజ్యోతి ):- జనగాం జిల్లా :- ఆదివారం జనగామ మండలం సిద్దంకి గ్రామంలో హిందూ జ్ఞాన వేదిక సభ్యులు ధర్మ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ జ్ఞాన వేదిక సభ్యులు మాట్లాడుతూ ... హిందూ జ్ఞాన ధర్మ ప్రదాత,



సంచలనాత్మక రచయిత శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారు రచించిన 100 ఆధ్యాత్మిక గ్రంథాలను మరియు త్రైత సిద్ధాంత భగవద్గీతను ఇంటింటికి పరిచయం చేసినట్లు తెలిపారు. భగవద్గీతలో శ్రీకృష్ణ భగవానుల వారు భక్తి యోగం 10వ శ్లోకంలో నా కొరకు పనులు చేయుము. నా కొరకు పనులు చేయుట వలన మోక్షాన్ని ఇస్తాను అన్నాడు. కాబట్టి శ్రీకృష్ణ పరమాత్ముని పని అయిన గీతా ధర్మ ప్రచారం చేస్తే ఆయన పని చేసినట్లు అవుతుందని.. మోక్షానికి దగ్గరగా వెళ్తామని తెలిపారు. కాబట్టి శ్రీకృష్ణ భగవానుడు తెలిపిన ఆ గీతాధర్మములను ప్రతి ఇంటికి చేరవేయవలసిన బాధ్యత ప్రతి జ్ఞాని అయిన హిందువుకు ఉంటుందని అందరూ ఈ కార్యక్రమంలో పాలుపంచుకొని దేవదేవుడైన శ్రీకృష్ణ పరమాత్మునిలోకి ఐక్యం కావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో దేవేంద్ర,పంచక్షరి అశోక్, ఉపేంద్ర, శివరామకృష్ణ, లక్ష్మీనారాయణ, శంకర్, సాయి రాజు, యాదగిరి, లతా ,మాధవి సుకన్య పాల్గొన్నారు.

## ఎస్పిబిది ఫ్యాషన్ హబ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి

హనుమకొండ, జూన్ 9 (ప్రజా జ్యోతి): హన్మకొండ కే ఎల్ ఎన్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ పి బి ది ఫ్యాషన్ హబ్ ను పరకాల ఎమ్మెల్యే



రేవూరి ప్రకాష్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ గొల్లపల్లి భార్గవ్ మాట్లాడుతూ నగర ప్రజలకు నాణ్యమైన వస్త్రాలను అందరికీ అందుబాటు ధరలో ఉండే విధంగా అందించాలనే ఉద్దేశంతో ఎస్ పి బి ది ఫ్యాషన్ హబ్ ను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ షాప్ లో బ్రాండెడ్ జీన్స్, షర్ట్స్, షూస్ కంప్లీట్ మెన్స్ వేర్ మల్టీ బ్రాండెడ్ లో లభిస్తాయని అన్నారు. నగర ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, మిత్రులు, కుంటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనాడు సంస్థల అధినేత అక్షర యోధుడు రామోజీ రావుకి ఘనంగా నివాళి

### ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఆకుల మహేష్

రఘునాథపల్లి, జూన్ 9 ( ప్రజాజ్యోతి) ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత,అక్షర యోధుడు, పద్మ విభూషణ్ అవార్డు గ్రహిత రామోజీ రావు అనారోగ్యంతో



బాధ పడుతూ శనివారం మృతి చెందాడు.ఆదివారం మండల కేంద్రంలోని అండర్ పాస్ వద్ద జరిగిన సంతాప కార్యక్రమం రఘునాథపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆకుల మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా మండల పాత్రికేయులంతా కలిసి నల్ల బ్యాడ్జ్ లు ధరించి రామోజీ రావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు.అనంతరం రెండు నిమి షాలు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేసారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్,బీజేపీ పార్టీ నియోజకవర్గ నాయకుడు సాయి రెడ్డి విజయ భాస్కర్ రెడ్డి,టీడీపీ పార్టీ మండల నాయకుడు మహ్మద్ జహంగీర్, ప్రెస్ క్లబ్ మండల ప్రధాన కార్యదర్శి కందుల అనిల్ కుమార్, కోశాధికారి కొన్నే సతీష్,మేకల రవీందర్,మహ్మద్ దస్తగిరి,సుంకరి శ్రీనివాస్,నాసగోని శ్రీనివాస్,మోదుగు శ్రీనివాస్, బొల్లం రంజిత్,రాసమళ్ళ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## చర్చి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే గాదరి

తుంగతుర్తి జూన్ 9 (ప్రజా జ్యోతి)
తుంగతుర్తి మండల పరిధిలోని సంగెం గ్రామంలో నిర్మించ తలపెట్టిన పునీత జోజప్ప దేవాలయ నిర్మాణానికి గతంలో హామీ ఇచ్చిన మాట ప్రకారం తన వంతుగా తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ 50000 వేల రూపాయలను చర్చి నిర్మాణ కమిటీ సభ్యులకు పంపించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. చర్చి నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సహాయం అందజేసిన మాజీ



ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏశమళ్ళ సుశీల సామెల్, ఎంపీటీసీ కలకోట్ల ఏలేజర్, మల్యాల రాములు, జటంగి రవి, యాదవ్, రామచంద్రు, మాణిక్యం, వెంకన్న, మల్లయ్య, వెంకన్న,సుధాకర్, సామెలు, దుబ్బాక విజయ్, మారియ బాలరాజు,సుధీర్,నాగేష్, శ్రీను, శ్రవణ్,వెంకటరత్నం, సందీప్,నాగయ్య, సందీప్,జ్యోతిబసు,నరేష్, రామచంద్రు, బాబు,సోమయ్య,రవి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతారామాంజనేయ చంద్రమౌళీశ్వర అయ్యప్ప స్వామి ఆలయ 19వ వార్షికోత్సవం

కొండ మల్లేపల్లి జూన్ 09 ప్రజా జ్యోతి:
శ్రీ సీతారామాంజనేయ చంద్రమౌళీశ్వర అయ్యప్ప స్వామి దేవాలయం లో 19వ వార్షికోత్సవన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా





నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా స్వామివారికి 5.15 ని పంచామృత అభిషేకం అర్చన పూజా కార్యక్రమాలు 8.30 గంటలకు లక్ష్మీ గణపతి హెూమం విష్ణు సహస్రనామం లలితా సహస్రనామ హెూమం నవగ్రహ హెూమం పూర్ణాహుతి తీర్థ ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు నాయిని మాధవరెడ్డి, బుచ్చి రెడ్డి , ఉట్కూరి వేమన్ రెడ్డి , ప్రభాకర్ రెడ్డి ,నరేష్ , లక్ష్మీనారాయణ, నరసింహ , ధనంజయ ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు సదా శివశర్మ , శివప్రసాద్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావు మరణం పత్రికా రంగానికి తీరనిలోటు

**-టీయూడబ్ల్యూజే( ఐజేయు) యూనియన్ జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు**
**-టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో రామోజీరావుకు ఘన నివాళి:**

హుజూర్ నగర్ జూన్ 09(ప్రజా జ్యోతి)
రామోజీరావు మరణం పత్రికా రంగానికి తీరనిలోటనీ టీయూడబ్ల్యూజే ఐజేయు యూనియన్ జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం పట్టణంలో యూనియన్ ఆధ్వర్యంలో రామోజీరావు



చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే ఐజేయు యూనియన్ జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు మాట్లాడుతూ అక్షర యోధుడిగా ఆయన సమాజానికి విశేషమైన సేవలు అందించారని కొనియాడారు. జర్నలిస్టు రంగానికి విశేషమైన సేవలు అందించి పత్రికా రంగానికి ప్రత్యేకమైన గుర్తింపుని తీసుకువచ్చారన్నారు . గ్రామీణ ప్రాంతంలోని జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేసిన రామోజీరావు సేవలు అజరామరమైనవని అన్నారు. మీడియా రంగంలో మొదటి తరానికి రామోజీరావు ద్వారా ఎంతో గుర్తింపు లభించిందని అన్నారు. తెలుగు రాష్ట్రాల స్థాయిలో జర్నలిజాన్ని కొత్త పుంతలు తొక్కించినారని కొనియాడారు. జర్నలిజంలో క్రమశిక్షణ నేర్పిన, ఉన్నత విలువలు పాటించిన గొప్ప వ్యక్తి అన్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ నూకల నరేందర్ రెడ్డి, పిల్లలమర్రి శ్రీనివాస్, సోమగానీ రాంప్రసాద్, ఎస్.కె జానీ పాషా, పెందుర్తి భాస్కర్, ఇట్టి మల్ల రామకృష్ణ, రమణ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు తగదు

### కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న

తుంగతుర్తి జూన్ 9 (ప్రజా జ్యోతి)
తుంగతుర్తి నియోజకవర్గంలో ప్రజా పాలన కొనసాగిస్తున్న శాసనసభ్యులు మందుల సామెల్ కు వస్తున్న ఆదరణను చూసి ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నాయకులు అసత్య ఆరోపణలు చేయడం తగదని కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి 10 సంవత్సరాల వ్యవధిలో చేసిన అవినీతి ఇసుక దందాలను ఎండగడుతూ ప్రజల ఆశీస్సులతో భారీ మెజార్టీతో గెలవడమే కాకుండా ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి తనకంటే ఎక్కువ మెజార్టీ తీసుకువచ్చి అధిష్టానం ఆశీస్సులు పొందుతున్న రైతుల పక్షపాతి మందుల సామేల్ కు వచ్చే ఆదరణను చూసి ఓర్వలేక దుష్ప్రచారాలు చేయడం దుర్మార్గమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతితోనే యాదాద్రి పవర్ ప్లాంట్ కు ఇసుకను తీసుకెళ్తున్నారని, అది తెలియని కొంతమంది వ్యక్తులు వారి ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడడం సరికాదన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాట ప్రకారం కట్టుబడి ఉన్న వ్యక్తి ఎమ్మెల్యే అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన దగ్గర నుండి వారంలో ఐదు రోజులు నియోజకవర్గ గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల కష్టసుఖాలు తెలుసుకునీ ప్రజాపాలన అందిస్తున్నటువంటి పేద ప్రజల వ్యక్తి మన ఎమ్మెల్యే అని



అన్నారు. ఇప్పటికైనా పసలేని అబద్దాల ఆరోపణలు మానుకొని ప్రజలకు నిజాలు చెప్తే బాగుంటుందని అప్పుడే ప్రజలు మిమ్మల్ని, మీ పార్టీని విశ్వసిస్తారని, లేనియెడల అబద్దాలతో పబ్బం కడుక్కునే మీకు ప్రజాస్వామ్య బద్ధంగా తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్, జిల్లా నాయకులు దాసరి శ్రీను, బొంకురి నాగయ్య, వేణు, అరుణ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి రామోజీ రావు

### - ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

హాలియా,జూన్9(ప్రజా జ్యోతి) : బహుముఖ ప్రజ్ఞాశాలి ఈనాడు సంస్థల అధినేత రామోజీ రావుకు ఆదివారం హాలియా



పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద రామోజీ రావు చిత్రపటానికి ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి శాసనమండలి సభ్యులు ఎంసీ కోటిరెడ్డి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి రామోజీరావు అక్షరానికి సామాజిక బాధ్యత ఉందని నిరూపించిన అక్షర యోధుడు రామోజీరావు అని కొనియాడారు. రామోజీరావు స్థాపించిన ఈనాడు పత్రిక భారతీయ పత్రిక రంగంలో పెను సంచలనం,అక్షరానికి సామాజిక బాధ్యత ఉందని నిరూపించారు. వాస్తవాలు నిర్భయంగా వెల్లడిస్తూ ప్రజలను చైతన్య పరిచారని తెలిపారు. ఉషోదయానికి ముందే పాటకుడికి వార్తలు చేరేలా వ్యవస్థను ఏర్పాటు చేసిన ఘనత రామోజీ రావుకే దక్కిందన్నారు. మీడియా మొగల్ గా అలుపెరగని పోరాటం చేశారని ఆయన సేవలను కొనియాడారు. నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ముందుకెళ్లడం ద్వారా ప్రజల్లో ఆయనకు విశ్వసనీయత పెరిగిందని కొనియాడారు. రామోజీరావు కుటుంబానికి ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్,కౌన్సిలర్ వర్ర వెంకటరెడ్డి, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి,యడవల్లి రాంబాబు,కోట నాగిరెడ్డి,పత్రికా విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బీసీలకు కేటాయించాలి - బీసీ జేఏసీ డిమాండ్

మిర్యాలగూడ, జూన్ 09,( ప్రజా జ్యోతి ):
మిర్యాలగూడ మార్కెట్ కమిటీ చైర్మన్ రిజర్వేషన్ జనరల్ మహిళ అయినందున దానిని బీసీ మహిళ గా మార్చి కేటాయించాలని మిర్యాలగూడ బీసీ జేఏసీ డిమాండ్ చేసింది. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక బీసీ భవన్ వద్ద బీసీ జెఎసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి జెఎసి కన్వీనర్ మారం శ్రీనివాస్,అన్న బీమోజు నాగార్జున చారి, పగిడిమర్రి గోవర్ధన్, రాపోలు పరమేష్, రామకృష్ణ రాజు లు మాట్లాడుతూ నామినేటెడ్ పదవుల్లో బీసీ లకు తగిన ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. తక్షణం బిసి కుల గణన చేపట్టాలని అన్నారు. బీసీ లకు సంబందించి సరైన లెక్కలు లేక అన్యాయం జరుగుతుందని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో వ్యవసాయ మార్కెట్ 2007 ఏర్పడ్డ దగ్గర నుండి ఒకసారి మాత్రమే బిసి మార్కెట్ చైర్మన్ అయ్యాడని అన్నారు. ఇప్పటివరకు ఎక్కువ శాతం అగ్రకులాల నాయకులు మాత్రమే మార్కెట్ చైర్మన్ లు అయ్యారని అన్నారు. బీసీలు అన్నిరంగాలలో నష్టపోతున్నారని అన్నారు. ఈసారి మార్కెట్ చైర్మన్ బీసీలకు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వాలు మారుతున్న కానీ బీసీలకు సముచిత న్యాయం జరగడం లేదని అరకొర పోస్టులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు అన్ని రంగాలలో సబ్సిడీ లోన్లు అప్లై చేసుకున్న వారికి తక్షణమే లోన్లు మంజూరు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఈశ్వర చారి, కవిత, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్ణాల వెంకన్న యాదవ్,



జయరాజు, రాయించు నరసింహా, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోల సైదులు,టి ఎన్జీవో నాయకులు గంగపుత్ర సైదులు,నాగవల్లి ఉపేందర్, అశోక్, అమృతం రవీందర్, నల్లగంతుల నాగభూషణం, గుడిపాటి కోటయ్య,చేగొండి మురళీధర్, తోట యోగేందర్, వెంకటేశ్వర్లు యాదవ్, గుంజ నాగేందర్, పట్టాభి, నేలపోలు సుబ్బారావు, హరికిషన్,భీమా ర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# కృషి పట్టుదల క్రమశిక్షణతోనే ఉన్నత స్థానం సమాచార హక్కు చట్టం

### మాజీ ప్రధాన కమీషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు

నల్గొండ టౌన్ జూన్ 9, (ప్రజా జ్యోతి)
చేపట్టిన పని పట్ల అంకితభావం, సాధించాలనే పట్టుదల, సాధించే క్రమంలో క్రమశిక్షణే ఏ వ్యక్తిని అయినా ఉన్నతస్థానంలో నిలబెడుతుందని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు యాదవ్ అన్నారు. ఆదివారం నల్లగొండ జిల్లా



కేంద్రంలోని జిల్లా యాదవ సంఘ భవనంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా యాదవ సమన్వయ సమితి కన్వీనర్, యాదవ ఉద్యోగుల సంఘం గౌరవ సలహాదారులు, జిల్లా యాదవ భవన ట్రస్టు కార్యదర్శి, రిటైర్డ్ ప్రిన్సిపల్ పల్లెబోయిన కాశీరాములు యాదవ్ - చంద్రకళ దంపతుల 50వ వివాహ వార్షికోత్సవ వేడుకల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెబోయిన కాశీరాములు యాదవ్ లెక్చరర్ గా, ప్రిన్సిపల్ గా, సమాజ సేవకునిగా ఎంతో అంకితభావంతో పని చేసి ఎంతోమందికి స్ఫూర్తిదాతగా నిలిచారని అన్నారు. కుటుంబంతో పాటు సమాజ సేవకూ సమయాన్ని కేటాయిస్తూ ముఖ్యంగా జిల్లాలో యాదవ సమాజం బలోపేతానికి ఎంతో కృషి చేశారన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో జిల్లా యాదవ సంఘ భవన నిర్మాణానికి ఆయన కృషియే కారణమని అన్నారు. తాను విద్యార్థి దశ నుండే వారి సలహాలు సూచనలు తీసుకొనేవాడినని, వారి స్ఫూర్తితోనే తాను రాష్ట్ర ఆర్టీఐ ప్రధాన కమీషనర్ పదవి చేపట్టానని అన్నారు. కాశీరాములు యాదవ్ ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతిఒక్కరూ సామాజిక సేవా దృక్పథాన్ని అలవరచుకోవాలని అన్నారు. కాశీరాములు యాదవ్ ఆయురారోగ్యాలతో మరిన్ని వివాహ వార్షికోత్సవాలను జరుపుకోవాలని ఆకాంక్షించారు.
యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు తరాల పరమేశ్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కవి, రచయిత, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బెల్లి యాదయ్య విశ్రాంత ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు లొడంగి గోవర్ధన్ యాదవ్, బీజేపీ నాయకులు పిల్లి రామరాజు యాదవ్, యువజన సంఘం అధ్యక్షులు గంగుల చందువంశీ యాదవ్, వంగూరు నారాయణ యాదవ్, గుండెబోయిన లింగయ్య యాదవ్, డా ॥రవిప్రకాష్ యాదవ్, డా ॥శరత్ బాబు, పల్లెబోయిన శ్యాంసుందర్ యాదవ్, సూర్యనారాయణ యాదవ్, ఎల్వీ యాదవ్, డా ॥పద్మ, బెల్లి అంజనేయులు యాదవ్, సర్నాల వెంకన్న యాదవ్, కొలగాని పర్వతాలు యాదవ్, అల్లి బయ్యన్న యాదవ్, వసంత సత్యనారాయణ పిళ్లే యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ, డా జనువాడ రామస్వామి, వై.రాధాకిషన్, గుండెబోయిన జానయ్య యాదవ్, గుడిపాటి కోటయ్య యాదవ్, మండలి రవికుమార్ యాదవ్, గొడ్డేటి నరసింహా యాదవ్, రామచంద్రు యాదవ్, దాసరి సాయి యాదవ్, చిన్నాల జానయ్య యాదవ్, అల్లి సుభాష్ యాదవ్ బోగారి రామకృష్ణ చిత్రం శ్రీనివాస్, బైరు సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ పుల్లయ్య మరణం పార్టీకి తీరని లోటు

హుజూర్ నగర్ జూన్ 09(ప్రజా జ్యోతి)
కామ్రేడ్ పుల్లయ్య మరణం పార్టీకి తీరని లోటు అని వారి పార్టీకి చేసిన సేవలు మరువలేనివని హుజూర్ నగర్ టౌన్ కార్యదర్శి నాగరపు పాండు అన్నారు. ఆదివారం సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఇందిరాల పుల్లయ్య ఆదివారం ఉదయం మరణించారు. ఈ సందర్భంగా వారి పార్థివ దేహానికి హుజూ పట్టణ సిపిఎం నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. అంత్యక్రియల తథాంతరం సిపిఎం పార్టీ మరియు అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ ఇందిరాల పుల్లయ్య పార్టీ కష్ట కాలంలో ఎన్నో సేవలు అందించారని 14వ వార్డులో పార్టీ అభ్యర్థుల్ని గెలిపించే విషయం లో ముఖ్యమైన పాత్ర పోషించేవారు సిపిఎం నిర్వహించినటువంటి రైతు వ్యవసాయ కార్మికులు హమాలీల పోరాటాలలో పాల్గొని విజయాలు సాధించారని సామాజిక సేవలలో ముందుండేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్, 14వ వార్డు కౌన్సిలర్ ఇందిరాల త్రివేణి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్ టి.యోన సిహెచ్ ఈరమల్లు ఆర్ మురళి, పాశం వెంకటనారాయణ, లక్ష్మి ఇందిరాల నరసయ్య, ఐ శ్రీను, రేపాకుల వెంకన్న,అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాలలో రేస్ ప్రభంజనం

కోదాడ టౌన్ జూన్ 9 ( ప్రజాజ్యోతి)
జాతీయస్థాయిలో ఇంజనీరింగ్ కోర్సుల ప్రవేశాల కొరకై జరిగిన జేఈఈ అడ్వాన్స్ ఎంట్రన్స్ ఫలితాలు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ



ఆదివారం ప్రకటించింది. ఈ ఫలితాలలో కోదాడ రేస్ ఐఐటీ మెడికల్ అకాడమీ విద్యార్థులు ర్యాంకుల పరంగా ప్రభంజనం సృష్టించారు. కళాశాలకు చెందిన సిహెచ్. రోహన్1160, ఎం. వెంకటేష్ 1172, కె. జాషువా స్టాలిన్ 2016, బి. వీరేందర్1340, సిహెచ్ .రమ్య 2595, డి. ఈశ్వర్ 2997,జి. హర్షిని 4145, ఆర్. శ్రీ నిత్య 8975, ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా అకాడమీ చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి మాట్లాడుతూ మూడు జిల్లాల స్థాయిలో కార్పొరేట్ విద్యను అందిస్తూ ఎందరో విద్యార్థులను గత ఎనిమిది సంవత్సరాల నుండి రేస్ అకాడమీ నుండి ఐఐటి, ఎన్ఐటి, కళాశాలలో ఎందరో విద్యార్థులు సీట్లు పొందే విధంగా విద్యనందిస్తూ మొన్న ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ఈఎ పి సెట్ ఫలితాలలో కూడా రేస్ అకాడమీ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులను, అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రాథమిక పాఠాలల్లో ప్రధానోపాధ్యాయుల పోస్టులను మంజూరు చేయాలి

**పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలి.**
**టి పి టి ఎఫ్ కోదాడ మండల శాఖ అధ్యక్షులు బడుగుల సైదులు**

కోదాడ టౌన్ జూన్ 9 ( ప్రజా జ్యోతి)
ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపాధ్యాయులు పోస్టులను చేయాలని టి పి టి ఎఫ్ కోదాడ మండల శాఖ అధ్యక్షులు బడుగుల సైదులు ఆదివారం నాడు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయడానికి గతంలో ప్రభుత్వం ప్రకటించిన 10 వేలు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోస్టులను మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వం విడుదల చేసిన బదిలీ, ప్రమోషన్ల ఉత్తర్వులను ఆహ్వానిస్తూనే వాటిని అమలు చేయడంలో పారదర్శకంగా ,అక్రమాలకు లేకుండా స్పష్టంగా మెరిట్ లిస్టులను తయారు చేసి షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని కోరారు. ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను, డి ఎ లను వెంటనే మంజూరు చేయాలన్నారు. ప్రతి పాఠశాలకు ఒక స్కావెంజర్ను నియమించాలని కోరారు. ప్రభుత్వం అందించే ఉచిత పుస్తకాలు, దుస్తులు సకాలంలో పాఠశాలలకు చేరే విధంగా చూడాలన్నారు. బడులలో మౌలిక వసతుల కల్పన సంబంధించిన పనులను పూర్తిస్థాయిలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీకి అప్పగించాలని, ప్రధానోపాధ్యాయులను బాద్యులను చేయరాదని కోరారు.



## అదుపుతప్పి కారు బోల్తా

### ఒక వ్యక్తి మృతి.. మరో వ్యక్తికి తీవ్ర గాయాలు

కోదాడ టౌన్ జూన్ 9 ( ప్రజాజ్యోతి)
కారు అదుపుతప్పి బోల్తాపడిన ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటనకోదాడ మండల పరిధిలోని



నల్లబండ గూడెం జాతీయ రహదారిపై శనివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. కోదాడ రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాదుకు చెందిన సమీర్ ఫరిక్ (34) విజయవాడలో శుభకార్యానికి హాజరైనందుకు వెళ్తున్న క్రమంలో మార్గమధ్యలో కారు అదుపుతప్పి బోల్తాపడడంతో సమీర్ అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో పక్కన కూర్చున్న మెట్టు వీర రామకృష్ణారావు తీవ్ర గాయాలు కావడంతో విజయవాడలోనీ ఓ ప్రైవేట్ ఆస్పత్రి తరలించారు . మృతదేహాన్ని పంచనామా నిమిత్తం ప్రభుత్వ వైద్య శాలకు తరలించారు. మృతుడి బావ షా గౌరవ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు రూరల్ ఏఎస్ఐ ఆనంద్ నాయక్ తెలిపారు.

## అన్ని దానాల కన్నా గొప్పదానం రక్తదానం

కోదాడ టౌన్ జూన్ 9 (ప్రజాజ్యోతి)
కోదాడ, జూన్ 09:అన్ని దానాల కన్నా గొప్పదనం రక్తదానం,రక్తదానం చేయండి మరి ఒకరికి ప్రాణదాతలుగా నిలబడండి అని ఎంబిఎం ట్రస్టు సభ్యులు అన్నారు. ఆదివారం కోదాడ హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని అపోలో హాస్పిటల్ లో పది నెలల బాబు పూసపాటి విశ్వఉజ్వాల్ తండ్రి నరేష్ కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామం వారికి గుండె ఆపరేషన్ నిమిత్తం అత్యవసరంగా ఏ నెగిటివ్ బ్లడ్ అవసరం అని డాక్టర్ చెప్పడంతో తెలుసుకున్న ఎంబిఎం గ్రూప్ సభ్యులైన కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామానికి చెందిన జిల్లా నరేష్ వారికి బ్లడ్ ఇచ్చి ప్రాణదాతగా నిలిచారు. ఈ సందర్భంగా గ్రూపు సభ్యులు మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా ఇప్పటివరకు ఎంతోమందికి రక్తాన్ని అందించి ప్రాణదాతగా నిలుస్తున్నా మని తెలిపారు. రాబోయే రోజులలో ఈ ట్రస్టు ద్వారా ఎంతోమందికి రక్తం అందించడానికి సహకరిస్తున్న గ్రూపు సభ్యులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా నరేష్ ది ఏ నెగిటివ్ బ్లడ్ అయినప్పటికీ ఇప్పటివరకు ఎంబీఏం ట్రస్టు ద్వారా 03 సార్లు బ్లడ్ ఇవ్వడం జరిగిందని వారికి ఎంబిఎం ట్రస్టు సభ్యుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటివరకు ఈ ట్రస్ట్ కు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ట్రస్టు తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబు తండ్రి నరేష్,ఎంబిఎం ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ప్రజావాని ప్రారంభం

భువనగిరి,జూన్,9(ప్రజాజ్యోతి)
ప్రజావాణి కార్యక్రమం యధా విధిగా ప్రతి సోమవారం నిర్వహించడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే నేడొక ప్రకటనలో తెలిపారు.
ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుందని, రేపు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ యొక్క విజ్ఞప్తులు,ఫిర్యా దులను అందించ వచ్చునని ఆయన అట్టి ప్రకటనలో తెలిపారు

## 2003- 04 సంవత్సర పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కోటగిరి, జూన్ 9, ప్రజాజ్యోతి.** పోతంగల్ హైస్కూల్ లో 2003-04 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో ఉద్యోగ, వ్యాపార విద్య స్థిరపడ్డ వారందరూ చిన్న నాడు చదువుకున్న పోతంగల్ పాఠశాలకు చేరుకుని కబుర్లు చెప్పుకున్నారు. యోగక్షేమాలు గూర్చి తెలుసుకున్నారు. ఉత్సాహంగా.. ఉల్లాసంగా ఆడారు..పాడారు. ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో గురువులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రామోజీ రావుకు ఘన నివాళులు



**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 09 :** ఈనాడు సంస్థల అధినేత పాత్రికేయులకు ప్రాముఖ్యత ఇచ్చినటువంటి మహనీయుడు, అక్షర ఆయుధ పురుషుడు రామోజీరావు మరణించడం పాత్రికే లోకానికి తీరని చేదు అనుభవం అన్నారు. ఆదివారం రెంజల్ మండలంలోని సాటపూర్ చౌరస్తాలో రెంజల్ మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన స్థాపించిన సామ్రాజ్యం మరియు పాత్రికేయులకు చేసినటువంటి సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయ మిత్రులు నాగిరెడ్డి, నాగరాజు, శ్రీనివాస్, కిరణ్, గంగాధర్, జలీల్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆమ్దాపూర్‌లో తీవ్ర త్రాగునీటి ఎద్దడి

- తాగునీటి సమస్యలతో గ్రామస్తుల అవస్థలు - తాగునీటి సమస్యలు ఉండకూడదన్న ఎమ్మెల్యే
- ఆదేశాలు బేఖాతరు చేస్తున్న అధికారులు - కార్యదర్శికి మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదు



**బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 09 :-** బోధన్ మండలం ఆమ్దాపూర్ గ్రామంలో ఎండాకాలం వచ్చిందంటే త్రాగునీటి కటకట ఏర్పడుతుందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.గ్రామంలో ప్రస్తుతం మూడు వాటర్ ట్యాంక్ లు ఉన్నప్పటికీ గ్రామ ప్రజలకు తాగునీరు అందించే పరిస్థితి కనబడటం లేదని కాలనీ వాసులు. మొర పెట్టుకుంటున్నారు.గ్రామాల్లో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలన్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాలు జారీ చేసినప్పటికీ అధికారుల ప్రవర్తన మారడం లేదు.గ్రామంలో మొత్తం మూడు వాటర్ ట్యాంక్ లు గలవు.ప్రస్తుతం 20 %నా% వాటర్ ట్యాంక్ నింపుతున్నప్పటికి గ్రామస్థులకు త్రాగునీరు అందడం లేదంటున్నారు.120 %నా% వాటర్ ట్యాంక్ లోకి మిషన్ భగీరథ లైన్ ఏర్పాటు చేసినప్పటికీ తక్కువ ప్రెషర్ రావడంతో అట్టి ట్యాంక్ నిండక త్రాగు నీరు రావడం లేదని గ్రామ ప్రజలు అంటున్నారు.60 %నా% వాటర్ ట్యాంకర్ ను మాత్రం అసలుకే నింపడం లేదని తెలిపారు. నీటి సమస్య గురించి గ్రామ పంచాయతీ కార్యదర్శి కి ఎన్నిమార్లు చెప్పిన పెడచెవున పెడుతున్నాడని,ఫోన్ చేసినా లేపడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇకనైన సంబంధిత మండల అధికారులు స్పందించి గ్రామ ప్రజలకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని అంటున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం ప్రజావాణి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 9.** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 10వ తేదీ నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినా ఫిర్యాదు స్వీకరించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రస్తుతం పార్లమెంటు ఎన్నికల ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమం ఈనెల 10న సోమవారం నుండి తిరిగి యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు తమ ఫిర్యాదులను లేదా సమస్యలను నేరుగా ప్రజావాణిలో అందజేయవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు

## ఎమ్మెల్యే తోటా లక్ష్మీ కాంతారావుకు మంత్రి పదవి కేటాయించాలి

- డోంగ్లి మండల యువ నాయకులు



**జుక్కల్ ఆర్సి ప్రజా జ్యోతి జూన్9** ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావుకు మంత్రి పదవి కేటాయించాలని డొంగ్లీ మండల కాంగ్రెస్ నాయకులు విజ్ఞప్తి చేశారు ఆదివారం నియోజకవర్గంలో డోంగ్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యువ నాయకులు మాట్లాడుతూ జుక్కల్ అసెంబ్లీ సెగ్మెంట్ 1957 సంవత్సరంలో ఏర్పడింది. అప్పటినుండి ఇప్పటివరకు నియోజకవర్గానికి ఒక్కసారైనా మంత్రి పదవి దక్కలేదు. జుక్కల్ నియోజికవర్గం1978 సంవత్సరంలో ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గముగా కేటాయించారు. రిజర్వుడ్ అయినప్పటికీ ఒక్కసారి కూడా మంత్రి పదవి దక్కిన దాఖలాల్ లేవు. నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకంజలో ఉంది. కావున ఈసారైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ అధిష్టానం జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు మంచి విద్యావంతుడు, నియోజకవర్గానికి అభివృద్ధి చేయాలన్న పట్టుదల కలిగిన ఎమ్మెల్యే కావున మంత్రి పదవి ఇచ్చి నియోజకవర్గ అభివృద్ధి కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేయాలని జుక్కల్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆశిస్తున్నారు.ఈ కార్యక్రమంలో డోంగ్లి మండల యువ నాయకులు శ్రీకాంత్ పటేల్, హన్మంత్, వెంకటేశ్, బస్వరాజ్ మహేష్, మిరాజ్, సాయిలు, యాదవ్ రావ్,తదితరులు పాల్గొన్నారు.

### వీఆర్ఏ నుండి రెగ్యులర్ ఉద్యోగంగా మారినందుకు

## కోటగిరి ఉమ్మడి మండల పాత్రికేయులకు సన్మానం





**కోటగిరి, జూన్ 9, ప్రజా జ్యోతి.** కోటగిరి పోతంగల్ ఉమ్మడి మండలమైన వీఆర్ఏల నుండి ప్రమోషన్ పొంది రెగ్యులర్ ఉద్యోగాలుగా మారినందుకు కోటగిరి మండలంలోని ఎక్లాస్పూర్ గ్రామం వెళ్లే దారిలో సైదరాజుల దర్గా షరీఫ్ వద్ద ఆదివారం వీఆర్ఏలు అందరూ కలిసి శుభ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మేము విఆర్ఎల అధ్యక్షులు షఫీ మాట్లాడుతూ మేము వీఆర్ఏలుగా పని చేసినప్పుడు సుమారు రెండు నెలల రోజులు వీఆర్ఏలకు రెగ్యులర్ చేయాలని ఇంక్రిమెంట్లు ప్రమోషన్లు ఇవ్వాలని ధర్నాలు నిర్వహించిన వాటిని ప్రతి ఒక్క విలేకరు సహాయ సహకారాలు చేసి పత్రికల్లో ప్రచారం కావడంతో ఎన్నికల తర్వాత ఇప్పుడు మాకు రెగ్యులర్గా ఉద్యోగాలు రావడం పాత్రికేయుల ప్రమేయం ఎంతో ఉందని వారు అభిప్రాయపడ్డారు అందువల్ల ప్రభుత్వం స్పందించి మాకు వీఆర్ఏల నుండి ప్రమోషన్ రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించినందుకు వీఆర్ఏల తరఫున ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను ఈ సందర్భంగా ఉమ్మడి మండలంలో విలేకరులందరికీ వీఆర్ఏలు సమ్మె సమయంలో ప్రతి ఒక్క విలేకరి సహాయ సహకారాలు అందించినందుకు వారికి శాలువా, పూల మాలలతో సన్మానించి వెండి ఉంగరాన్ని బహుకరించారు ఈ కార్యక్రమంలో కోటగిరి ఉమ్మడి మండల వీఆర్ఏలు కోటగిరి ఉమ్మడి మండలాల విలేకరులు వడ్డే నర్సింలు, సుదీప్, పాకల గజేందర్, మోరే జీవన్ కుమార్, సమీర్, చిరుత దత్తు, కృష్ణ, సైదయ్య, బ్యాగరి రాములు, రాము, సాయిలు, అనిల్, పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు

# మూగజీవాలను తరలిస్తే కఠిన చర్యలు

- ఎస్సై రాజు



**నాగిరెడ్డిపేట్ జూన్ 09(ప్రజా జ్యోతి)** అనుమతి లేకుండా మూగజీవాలను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు' తీసుకుంటామని స్థానిక ఎస్సై రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామని గోవులను ఒకచోట నుండి మరొక చోటికి తరలించడానికి పశువైద్యాధికారి ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా వెంట ఉండాలన్నారు,మూగ జీవాలను తరలిస్తున్నట్లు తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలని, స్వయంగా వాహనాలను అడ్డుకొని గొడవలు సృష్టించడం సరికాదని తెలిపారు. గోవుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు ఎవరైనా అనుమతి లేకుండా గోవులను అక్రమంగా రవాణా చేస్తున్నట్లైతే స్థానిక పోలీస్ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన తెలిపారు.అలాగే మండల ప్రజలు బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.

# కామారెడ్డి అభివృద్ధికై కలిసి నడుద్దాం

- ట్యాక్సులు, పార్కింగ్, ఓపెన్ ప్లాట్ల విషయంలో కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంటాం
- రాష్ట్రంలో ఇతర పట్టణాలు మనల్ని ఆదర్శంగా తీసుకోవాలి
- అన్ని వర్గాల వ్యాపారస్తులు సహకరిస్తే అభివృద్ధి సాధ్యం అవుతుంది
- అవినీతి కారణంగానే కామారెడ్డి అభివృద్ధి కుంటుబడింది
- అభివృద్ధి విషయంలో సలహాలు, సూచనలు ఇవ్వండి ఆచరించి చూపిస్తా
- కామారెడ్డి శాసన సభ్యుడు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి





**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 9.** కామారెడ్డి పట్టణం సమూల అభివృద్ధి కోసమై పట్టణంలోని అన్ని రంగాల వ్యాపారస్తులతో రాజారెడ్డి గార్డెన్స్ లో కామారెడ్డి అభివృద్ధి శంఖారావం కార్యక్రమం శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి పట్టణంలోని అన్ని రకాల వ్యాపారస్తులు హాజరై తమ సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా కామారెడ్డి పట్టణ అభివృద్ధి విషయంలో తాను అనుకుంటున్న విషయాలను పవర్ పాంట్ ప్రజెంటేషన్ ద్వారా చూయించి అందరికీ అర్థం అయ్యేలా శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి వివరించడం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి అభివృద్ధికై కలిసి నడుద్దామని అన్నారు. అభివృద్ధి విషయంలో ట్యాక్సులు, పార్కింగ్, ఓపెన్ ప్లాట్ల కు సంబంధించి కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంటామని ప్రజలు సహకరించాలని అన్నారు. రాష్ట్రంలో ఇతర పట్టణాలు మనల్ని ఆదర్శంగా తీసుకోవాలనీ అన్నారు. అన్ని వర్గాల వ్యాపారస్తులు సహకరిస్తేనే అభివృద్ధి సాధ్యం అవుతుందనీ అన్నారు. అవినీతి కారణంగానే కామారెడ్డి అభివృద్ధి కుంటుబడిందనీ గుర్తు చేశారు. అభివృద్ధి విషయంలో సలహాలు, సూచనలు ఇవ్వండి ఆచరించి చూపిస్థానాన్ని అన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**నాగిరెడ్డిపేట్ జూన్ 09(ప్రజా జ్యోతి)** మండలంలోని తాండూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-05లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం బంజారాలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి పాఠశాలలో చదివిన నాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు.19 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు.అనంతరం తమకు పాఠాలు బోధించి, విద్య బుద్ధులు నేర్పిన గురువులను శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు.

### హున్సా ఆర్ఎంపీ డాక్టర్ మృతి

**బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 09 :-** సాలూర మండలం హున్సా గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ గణపతి(40) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు.గత కొన్ని



సంవత్సరాలుగా హున్సా గ్రామంలో పేద ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్నాడు. ఆయన మృతి పట్ల ఆదివారం బోధన్ ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వారు గ్రామానికి వెళ్లి పార్థివ దేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించి సంతాపం వ్యక్తం చేశారు. మృతుడికి ఒక పాప భార్య ఉన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు యాదాచారి, కారం స్వామి, సభ్యులు హన్మండ్లు, కిషన్, ఫయాజ్, శ్రీనివాస్, యాదవరావు, రియాజ్ తదితరులు ఉన్నారు.

### స్టార్టర్, మోటర్ కేబుల్ చోరీకి గురవుతున్న వైనం



**రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 09 :** రెంజల్ మండలంలోని కోనేపల్లి గ్రామపంచాయతీ రెంజల్ మండలంలోని కూనేపల్లి మరియు కిషన్ తాండ శివారులలో ఉన్నటువంటి బోరు మోటార్ల వద్ద స్టార్టర్లను మరియు కేబుల్ వైర్లను రోజురోజుకు చివరికి గురవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత 15 రోజుల నుండి రెంజల్ మండలంలోని దండిగుట్ట, కళ్యాపూర్, వీర్నగుట్ట, శివారులోని కూనేపల్లి, కిసంతాండ పరిసర ప్రాంతాలలో బోరు మూటల వద్ద ఉన్నటువంటి కేబులను, స్టార్టర్లను, ఫీజులను కూడా గుర్తుతెలియని దుండగులు దొంగలించడం జరుగుతుందని దీనిపై పోలీసులు ప్రత్యేకంగా నిఘ ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు. రైతుల కష్టాలను పట్టించుకోకుండా దొంగతనాలకు పాల్పడడం సరికాదని ఇప్పటికైనా పోలీసు యంత్రాంగం స్పందించి దొంగలను పట్టుకోవాలని రైతులు కోరుతున్నారు.

### ఘనంగా రుద్ర వెంచర్ అధినేత

## పళ్ళెం పాటి నవీన్ జన్మదిన వేడుకలు



**బోధన్,ప్రజాజ్యోతి,జూన్ 09 :-** బోధన్ మండలం భవాని పెట్ గ్రామవాసి,రుద్ర కన్స్ట్రక్షన్ అధినేత పళ్ళెం పాటి నవీన్ జన్మదిన వేడుకలు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాధర్,యువజన మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు యాగ్నేష్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ డీసీసీబీ డైరెక్టర్ పోశెట్టి, కొడాలి గోపి, శివరాం, ప్రసాద భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా మోడీ ప్రమాణ స్వీకార సంబరాలు



**సిరికొండ, జూన్ 9 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్** మూడవసారి భారతదేశ ప్రధానమంత్రిగా మోడీ ప్రమాణస్వీకారం చేయడంతో అన్ని గ్రామాలలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు బూత్ అధ్యక్షులు మండల అధ్యక్షులు తదితరులు ఘనంగా సంబరాలు నిర్వహించారు ముందుగా టపాసులు పేల్చి స్వీట్లు పంచుకున్నారు కార్యక్రమంలో మండల గ్రామ శక్తి బూత్ కేంద్రాల అధ్యక్షులు పాల్గొన్నారు.

### భారత దేశంలో నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని కావడం దేశానికి గర్వకారణం



**కోటగిరి , జూన్9, ప్రజా జ్యోతి.** పోతంగల్ మండలంలోని కల్లూరు గ్రామంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడి మూడో సారి ప్రధానిగా ప్రమాణ స్వీకారా%శీ% చేయడం జరిగింది ఈ సందర్భంగా కల్లూరు గ్రామం లో టపాసులు కాల్చి మరియు మిఠాయిలు పంచడం జరిగింది ఈ సందర్భంగా నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాన కావడం తమకు ఎంత గర్వకారణం అన్నారు దేశంలోనే ఇక కొత్త రూపురేఖలు తీర్చనున్న ప్రధానమంత్రి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు గ్రామస్తులు తెలిపారు ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి, మండల ఓబీసీ ఇంచార్జి, 28,29 బూత్ అధ్యక్షులు, డి మక్కయ్య, ఎం రాజు పటేల్, కిరణ్, గంగా దాస్, శ్రీనివాస్, విజేందర్ యాదవ్, గోపి, సోషల్ మీడియా గంగా దాస్, తదితరులు పాల్గొన్నారు

## మొక్కు చెల్లించుకున్న బిజెపి శ్రేణులు

### – కోడెకల్ నుండి ఏడుపాయలకు పాదయాత్ర

అందోల్, 09 (ప్రజాజ్యోతి): ఎన్డీఏ కూటమి నేతగా మోడీ ఎన్నికై ప్రదానమంత్రిగా ఆదివారం ప్రమాణ స్వీకారం జరుగుతున్న సందర్భంగా అందోల్ మండల బిజెపి శ్రేణులు కొడెకల్ నుండి ఆదివారం పాదయాత్రగా బయలుదేరి ఎడుపాయల చేరుకుని దుర్గామాత దర్శనం చేసుకొని మొక్కు



చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మోడీ 3.ఓ సోమవారం నుండి మొదలు కానుందని ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని మేము కొడెకల్ నుండి ఏడుపాయలకు పాదయాత్రగా వచ్చి అమ్మ వారికి ఎన్నికల సందర్భంగా మొక్కుకున్న మొక్కు ఈ రోజు చెల్లించున్నామని వెల్లడించారు. మోడీ మూడవ సారి ప్రధాని కావడం ద్వారా దేశం మరింత వేగంగా అభివృద్ధి జరుగుతుంది. గడిచిన పది సంవత్సరాల కాలంలో మోడీ నాయకత్వంలో దేశం 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ గల దేశంగా ఎదిగింది. ఈ టర్మ్ లో 3వ అతిపెద్ద ఆర్థికవ్యవస్థ గల దేశంగా మన దేశం అభివృద్ధి సాధిస్తుందని అనడంలో ఎలాంటి సందేహం లేదని, మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధిలో అగ్రభాగాన నిలుస్తుందని అన్నారు. మోడీని మరోమారు ప్రధానిగా ఎన్నుకున్న దేశ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కొడెకల్ నుండి ఏడుపాయలకు పాదయాత్రగా వెల్లి, అమ్మవారికి మొక్కు చెల్లించుకున్నవారిలో బిజెవైఎం మండల అద్యక్షులు సుభాష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు రమేష్, గ్రామాద్యక్షులు చంటి మహేష్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## బిజెపి శ్రేణుల సంబరాలు

కొల్చారం ప్రజాజ్యోతి : భారత దేశ ప్రధాని గా మూడవ సారి నరేంద్ర మోడీ ప్రమాణస్వీకారం చేశారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మండల కేంద్రం కొల్చారంలో ఆదివారం సాయంత్రం బిజెపి శ్రేణులు టపాసులు కాల్చి స్విట్లు పంచి ఘనంగా సంబరాలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఓ బి సి ఉపాధ్యక్షులు చింతల యాదగిరి , మండల



ప్రధాన కార్యదర్శి పాల్వంచ రాజేందర్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు దొంకేన మల్లేశం, బూత్ అధ్యక్షులు తమ్మలిసంతోష్, అనిల్, కృష్ణ గౌడ్, బిజెపి సీనియర్ నాయకుడు జూలకంటి సంగమేశ్వర్, నర్సాపూర్ సోషల్ మీడియా కో– కన్వీనరు దుర్గ ప్రసాద్ గౌడ్, బిజెపి నాయకులు భూమేష్, చంద్రశేఖర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పత్రిక రంగానికి ఆయన సేవలు చిరస్మరణీయం,,,,

శివ్వంపేట ప్రజాజ్యోతి: ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు పత్రిక రంగానికి,చిత్ర పరిశ్రమకు చేసిన సేవలు చిరస్మరణీయం పని మండల కాంగ్రెస్ నాయకులు సుదర్శన్ గౌడ్ అన్నారు,శివ్వంపేట మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ కార్యాలయంలో రామోజీరావు కి కాంగ్రెస్ నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు,ఈ కార్యక్రమంలో బాసంపల్లీ



శ్రీనివాస్ గౌడ్,కమలయ్యగారు సత్యనారాయణ,తిరుపతి రాథోడ్, తదితర కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

### – ప్రముఖ సంఘ సేవకులు గంగాధర్

శివ్వంపేట ప్రజాజ్యోతి: శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన దాసరి సంజీవులు కుమార్తె ఇంట్లో పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు



వేడి నూనె మీద చర్మం కాలిపోవడంతో హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు,సన్నిహితుల ద్వారా విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు గంగాధర్ వారి పరమర్శించి,ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందజేశారు,వారి వెంట కరుణాకర్ రెడ్డి,బుర్ర మురళి, శంకర్,పిల్లి మధు,సతీష్,కుమ్మరి నాగరాజు,దినేష్ రెడ్డి,పెద్దపులి మహేష్, ఉన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో గర్వంగా ఉంది

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి: సావర్కర్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో గర్వంగా ఉందన్నారు సభ్యులు రెండో వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ సావర్కర్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఏప్రిల్ 7వ తేదీ రోజున పాత బస్టాండ్ వద్ద ప్రయాణికుల దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశాము.




అన్నారు. చలివేంద్రము 64 రోజులు దిగ్విజయవంతంగా పూర్తి చేసుకుంది అన్నారు. ప్రతి సంవత్సరము అందరి సహకారంతో ఏర్పాటు చేస్తాము అన్నారు

## పారిశుద్ధ్యం అస్తవ్యస్తం..

- మురికి కాలువలు లేక పలు వార్డుల్లో ఇబ్బందులు..
- చిన్నపాటి వర్షానికే చిత్తడిగా మారిన కాలనీ..
- పట్టించుకోని అధికారులు.
- పత్తాలేని ప్రత్యేక అధికారులు..

రాయపోల్ జూన్ 9 (ప్రజా జ్యోతి).. మురికి కాలువలు లేకపోవడం.. చిన్నపాటి వర్షానికి కాలనీ చిత్తడిగా మారిపోవడం. ఇండ్లల్లోకి నీళ్లు రావడంతో పాటు ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. రాయపోల్ మండలంలోని అనాజిపూర్ గ్రామంలోని ఆరో వార్డులో మురికాలు నిర్మించకపోవడంతో వర్షాలు కురిస్తే కాలనీలో ఉంటున్న ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు. ప్రజాప్రతిని పట్టించుకోకపోవడంతో నెలకొందని కాలనీవాసులు వాపోతున్నారు. ప్రతిసారి ఎన్నికల్లో నాయకులు హామీ ఇస్తున్నప్పటికీ తమ సమస్యలు పరిష్కారం మూసుకోవడం లేదని కాలని వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి వర్షాలు పడితే కాలనీ మొత్తం జలమయంగా మారి ఇండ్ల లోకి నీరు వస్తుందని ఆందోళన చెందుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఆరవ వార్డులో నీరు చేరడంతో బయటకు వెళ్లాలంటే కాలనీవాసులు జేంకుతున్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో



కూడా తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని. అధికారులు పత్తా లేకుండా పోయారని. తమ కాలనీలో ఇబ్బంది ఉన్న పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. మురికి కాలువ నిర్మాణం చేపట్టకపోవడంతో ఈ పరిస్థితి నెలకొందని. గతంలో పలుమార్లు అధికారులు నాయకులకు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చూసి చూడనట్లు వవ్యహరిస్తున్నారని . నాయకులు కూడా పట్టించుకోక పోవడంతో తమ కష్టాలు ఎవరికి చెప్పుకోవాలనో అర్థం కావడం లేదని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు. అధికారులు స్పందించి తమ కాలనీలో తక్షణమే మురికి కాలువ నిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కరించాలని ఆరో వార్డు కాలనీవాసులు పేర్కొంటున్నారు

**గ్రామ ప్రజల అభిప్రాయం**

**రాజయ్య అనాజీపూర్**



రాయపోల్ మండలంలోని అనాజీపూర్ గ్రామంలో ఎస్సీ కాలనీలోని అనేక సమస్యలు ఉన్నాయని ఎన్నికల అప్పుడే మా దగ్గరకు వచ్చి ఓట్లు అడుగుతారు తప్ప ఎన్నికలు ముగిసిన తర్వాత ఏ నాయకుడు అధికారులు కాలనీలకు ఏ నాయకుడు ఏ ప్రజా ప్రతినిధులు అధికారులు ఎవరు కూడా కాలనీని వైపు చూడరు అని అన్నారు పలుమార్ల అధికారులకు ప్రజాప్రతినిధులకు సమస్యలు విన్నవించిన పరిష్కరించడం లేదు అని వెంటనే ప్రభుత్వం స్పందించి మా కాలనీలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఆయన అన్నారు



**రాజవ్వ అనాజిపూర్**



అనాజీపూర్ గ్రామంలో గత ఐదు సంవత్సరాల నుండి మా గ్రామంలో ఎలాంటి పనులు చేపట్టలేదని మురికి కాలువలు లేక ఆరో వార్డులో వర్షం పడితే రోడ్డు నడవడానికి కూడా వీలు లేకుండా పోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆరో వార్డులో మురికి కాలువ లేకపోవడంతో రోడ్డుపై నీరు నిలవడంతో దోమలు రోడ్డుపై నీళ్లు నిలవడంతో ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు గత ఐదు సంవత్సరాలు నుండి అధికారులు ప్రజాప్రతినిధులు ఎవరు ఆరో వార్డును పట్టించుకోకపోవడంతో రోడ్డుపై నడుస్తుంటే గుంతల మయంగా ఉండి నీరు ఏమవుతుందో తెలియని పరిస్థితి నెలకొంది అన్నారు.

## అసెంబ్లీలో రైతుల పక్షాన బిఆర్ఎస్ పోరాటం చేస్తుంది

### పంట పెట్టుబడి సాయం రైతులకు తక్షణం విడుదల చేయాలి

### వానాకాలం వచ్చినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదు

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి: సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కేనపల్లి గ్రామంలో ఆదివారం ఆయిల్ ఫామ్ మొట్ట



మొదటి క్రాఫ్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ జూన్ 2021 లో నంగునూరు మండలం రామచంద్రపురం గ్రామంలో ఈ పంటను మొదటి సారి వేయడం జరిగిందన్నారు. మూడేళ్ల క్రితం అయిల్ ఫామ్ సాగు ప్రారంభించమన్నారు.ఆదర్శ రైతు నాగేదర్ . మొదటి మొక్క నాతో నాటించారు. అని ఇప్పుడు పంట కోత నా చేతుల మీదుగా చేస్తున్నాను. నా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు ఆయిల్ ఫామ్ పంట అంటే చాల మంది రైతుల్లో అనుమానాలు ఉండేవన్నారు. ఆయిల్ ఫామ్ సాగు వల్ల ఖమ్మం ,ఏపీలోని పలు ప్రాంతాల్లో రైతులు ఎన్నో లాభాలు పొందుతున్నారు.అన్నారు రాష్ట్రంలో కూడా రైతులు లాభం పొందాలని ఇక్కడ ప్రారంభం చేశామన్నారు . ఆయిల్ ఫామ్ ప్రకృతి ప్రసాదించిన వరం. రైతులు ఎదగడానికి దోహదపడుతుంది.అన్నారు చాలా సులువైన పంట. అని స్థిరమైన ఆదాయం. ఏడాది అంతా లాభం ఇస్తుందన్నారు.ఎకరాకు లక్షా 20 వేల ఆదాయం వరకు ఉ ంటుందన్నారు. రైతులకు లాభం చేయాలని మాజీ సిఎం కెసిఆర్ రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు కోసం ప్రోత్సాహం అందించారు.అన్నారు ఆయిల్ ఫెడ్ ద్వారా నేరుగా ఖాతాల్లో నగదు జమ అవుతుంది.అన్నారు 300 కోట్లతో 120 టన్నుల క్రషింగ్ సామర్థ్యంతో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు జరుగుతున్నది.అన్నారు దేశంలోనే అతిపెద్ద ఫ్యాక్టరీ రావడం సంతోషంగా ఉందన్నారు.ఫ్యాక్టరీ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి, ఏప్రిల్ 25 నాటికి ప్రారంభమవుతుందన్నారు.సిద్దిపేట జిల్లా నుండి కాకుండా, జనగాం, మహబూబాబాద్, గద్వాల్, నారాయణపేట, భువనగిరి ఆయిల్ ఫామ్ పంటలకు కేంద్రంగా ఉంటుందన్నారు. ఆయిల్ ఫామ్ నర్సరీలు పెట్టి, మొక్కలు అందిస్తున్నామన్నారు. ఆయిల్ ఫామ్ సాగులో సిద్దిపేట ఆదర్శంగా నిలిచింది.అని కోనసీమ గా ఈ ప్రాంతం మారుతుంది. అన్నారు.ఆయిల్ ఫామ్ కు సిద్దిపేట హబ్ అవుతుంది. అన్నారు.కొత్తగా వచ్చిన ప్రభుత్వం కూడా ఆయిల్ ఫామ్ పంటను ప్రోత్సహించాలి. అన్నారు ఎంతో కష్టపడి కాళేశ్వరం ద్వారా నీళు



్ళ తెచ్చాం, కరెంటు ఇచ్చామన్నారు . రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పామ్ ఆయిల్ రైతులను చిన్న చూపు చూస్తుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నపుడు మెయింటనెన్స్ కోసం ఏడాదికి 4200 ఇచ్చేది. కాంగ్రెస్ ప్రభుత్వం అవి చెల్లించడం లేదన్నారు.బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో వాన చినుకు పడితే రైతు బంధు పైసలు పడేవి.అన్నారు షరతులు లేకుండా ఎకరాకు రూ. 7500 ఇవ్వాలని అన్నారు.ఎరువులు కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి అన్నారు. ఎన్నికలకు ముందు అన్ని పంటలకు 500 బోనస్ అని, ఇప్పుడు సన్న వడ్లకే బోనస్ ఇస్తమంటున్నారు. అన్నారు.అసెంబ్లీ సమావేశాల్లో అన్ని రకాల పంటలకు బోనస్ ఇవ్వాలని బి ఆర్ ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాటం చేస్తుందన్నారు.బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎడ్ల సోమిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ రాగుల సారయ్య, కొమురవెల్లి ఆలయ మాజీ చైర్మన్ దువ్వల మల్లయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అనగోని లింగం గౌడ్, ఎంపీటీసీ బెదురు తిరుపతి , బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

రాయపోల్, జూన్ 09: దౌల్తాబాద్ మండలంలోని తిర్మాలాపూర్ గ్రామంలో శనివారం మృతి చెందిన ఉమ్మడి మండల బీఆర్ఎస్ సీనియర్ యకులు మాజీ సర్పంచ్ సర్వుగారి యాదవరెడ్డి తల్లి రాజవ్వ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఆదివారం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్రెడ్డి పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన గత కొన్ని రోజుల క్రితం బీఆర్ఎస్ కార్యకర్త యాకటి కిష్టయ్య మృతి చెందిన విషయం తెలుసుకొని ఆ కటుంబ సభ్యులను పరామర్శించి వోదార్చారు అలాగే తిర్మాలాపూర్ గ్రామానికి చెందిన షటిల్ అడుతూ హఠాన్మరణం చెందిన పడాల శ్రావణ్ కుమార్ మృతి చెందిన విషయం తెలుసుకొని బాధిత కుటుంబ సభ్యులను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్రెడ్డి దౌల్తాబాద్ మండల పార్టీ అధ్యక్షులు రహిమోద్దిన్, నియోజకక వర్గ సమన్వయ కర్త రణం శ్రీనివాస్ గౌడ్ తో కలిసి బాధిత కుటబాలను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్రెడ్డి మాట్లాడుతూ పేదలకు తాను ఎల్లాప్పుడు అండగా ఉ ంటామన్నారు. తనకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంట ఉన్నారు పేదల కోసం సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తామన్నారు. ఆయన వెంట దౌల్తాబాద్ మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు బండారు దేవేందర్, తిరుమలాపూర్ గ్రామ మాజీ తాజా సర్పంచ్ భాగ్య ఎల్లం ,మండల సీనియర్ బీఆర్ఎస్ నాయకుల తాజా మాజీ సర్పంచ్ దార సత్యనారాయణ, పి ఏ సి ఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, నాగరాజు, స్టీవార్రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు రమేష్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు వెంకటయ్య గడ్డమిది. సత్తయ్య, నిరుడి సత్తయ్య, వెంకటయ్య, బోట్క సత్తయ్య, రాజు ,స్వామి రాజు, స్వామి ,సత్తయ్య, రమేష్ ,నర్సింలు ,రాజనర్సు, కన్నా రెడ్డి గ్రామ బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.





## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

### – 32 సంవత్సరాల తర్వాత అపూర్వ సమ్మేళనం

రాయపోల్, జూన్ 09: దౌల్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ లలో చదువుకున్న 1992 బ్యాచి విద్యార్థులు 32 సంవత్సరాల తర్వాత ఆదివారం దౌల్తాబాద్ లో పూర్వ



విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. చిన్నప్పుడు చదువుకున్న జ్ఞాపకాలను వారు గుర్తు చేసుకున్నారు. తమ చుదువుకున్న పాఠశాలలో అప్పటి ఉపాధ్యాయులను గౌరవిస్తూ వారిని సన్మానించారు. 32 సంవత్సరంలో చదువుకున్న ద్యార్థులు ప్రస్తుతం వారు ఎక్కడనో స్థిరపడిన అదివారం అందరు ఓకే చోట సమావేశం ఏర్పాటు చేసుకోని పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉ పాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అప్పటి ఉపాధ్యాయులు లింగారెడ్డి, చారి. నర్సింలు, రాజురెడ్డి, రామ్మూర్తి, రాంరెడ్డి, రంగరాజేశం, పూర్వ విద్యార్థులు గంప రబీ, జక్కుల చంద్రం, సిద్దిరాములు, ఆనంద్, కృష్ణ, శంబుప్రసాద్, వేణు, నర్రా నర్సింలుతో పాటు పుటి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## సబ్బుబిళ్ళ మీద రామోజీరావు చిత్రం వేసిన రామకోటి రామరాజు

### అక్షర యోధునికి ఘననివాళి అర్పించిన రామకోటి సంస్థ




రాయపోల్ జూన్ 9 ప్రజా జ్యోతి

అక్షర యోధుడు రామోజీరావు చిత్రాన్ని సబ్బుబిళ్ళ మీద అద్భుతంగా చిత్రించి ఘన నివాళులు అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు . ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రింది స్థాయి నుండి ఉ న్నత శిఖరాలకు ఎదిగి, అక్షరాన్ని ఆయుధంగా మలిచి, సమాజ శ్రేయస్సుకు నిరంతరం పరితపించిన మహా వ్యక్తి రామోజీరావు అన్నారు. ప్రజల పక్షాన నిలిచి సేవే లక్ష్యంగా ఆపన్న హస్తం కోసం ఎదురుచూసిన వారికి అండగా నిలిచాడన్నాడు. ప్రతి రంగంలో తనదైన ముద్ర వేసిన గొప్పవ్యక్తి రామోజీరావు అన్నారు.

## దేవా అధ్యక్షునిగా బొజ్జరాజు ఎన్నిక

ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక : సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దుద్దెడ గ్రామ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (దేవా) ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా బొజ్జ రాజు, ప్రధాన కార్యదర్శి మోయిన్



పాషా, క్యాషియర్ గా కోణం చంద్రంలు గౌరవాధ్యక్షులుగా గున్నాల శ్రీనివాస్ గౌడ్, బాకీ ప్రభాకర్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ ఉ ద్యోగుల అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్రం మల్లేశం, బొజ్జ నాగభూషణం, చిలుముల శ్రీనివాస్, తాళ్ల రాజేంద్రప్రసాద్, నర్ర సంతోష్, నరసింహ చారి, చింతకింది రఘు నందన్, పొన్నం శ్రీనివాస్, మోహినోద్దీన్, బింగి భాస్కర్, గుర్రాల భారతి, వడ్లకొండ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుకు ఓ విద్యార్థిని మృతి

తాండూర్ జూన్ 9 ప్రజా జ్యోతి :




పాము కాటుకు గురై ఓ విద్యార్థిని మృతి చెందిన ఘటన ఆదివారం రోజు చోటు చేసుకుంది. కరణ్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాల తాండూర్ మండలం ఓగిపూర్ గ్రామ శివారులో గల ఓ నాపరాతి గనిలో పని చేస్తున్న కార్మికుడు ఎడెల్లి రవి కూతురు పూజ (16) సంవత్సరాల విద్యార్థిని ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో పాము కాటుకు గురై మృతి చెందినట్లు ఎస్సై వివరించారు.

శనివారం రాత్రి 9 గంటల సమయంలో కుటుంబ సభ్యులలో భార్య, కూతురు పూజతో కలిసి నిద్రించారు. అర్ధరాత్రి వేళ పూజ అరవడంతో తండ్రి రవి కుటుంబ సభ్యులు ఏం జరిగిందని పూజ వైపు చూడగా అప్పటికే పూజ అనే బాలికను కాటువేసి అటుగా వెళుతున్న పామును గమనించినట్లు చెప్పారు. దీంతో అప్రమత్తమైన కుటుంబ సభ్యులు తాండూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందిన అనంతరం మెరుగైన చికిత్స కోసం కర్ణాటక రాష్ట్రం బీదర్ కు తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ తన కూతురు మృతి చెందిందని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. తన కూతురు పూజ మరణం పై ఎలాంటి అనుమానం లేదని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన జీవన్గి గ్రామస్తులు

బషీరాబాద్ జూన్ 09 ప్రజాజోతి

బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామ స్తులు తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డని ఆదివారం రోజు హైదరాబాద్ లో వారి నివాసం నందు



మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది,జీవన్గి గ్రామనికి సంబంధించి 162 సర్వేనెంబర్, జీవన్గి టు కరణ్ కోట్ అప్రోచ్ రోడ్డు, పాలు అభివృద్ది విషయాలపై ఎమ్మెల్యే కు తెలియజేయడం జరిగింది. వెంటనే బషీరాబాద్ తాసిల్దార్ గారికి ఫోన్ ద్వారా 162 సర్వేనెంబర్ గురించి మాట్లాడి వారికి పాసుబుక్కులు వచ్చేటట్లు చేయాలని చెప్పడం జరిగింది, జీవన్గి టు కరణ్ కోట్ రోడ్డుకు భూమి కోల్పోయినటువంటి రైతులకు చెక్కులు వెంటనే అందేటట్లు చేస్తామని చెప్పారు, గ్రామ అభివృద్ధికై ఇంకేమైనా సమస్యలు ఉంటే వేంటనే సమస్య పరిష్కారం చేద్దామని గ్రామ స్తులకు తెలపారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు కే. వెంకట్ రెడ్డి, పి. శ్రీనివాస్ రెడ్డి, పి. రాములు,ఏ,కురుపతి, ఖాజా మియా, మోసిన్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ వన్ అభ్యర్థి మృతి..

బొమ్రస్పెట్ జూన్09(ప్రజా జ్యోతి)

బొంబస్పెట్ మండలం బొట్లవని తండా గ్రామపంచాయతీ పరిధిలోని దేవులనాయక్ తండా కు చెందిన బి.ఆర్. ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ వి. నెహ్రూ నాయక్ భార్యయైన సుమిత్ర ప్రస్తుతం యాలల్ మండలంలోని అచ్చుతపూర్ పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వర్తిస్తున్నారు. అయితే గ్రూప్ 1 పరీక్ష రాయడం కోసం వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఎగ్జామ్ సెంటర్ కు వెళ్లి తిరిగి వస్తుండగా ధరూర్ మండలం లోని దొర్నల్ వద్ద ద్విచక్ర వాహనంపై వస్తుండగా వర్షం కురవడంతో గొడుగు సరిచేసే క్రమంలో బైక్ పై నుండి క్రింద పడ్డారు. ప్రమాద స్థలం లో మృతి చెందారు.పోస్టుమార్టం నిమిత్తం తాండూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## గొడుగు చేసిన ఘోరం..!

**- రోడ్డు ప్రమాదంలో పంచాయతీ కార్యదర్శి మృతి.**
**- గ్రూపు-1 ప్రిలిమ్స్ పరీక్ష రాసి తిరిగి వెళుతుండగా ఘటన,**

ధారూర్ జూన్ 09(ప్రజా జ్యోతి)

గొడుగు చేసిన ఘోరనికి ఓ మహిళ పంచాయతీ కార్యదర్శి ప్రాణాన్ని బలి తీసుకుంది.టీఎస్34డి8796 రెడ్ కలర్ గ్లామర్ బైకుపై నుంచి కిందపడిన



రోడ్డు ప్రమాదంలో ఆమె కన్నుమూసింది. ఆదివారం నిర్వహించిన గ్రూపు-1 ప్రిలిమ్స్ పరీక్ష రాసి తిరిగి వెళుతుండగా ఈ ఘోరం జరిగింది.మండలంలో పరిధిలోని గట్టేపల్లి చౌరస్తా వద్ద చోటు చేసుకుంది.ఈ సంఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.బొంరాస్ పేట్ మండలం దేవులానాయక్ తాండా,బొట్లవోని తాండాకు చెందిన సుమిత్రబాయి(29)తో నెహ్రు నాయక్ లు దంపతులు.సుమిత్రాబాయ్ యాలాల మండలం అచ్చుతాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తున్నారు.అయితే గ్రూపు-1 పరీక్ష రాసేందుకు సిద్దమయ్యింది.ఆదివారం వికారాబాద్‌లోని అనంత పద్మనాభ కాలేజీలో కేటాయించిన కేంద్రానికి తాండూర్ నుంచి భర్తతో కలిసి బయల్దేరింది.పరీక్ష ముగిసిన తరువాత వారు బైకుపై ఇంటికి బయల్దేరారు.మార్గమధ్యలో వర్షంతో పాటు గాలి వీయడంతో వెనుకాల ఉన్న సుమిత్రాబాయి తనవద్ద ఉన్న గొడుగును తీసే ప్రయత్నం చేసింది.మండలలో గట్టెపల్లి గేట్ వద్ద వస్తుండగా గాలి బలంగా వీయడంతో గొడుగుతో పాటు సుమిత్రాబాయి బైకుపై నుంచి కిందపడిపోయింది.ఈ క్రమంలో ఆమె తలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల సహాయంతో ఆమెను తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.జిల్లా ఆసుపత్రిలో ఆమె చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బందువులు తెలిపారు.

# సాగుకు సమయం ఆయే సబ్సిడీకి కరువాయే

-జోరుగా కురుస్తున్న వర్షాలు వ్యవసాయ కార్యాలయంలో విత్తనాల కొరత.
-ఆకలికి అందని అన్నం ఎందుకు అవసరానికి అందని విత్తనాలు ఎందుకు...?
-నేటికీ అందుబాటులో లేని జనుము కందులు మొక్కజొన్న విత్తనాలు.

నవాబుపేట్ జూన్ 9 (ప్రజా జ్యోతి) నవాబుపేట్ మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయంలో జనుము సబ్సిడీ విత్తనాలు ఇంకా అందుబాటులో లేవని ఆయా గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జనుము విత్తనాల కోసం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎన్నిసార్లు అడిగినా ఇప్పటివరకు ఎలాంటి స్కీములు కానీ సబ్సిడీలు కానీ అందుబాటులో లేవని అంటున్నారని తెలిపారు. జనము విత్తనాల కోసం వెళితే ఎప్పుడు వస్తాయో మాకే తెలియదని సమాధానం ఇస్తున్నారని తెలిపారు. ఒకపక్క వర్షాలు కురుస్తూ విత్తనాలు పంట పొలాలలో విత్తే సమయం ఇది ఈ సమయంలోనే రైతులకు సబ్సిడీ విత్తనాలు కానీ వ్యవసాయ పొలానికి సంబంధించిన విత్తనాలు వ్యవసాయ కార్యాలయంలో లేకపోవడం విడ్డూరంటున్నారు. అవసరానికి విత్తనాలు లేకపోయితే విత్తనాలు విత్తుకునె సమయం అయిపోయిన తర్వాత వస్తే మాకేం ప్రయోజనం అని రైతులు ప్రశ్నిస్తున్నారు...? ఆకలికి అందని అన్నం అవసరానికి అందని విత్తనాలు దీనివల్ల ఎవరికీ ప్రయోజనం లేదు దయచేసి అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు ఆవేదనతో తెలిపారు. ఇటీవల జోరుగా కురుస్తున్న వర్షాలకు పంట పొలాలను సాగు చేసుకోవడానికి సమయం వచ్చిన మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో విత్తనాలు లేకపోవడం ఇంత కరువు ఎందుకో తెలియదు అని అంటున్నారు. రైతు రాజ్యమని దేశానికి అన్నం పెట్టే రైతే ఈరోజు విత్తనాలు సబ్సిడీలు లేక తలడిల్లుతుంటే కావలసిన సహాయానికి సబ్సిడీలు అందించవలసిన అధికారులు నిర్లక్ష్యం వహించడం



పట్ల రైతులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి నవాబుపేట్ మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయంలో సకాలములో విత్తనాలు సబ్సిడీ విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ కంచుకోటను బద్దలు కొట్టిన బీజేపి

- ధారూర్ మండలం నుండి 628 ఓట్లతో మెజారిటీ సాధించాం,
- మండల ప్రజల ఆదరణకు ప్రత్యేకమైన ధన్యవాదాలు,
- మండల అభివృద్ధిలో అనుక్షణం ముందుంటాం,
- వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు,

ధారూర్ జూన్ 09(ప్రజా జ్యోతి)

గెలుపు స్ఫూర్తితో చేవెళ్ల ఎంపీ గౌరవ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి



సహకారంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీపీ, జడ్పిటిసి,పిఎసిఎస్ చైర్మన్ లు, సర్పంచులు,ఎంపీటీసీల స్థానాలన్నిటినీ కైవసం చేసుకుంటామని వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు అన్నారు,ఆదివారం నాడు మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....దశాబ్దాలుగా అనేక సమస్యలను ఎదుర్కొంటూ పార్టీ అధికారంలో లేకున్నా బిజెపి జెండా మోసిన సీనియర్ నాయకుల కల ఈనాటికి సహకారమైందని వారితో మమేకమై వారి సలహాలు సూచనలతో పార్టీని పటిష్ట పరుస్తూ ప్రతి ఎన్నికల్లో మా సత్తా చాటుతూ... మరెన్నో విజయాలు సాధిస్తామన్నారు.భారత ప్రధాని 3.0 శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశ శాంతి భద్రతలు వర్ధిల్లుతూ అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు సాగుతామని రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు.తెలంగాణ రాష్ట్రం నుండి కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న కిషన్ రెడ్డి బండి సంజయ్ గారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ.మండలం నుండి మెజార్టీ సాధించినందుకు స్వీట్లు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పండు గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజు నాయక్,మండల అధ్యక్షుడు రమేష్,వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్అంజయ్య,మండల ఇన్చార్జి వివేకానంద రెడ్డి,అధికార ప్రతినిధి రాజేందర్ గౌడ్,సీనియర్ నాయకులు వెంకటయ్య,సర్పంచులు బాబయ్య,యాదగిరి,పరమేష్, హరిదాసు పల్లి పిఎస్ వైస్ చైర్మన్ వెంకటయ్య,యువ నాయకులు కృష్ణ,సాయి గౌడ్, మహేష్, రాఘవేందర్ గౌడ్,శివ,తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

- విహెచ్పిఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ
- మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం
- పాల్గొన్న వీహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య
- ఈనెల 22న కడ్తాల్ లో విహెచ్పిఎస్ జిల్లా సదస్సు

యాచారం, జూన్ 09 (ప్రజాజ్యోతి):

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని విహెచ్పిఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. సుజాత మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో సమయానికి పింఛన్లు అందజేస్తారని ఎన్నికలయ్యాక మాత్రం నెలలో మొదటి పది రోజులయ్యాక కూడా పింఛన్లు అందజేయడంలో జాప్యం ఎందుకు జరుగుతుందో స్పష్టం చేయాలన్నారు. వికలాంగుల, వృద్ధుల, వితంతువుల ఇలా అన్ని పెన్షన్లు పెంచుతామని చెప్పి 6 నెలలు అవుతున్నా ప్రభుత్వం ఇప్పటికీ నోరు మెదపకపోవడం ఏమిటని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో వికలాంగులకు ఉచిత ప్రయాణ వెసులు బాటు కల్పించాలన్నారు. సమస్యల పరిష్కారానికి ఈ నెల 22న కడ్తాల్ లో జరగనున్న విహెచ్పిఎస్ జిల్లా సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



కార్యక్రమంలో విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య, ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి మూలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## యోగ శిక్షణ క్యాంప్‌లో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు బహుమ తుల ప్రధానం

మౌలాలి, జూన్ 9, (ప్రజాజ్యోతి):

పతాంజలి యోగ సమితి, భారత్ స్వాభి మాన్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో మౌలాలి డివిజన్ పరిధిలోని ఎం జె కాలనీ లో వేసవి



సెలవు ల్లో యోగ శిక్షణ క్యాంపు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న పిల్లలు వివిధ సాంస్కృతిక కార్యక్రమా లను ప్రదర్శించారు.ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ఎంజెకాలనీ నివాసి, బిజె పి నాయకులు కొల్లా ప్రసా ద్ చౌదరి, కొల్లా శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారి తండ్రి స్వర్గీయ కొల్లా వెంకట రత్నం స్మారక ట్రోఫీలు, అభినందన పత్రం అంద జేశారు. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా హాజ రైన స్థానిక కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ చేతుల మీదుగా విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అనంత రం కార్పొరేటర్ మాట్లాడుతూ...హిందువులు ఐకమత్యంగా ఉండాల న్నారు. దీని కోసం తన వంతు కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు. ఇంకా ఎంతకాలం అక్బర్, బాబర్, ఔరంగా, జైపూర్ గురించి మాట్లాడుకుం టా రని ఆమె ప్రశ్నించారు.

భారత దేశం కోసం పోరా డిన వీర సావర్కర్ భగత్ సింగ్ సుభాష్ చంద్రబోస్, స్వామి వివేకానంద, చత్ర పతి శివాజీ, రాణి రుద్రమ దేవి గురించి,వారి వీరోచి త పోరాటగాధలను నేటి యువతకి తెలియజేయా ల్సిన బాధ్యత తల్లిదండ్రు లపై ఎంతైనా ఉందన్నా రు. గౌరవ అతిథి, పతాం జలి యోగా సమితి తెలం గాణ రాష్ట్ర



ప్రధాన కార్య దర్శి నందనం కృపాకర్ మాట్లాడుతూ..మన హిందువుల్లో ఐకమత్యం లోపం వల్లే ఇతర మత స్థులు,హిందువులపై దాడులు చేస్తున్నారన్నా రు. మనమందరం ఐకమ త్యంగా ఉండాల్సిన అవ సరం ఎంతో ఉందన్నారు. మౌలాలి డివిజన్ లోని అన్ని కాలనీలలో ఇలాంటి కేంద్రాలు ఏర్పాటు చేసి, హిందువుల ఐక మత్యా న్ని పెంపొందించాలని పిలుపు ఇచ్చారు. హైదరా బాద్ లో 150 డివిజన్ లో ఉన్నాయని, వాటి అన్నిం టిలో ఎంజె కాలనీ లాగా ఐకమత్య వేదికలు ఏర్పా టు చేయాలని, ఆర్ ఎస్ ఎస్ శాఖలు నడపాలని సూచించారు. ఈ కార్య క్రమంలో బీజేపీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు అని పెద్ది సాయిబాబు, యోగా గురువు దేవేందర్, ఎం జె కాలనీ సెక్రెటరీ సింగ్,ఆర్ ఎస్ఎస్ నాయకులు వేణు,శాంతారావు, సాయి బాబు, నాయుడు, సత్య వతి, కోటేశ్వరి, బబితా దూబే, క్రిష్ణవేణి, శోభ , ప్రవీణ, లలిత, వాణి, నట రాజ్, పద్మజా కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేకు అస్వస్థత

తాండూర్ జూన్ 9 ప్రజా జ్యోతి:

తాండూర్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి స్వల్ప అస్వస్థతకు గురైనట్లు పార్టీ వర్గాల ద్వారా వెల్లడించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే



రోహిత్ రెడ్డి మాట్లాడుతూ తనకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో హైదరాబాద్ లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నానని త్వరలోనే కోలుకొని తాండూర్ కు వస్తానని చెప్పారు. కార్యకర్తలు ఎవరు కూడా అధైర్య పడవద్దన్నారు . మీ అందరి అభిమానం ఆశీర్వాదాలతో అంతా భాగానే ఉందని త్వరగా కోలుకొని తాండూర్ కు వచ్చి మీ అందరికీ కలుస్తానని చెప్పారు.

## గాడిలోపడి ఆవు మృతి

కేశంపేట జూన్ 9 ప్రజా జ్యోతి కేశంపేట మండల పరిధిలోని ఏ క్లాస్ ఖాన్ పేట గ్రామానికి చెందిన వడ్ల నారాయణ చారి ఆవు శనివారం తన పాడి పశువును వ్యవసాయ పొలంలో కట్టివేసి ఇంటికి వచ్చాడు ఆదివారం ఉదయం పాలు పితకడానికి వెళ్లిన నారాయణ చారి పాడి పశువు గాడిలో పడి చనిపోయినట్లు గమనించి నిర్ఘత పోయాడు పాడి పశువుపై జీవనాధారం సాగిస్తున్న నారాయణ చారి కన్నీరు మున్నీరయ్యారు పాడి పశువు ధర దాదాపుగా 80000 ఉంటుందని అన్నారు ఈ పాడి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు



## 'డ్రీమ్ సిరీస్ లిమిటెడ్ ఎడిషన్' ప్రవేశపెట్టిన మారుతి

హైదరాబాద్, జూన్ 09 (ప్రజా జ్యోతి) :

అధునాతన సాంకేతికతలను విస్తృత శ్రేణి వినియోగదారులకు మరింత అందుబాటులోకి తీసుకురావడానికి మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్(ఎంఎస్ఐఎల్) మూడు పాపులర్ మోడళ్ల కోసం ప్రత్యేకంగా 'డ్రీమ్ సిరీస్ లిమిటెడ్ ఎడిషన్'ను ప్రవేశపెట్టినట్లు




ఎంఎస్ఐఎల్ మార్కెటింగ్ అండ్ సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ ఆదివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆల్టో కే-10, ఎస్-ప్రెస్సో, సెలెరియో, వ్యాగన్-ఆర్, స్విఫ్ట్, డిజైర్, బాలెనో, ఎఫ్ఆర్ఎన్ఎక్స్, ఇగ్నిస్ వంటి ఎంపిక చేసిన మోడళ్ల ఏజీఎస్ వేరియంట్ల ధరలను తగ్గిస్తున్నట్లు తెలిపారు. ఈ డ్రీమ్ సిరీస్ ఎడిషన్ జూన్ నెలలో మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు.

## ప్రేమ వివాహం చేసుకున్న జంట ఆత్మహత్య

ఏడాది క్రితమే వివాహం
పెద్దల జోక్యంతో దంపతుల ఆత్మహత్య
నాగర్ కర్నూలు జిల్లాలో సంచలనం

అచ్చంపేట జూన్ 9 ప్రజా జ్యోతి

నాగర్ కర్నూల్ జిల్లాలోని బల్మూరు మండలం జినుకుంటా గ్రామంలో ఏడాది క్రితం ఇద్దరు ప్రేమికులు ప్రేమించుకుని పెళ్లి చేసుకున్న రు పెద్దలు నిరాకరించడం మనస్పర్థలు రావడంతో శనివారం రాత్రి తమ వ్యవసాయ పొలంలో ఇద్దరు దంపతులు



చుట్టు కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు ఏడాదికతో వివాహం చేసుకున్న సమయంలో యువతి మైనర్ కావడంతో యువకుడు జైలు పాలయ్యాడు మళ్లీ ఈ మధ్యనే జైలుకు వెళ్లిన యువకుడు గ్రామానికి వచ్చి మళ్లీ ప్రేమ వివాహం చేసుకున్నారు పెద్దలు నిరాకరించడంతో ఆత్మహత్యకు పాల్పడ్డారు సంఘటన సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి జినుకుంట గ్రామానికి చెందిన యువకుడు మహేష్ యువతి భానుమతి ప్రేమ వివాహం చేసుకున్నప్పటికీ మహేష్ యువకుడు జైలుకెళ్లి తిరిగి ఈ మధ్యనే గ్రామానికి వచ్చిన సందర్భంలో భానుమతి మహేష్ ఇద్దరు మళ్లీ ప్రేమవానికి ఇష్టపడి ఇద్దరు ప్రేమ జంట ఒకటి అయింది ఈ విషయంలో పెద్దలు నిరాకరించడంతో శనివారం రాత్రి వారికి సంబంధించిన వ్యవసాయ పొలంలో మహేష్ భానుమతి ఇద్దరు ఒకే సమయంలో చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య కు పాల్పడ్డారు ఈ సంఘటన నాగర్ కర్నూల్ జిల్లాలో సంచలనం రేపిది ఈ సంఘటనపై బల్మూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని అచ్చంపేట సీఐ రవీందర్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నారు

# మంత్రి పొన్నంపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు

- నీ హయాంలో జోరుగా అక్రమ ఇసుక రవాణా
- ఇసుక ట్రాక్టర్ ఓనర్ల దగ్గర కమిషన్ తీసుకున్నది ఎమ్మెల్యే
- హై కోర్టు నిన్నే ఎమ్మెల్యేగా తొలగిస్తుంది
- నియోజకవర్గంలోని భూ కబ్జాలపై చర్చకు సిద్ధమా
- మంత్రి పొన్నం పై చేసిన వ్యాఖ్యలకు ప్రజలు నవ్వుకుంటున్నారు
- రాజకీయ పరమైన దూషణలు చేయి
- ఎమ్మెల్యేని ఎవరికన్నా చూపించండి రా నాయన
- టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి



**జమ్మికుంట, జూన్ 9 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి తెలంగాణ ఉద్యమకారుడు పొన్నం ప్రభాకర్ పై హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన అవినీతి ఆరోపణల టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి మండిపడ్డారు.. మంగళవారం జమ్మికుంట పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నువ్వు ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు ఎన్ని అక్రమాలకు తెరలేపావో, నీ అనుచరులు ఎవరెవరు భూకబ్జాలు చేశారో, జమ్మికుంట, వీణవంక సహకార సంఘాలలో చేసిన మోసాలను రోజుకొకటి బయట పెడతామని అన్నారు..హుజురాబాద్ నియోజకవర్గం లోని వావిలాల వీణవంక మండలాలలో ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ఓనర్ల దగ్గర కమిషన్లు తీసుకొని 3000 ఉన్న ఇసుకని 6000గా పెంచడంలో నీపాత్ర లేదా ఎమ్మెల్యే ని ప్రశ్నించారు.. రామగుండం నుండి ఫ్లై యాష్ లోడుతో వెళ్తున్న లారీలను నడిరోడ్డుపై ఆపి కోట్లాది రూపాయల కుంభకోణం ప్రజలకు చూపిస్తా నంటూ మీడియాను అక్కడకు రప్పించుకొని కౌశిక్ రెడ్డి చేసిన చేష్టలను చూసి జనం నవ్వు కుంటున్నారని ఆయన అన్నారు. ఒక లారీ డ్రైవర్ తన లారీలో ఫ్లై యాష్ ను తీసుకువెళ్తే దానికి ఆర్టిఏ లేదా ఆర్టీవో అధికారులు శాఖపరమైన చర్యలు తీసుకుంటారని దానికి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఏం సంబంధం ఇప్పటికే అర్థం కాక ప్రజలు తలలు పట్టు కుంటున్నారని ఆయన అన్నారు... అంతేకాక ఒక ఆటోలో కూర్చునేమందికంటే ఒక ఇద్దరిని ఆటోడ్రైవర్ ఎక్కువ కూర్చోబెట్టుకుని డబ్బులు సంపాదిస్తే అందులో సగం మంత్రికి చెందుతాయ ఆటో డ్రైవర్ ఇస్తాడా, అలాగే లారీలో 2 రెండు టన్నుల బూడిద తో ఓవర్ లోడ్ లో వెళితే ఆ మొత్తం డ్రైవర్ కి చెందుతుందా మంత్రికి చెందుతుందా అని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని ప్రశ్నించారు..గత ప్రభుత్వ హయాంలో హుజూరాబాద్ నియోజకవర్గం లో పేద ప్రజలకు చెందాల్సిన కోట్లాది రూపాయల బియ్యాన్ని కొంతమంది వ్యాపారులు ప్రభుత్వానికి ఇవ్వకుండా తమ మిల్లుల వద్ద నిలువలు ఉంచుకొని అక్రమంగా అమ్ముకొని ప్రభుత్వాన్ని మోసం చేస్తే స్పందించని ఎమ్మెల్యే బూడిద అమ్ముకొని కోట్లు గడి స్తున్నాడని ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇవ్వడం ఒక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి మాత్రమే చెల్లిందని ఆయన ఎద్దేవా చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే ఎమ్మెల్సీ గా ఉన్న సమయంలో నియోజకవర్గ పరిధిలోని మానేరు పరివాహక ప్రాంతం నుండి వేలాది టన్నుల ఇసుకను రోజుకు వందలాది ట్రిప్పులు చొప్పున అక్రమంగా రవాణా జరిగితే ఒక్కనాడు కూడా స్పందించని ఎమ్మెల్యే నేడు హుజురాబాద్ ప్రజలపై తనకు ప్రేమ ఉన్నదని వారి కోసమే నేను పని చేస్తున్నాను అని ఒక కొత్త నాటకానికి తెర లేపాడని కృష్ణారెడ్డి అన్నారు. అభివృద్ధిని గాలికి వదిలేసి ప్రజాపాలనను పట్టించుకోకుండా నియోజకవర్గంలోని రెండు మేజర్ మున్సిపాలిటీలలో ఉన్న సమస్యల గురించి స్పందించకుండా సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారాలను చేపిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే చేస్తున్నారని ఆయన అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ని బర్తరఫ్ చేయడం కాదు జూన్ 20 తర్వాత రాష్ట్ర హైకోర్టు ఎమ్మెల్యే పదవి నుండి కౌశిక్ రెడ్డిని బర్తరఫ్ చేస్తుందని అన్నారు..తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు పార్లమెంటులో ఆంధ్ర పాలకుల చేతుల్లో గాయాలపాలైన పొన్నం ప్రభాకర్ ను విమర్శించే స్థాయి కౌశిక్ రెడ్డికి లేదని ఆయనను విమర్శించే ముందు నిన్ను నీవు విమర్శించు కో అని ఆయన అన్నారు. ఇకనుండి నియోజకవర్గంలో మీ అనుచరులు చేసిన భూకబ్జాలు సెటిల్మెంట్లు అన్నీ కూడా ఒక్కొక్కటి బయట పెడుతూ నీ నిజస్వరూపాన్ని ప్రజలకు తెలిసేలా కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ప్రతిక్షణం కార్యాచరణ రూపొందించుకొని ప్రజా క్షేత్రంలోకి మీ అక్రమాలను తీసుకు వెళ్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి రమేష్, ఇంగిలే రామారావు, యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ సజ్జద్, మద్దమల్ల రవి, మానుపాటి సూర్య, గడ్డం దీక్షిత్, జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీపతి నరేష్ గౌడ్, కుతాడి రాజయ్య, పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## పద్మశాలి నూతన కమిటీ నియామకం



**మల్లాపూర్ జూన్09,ప్రజాజ్యోతి:** మల్లాపూర్ మండల కేంద్రంలో ఆదివారం శ్రీ శివ భక్త మార్కండేయ పద్మశాలి సేవా సంఘ భవనంలో సంఘ సభ్యుల సమావేశం నిర్వహించి సభ్యుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా నూతన అధ్యక్షులు కార్యవర్గన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా రుద్ర రమేష్,ఉపాధ్యక్షుడుగా సంబారి ప్రశాంత్, కోశాధికారిగా రుద్ర రాజ్ కుమార్,దేవాలయ కమిటీ సభ్యులు గా తోట రవి ని పద్మశాలి సంఘ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రుద్ర రమేష్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని రాబోవు రోజుల్లో సంఘ సభ్యులను ఏకతటిగా నడుపిస్తూ పద్మశాలి కులాన్ని బలోపేతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సంబారి శంకర్,మాజీ అధ్యక్షుడు రుద్ర లక్ష్మీరాజం,దేవాలయ కమిటీమాజీ సభ్యులు గుజ్జేటి నర్సయ్య,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మండేశ్వర స్వామి పట్నాల్లో భాగంగా పోచమ్మ తల్లి మొక్కులు చెల్లించిన నల్ల మనోహర్ రెడ్డి

**సుల్తానాబాద్ జూన్ 9 (ప్రజా జ్యోతి)** జూలపల్లి మండలం పెద్దాపురం గ్రామం లో నిర్వహించిన రజక కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ మండేశ్వర స్వామి పట్నాల్లో భాగంగా ఆదివారం గ్రామ పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు బి ఆర్ఎస్ నాయకులు నల్ల మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ మండేశ్వర స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని వారు వేడుకున్నట్లు తెలియజేశారు అనంతరం నల్ల మనోహర్ రెడ్డిని రజక సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు



## బీడీ టేకేదార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**మల్లాపూర్ జూన్09ప్రజాజ్యోతి:** మల్లాపూర్ మండల కేంద్రంలోని స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం మల్లాపూర్ ఎస్ జే%డ%ఎస్ పి ఫ్యామిలీ ట్రస్ట్ బీడీ టేకేదార్ల సమావేశంలో బీడీ టేకేదార్ల అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు గా మిట్టపెల్లి దివాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు గా సిరిపురపు భూమేశ్వర్,ఉపాధ్యక్షుడుగా జిందం సత్యనారాయణ,కోశాధికారిగా సిరిపురపు ఆనంద్, ప్రధాన కార్యదర్సులుగా సిరిపురపు రాజేష్ కుమార్,ఎలిశెట్టి లింగేశ్వర్, ప్రచార కార్యదర్శి గా సంకె వివేక్ లను ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ బీడీ టేకేదార్లకు ఎల్లప్పుడూ అందుబాటులో వుంటూ,సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా అని తెలిపారు. ఈ సమావేశం లో వివిధ గ్రామ టేకేదార్లు పాల్గొన్నారు.

## జీలకుంట ఫోటోగ్రాఫర్‌కు రాష్ట్ర ప్రభుత్వ పురస్కారం





**సుల్తానాబాద్ జూన్ 9 (ప్రజా జ్యోతి)** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం జిలకుంట గ్రామానికి చెందిన గ్రామీణ యువ ఫోటోగ్రాఫర్ ఇరుకుల్ల వీరేశం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతిష్టాత్మకమైన అవార్డు సాధించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాదాపూర్ లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీ నిర్వహించిన అఖిల భారత చిత్రకళా పోటీలో ఇరుకుల్ల వీరేశం తీసిన ఛాయాచిత్రం తృతీయ బహుమతిని గెలుచుకుంది. 2018లో ప్రారంభమైన ఆల్ ఇండియా ఆర్ట్ కాంపిటీషన్ అండ్ ఎగ్జిబిషన్ దేశంలోని సమకాలీన కళా పద్ధతులను అనుసంధానించడానికి ఈ సంస్థ ప్రతి ఏటా చిత్ర కళాకారులను గుర్తించి సన్మానిస్తోంది. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన 5వ ఎడిషన్ పోటీలో వీరేశం ఈ బహుమతి గెలుపొందారు. దేశవ్యాప్తంగా వివిధ నగరాల నుంచి 600 మంది చిత్రకారులు తాము గీసిన చిత్రాలను ఈ పోటీలకు పంపించగా యువ చిత్రకారుడు వీరేశం తీసిన ఫోటోకు తృతీయ స్థానం దక్కింది. శనివారం హైదరాబాదు లోని మాదాపూర్ లో అంగరంగ వైభవంగా నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా వీరేశం 20 వేల రూపాయల నగదు తో పాటు ప్రశంసా పత్రాన్ని అందు కున్నారు. ఈ సందర్భంగా బహుమతి విజేత వీరేశం మాట్లాడుతూ.... రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తాము తీసిన ఛాయాచిత్రానికి తృతీయ బహుమతి రావడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యువకళాకారులను ప్రోత్సహించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలన్నారు. ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ కె. లక్ష్మి ఐఏఎస్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా నిర్వహించిన ఈ పోటీలో పాల్గొన్న కళాకారులు రూపొందించిన 162 ఉత్తమ చిత్రాలను మాదాపూర్ లోని ఆర్ట్ గ్యాలరీలో ప్రదర్శన కొరకు ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రథమ బహుమతి సాధించిన కర్ణాటక కు చెందిన చంద్రకాంత్ పాటిల్ దేశంలోని వివిధ చిత్రకారులతోపాటు హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ అధ్యక్షులు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గిరిజన గురుకులంలో ఐదో తరగతికి దరఖాస్తులు

- జాతీయ క్రీడాకారులు అంబాల ప్రభాకర్



**జమ్మికుంట, జూన్9( ప్రజా జ్యోతి):** తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలలో కానీ ప్రభుత్వ అనుమతి పొందిన ఇతర పాఠశాలలో 4వ తరగతి పూర్తి చేసుకుని ఐదవ తరగతి ప్రవేశం కోసం 2024 -25 విద్యా సంవత్సరానికి అర్హులైన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని జాతీయ క్రీడాకారులు అంబాల ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థలో చదువుతో పాటు 5వ తరగతి నుండే విద్యార్థులకు క్రీడా రంగాలలో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో విజేతలుగా తయారు చేయడానికి అనుభవం కల్గిన వ్యాయమా ఉపాధ్యాయులచే ప్రత్యేకమైన శిక్షణ తరగతులు ఉంటాయని తెలిపారు. తెలంగాణ గిరిజన సంక్షేమ విద్యాలయం స్పోర్ట్స్ స్కూల్ లో అడ్మిషన్ పొందిన విద్యార్థుల తల్లిదండ్రులకు ఎలాంటి భారం పడకుండా ఒక్కొక్క విద్యార్థిపైన ఒక లక్ష యాభై వేల రూపాయలు తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేస్తుందని తెలుపారు. అదే విధంగా విద్యార్థుల నైపుణ్యతకు అనుగుణంగా స్పోర్ట్స్ , గేమ్స్ శిక్షణ ఇస్తారని గుర్తు చేశారు. అర్హులైన విద్యార్థులందరు సంబంధిత వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో జులై 1 లోపు దరఖాస్తులు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**జమ్మికుంట, జూన్9( ప్రజా జ్యోతి):** జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివిన 1999-2000 పూర్వ విద్యార్థులు 25 వసంతాల వేడుక ఘనంగా జరుపుకున్నారు...ఈ సందర్భంగా చదువు నేర్పిన గురువులకు సాదరంగా స్వాగతం పలికి పుష్ప గుచ్చాలు అందించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రధానోపాధ్యాయురాలు హేమలత, పూర్వ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పినటువంటి ఉపాధ్యాయులు అల్లం మల్లికార్జునరావు, కాశీ విశ్వనాథ్, రవీందర్, శ్రీనివాస్ హాజరయ్యారు..ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు చిన్నప్పటి జ్ఞాపకాలను తరగతి గదిలో గడిపిన అనుభవాలను, క్రీడా మైదానంలో జరిగినటువంటి సన్ని వేశాలను, వారి ఆనందాలను మధురస్మృతులను గుర్తు చేసుకున్నారు.. ప్రస్తుతం వారు చేస్తున్న వివిధ వృత్తులు,ఉద్యోగాలు, బిజినెస్ ల వివరాలు వారి కుటుంబ నేపథ్యం ఒకరికి ఒకరు తెలుపుతున్నారు..పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఆనాడు గురువులు పట్ల క్రమశిక్షణ విధేయతతో ఉండేవారమని గురువులు నేర్పిన బాటలోనే నడుచుకొని ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఎంతో మంది ఉన్నత స్థాయిలో ఉన్నామని, సమాజంలో నిరుపేద విద్యార్థులకు సహాయం చేసే స్థాయిలో ఉన్నామని అన్నారు..అనంతరం గురువులకు శాలువులతో సన్మానం చేసి మెమొంటోస్ అందించారు.. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రీధర్, కిరణ్ ,మోకిడి దామోదర్, శ్రీనివాస్, అరుణ, సుకన్య,తో పాటు 50 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.....

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం..!

- మంత్రి పొన్నం పై అనుచిత వ్యాఖ్యలను నిరసన





**జమ్మికుంట, జూన్9( ప్రజా జ్యోతి) :**తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ పై హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి శనివారం చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరశిస్తూ ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మరోసారి కాంగ్రెస్ పార్టీకి జోలికి వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ ని విమర్శించిన తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, అవగాహన లేకుండా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ప్రజలకు తప్పుడు సంకేతాలు పంపిస్తున్నారని వారు మండిపడ్డారు...ఎమ్మెల్యేగా గెలిపిస్తే హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి చేస్తానని చెప్పి అభివృద్ధిని గాలికి వదిలేసి పని పాట లేకుండా ఇష్టం వచ్చినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులపై అవాకులు చవాకులు పేలుతున్నాడని వారు అన్నారు. చెల్పూర్ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు నెరెళ్ల మహేందర్ గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిచినప్పటినుండి అభివృద్ధి విషయాలని మరిచిపోయి అనవసరపు విషయాల్లో జోక్యం చేసుకొని రాజకీయం చేయడం కౌశిక్ రెడ్డికి తగదని వారు తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు పార్లమెంటులో తన గళాన్ని వినిపించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ను విమర్శించే స్థాయి హక్కు తెలంగాణ ద్రోహి కౌశిక్ రెడ్డి లేదని వారు సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారాలను తన అనుచరుల చేత పోస్టులు పెట్టిస్తూ ఎమ్మెల్యే పైశాచిక ఆనందం పొందుతున్నాడని అన్నారు... ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే పరిస్థితి వేరే విధంగా ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లూరి కిరణ్ కుమార్ సొల్లు బాబు, కొలిపాక శంకర్, సందమల్ల బాబు, నేరేళ్ళ మహేందర్ గౌడ్, పానుగంటి కిరణ్ రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి మిడిదొడ్డి రాజు, ప్రతాప నాగరాజు, బండారి సదానందం, లంకదాసరి లావణ్య, యేముల పుష్పలత, జుపాక మల్లీశ్వరి, ఆలేటి సుశీల, కుర్ర శ్రీనివాస్, మిడిదొడ్డి అమర్, ఎర్ర కుమార్, యం డి చాంద్ పాషా సమ్మెట సంపత్ పుల్ల రాధ ఉడుత ప్రణయ్ కొమటి శ్రీనివాస్ గంటా కిరణ్ రెడ్డి తొగరు భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య



**జమ్మికుంట, జూన్9( ప్రజా జ్యోతి):** రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై చేసిన అవినీతి ఆరోపణలను నిరసిస్తూ జమ్మికుంట పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను జమ్మికుంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో దగ్ధం చేశారు..ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి ఎన్నికలలో తప్పుడు మాటలు చెప్పి కుటుంబ సభ్యులతో చచ్చిపోతామని చెప్పి ఓట్లు దండుకొని శాసనసభ్యునిగా ఎన్నికైన తర్వాత ఎమ్మెల్యే గా చేయవలసిన కర్తవ్యాన్ని మర్చి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు సంబంధం లేని విషయం పైన అనుచిత వాక్యాలు ఉపసంహరించుకొవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో హుజురాబాద్ నియోజకవర్గం లో పాడి కౌశిక్ రెడ్డి నీ తిరగని య్యమని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాయిని రవి, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సజ్జు ,మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాచపల్లి రమేష్, 11వ వార్డు కౌన్సిలర్ బిట్ల మోహన్, తోట స్వప్న , పొన్నగంటి రవి, బుర్ర కుమార్ గౌడ్, దొగ్గల భాస్కర్, మేక మల్ల అశోక్, కోడిగుడి మొగులయ్య, దేవేంద్ర చారి, ఏ బూసి ఓదెలు, చాంద్ పాషా, రాజ కొమురయ్య, పొన్నగంటి కుమార్, పొన్నగంటి విష్ణువర్ధన్, సతీష్, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శ రైతు మృతి పార్టీకి తీరని లోటు

కునుసోత్ లక్క మరణించడం బాధాకరం

ఎమ్మెల్యే కూనంనేని

ప్రజాజ్యోతి జూన్9, కొత్తగూడెం

ఆదర్శ రైతు లక్కా మరణం పార్టీ కి తీరని లోటని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనిసాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండలం చుంచుపల్లి తండాకు



చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు ఆదర్శ రైతు కునుసోత్ లక్క పార్థివ దేహానికి ఆదివారం కూనంనేని నివాళులర్పించి కుటుంబ కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు . .కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ గతంలో సిపిఐ పార్టీకి లక్క చేసిన సేవలను కొనియాడారు ఇలాంటి మంచి నాయకుడినీ కోల్పోయినందుకు బాధగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వాసిరెడ్డి మురళి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి తవ్వకాలు అరికట్టాలి : సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ

దుమ్ముగూడెం,జూన్ 09, ప్రజాజ్యోతి

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ దుమ్ముగూడెం మండల కమిటీ సమావేశం అధివారం నిర్వహించారు.ఈ సమావేశం లో పోల్గొన్న నాయకులు సాయన్న





మాట్లాడుతు..మండల పరిధిలో లక్ష్మీ నగరం నడిబొడ్డున గిరిజన చట్టాలకు విరుద్ధంగా భారీ కట్టడాలను అనుమతులు ఇచ్చిన వారిపై ప్రభుత్వం చర్య తీసుకోవాలి. డబ్బులు ఉన్నవారికి చట్టాలు చుట్టాలు అవుతున్నాయని, రాత్రిపూట దొంగతనంగా మట్టి తోలకాలు జరుగుతుంటే అధికారులు చోద్యం చూస్తున్నారని పట్టించుకోవడం లేదని సిపిఐ ఎంఎల్ మాసులైన దుమ్ముగూడెం మండల కార్యదర్శి సాయన్న అన్నారు.

ఈ మట్టి దోపిడీ శుక్రవారం రాత్రి దొంగతనంగా తోలుతుంటే రెవెన్యూ అధికారి గిర్ధవార్ ఆదినారాయణ కి పెట్టాము. ఇంకా జరుగుతుందని, కావాలనే ప్లాను ప్రకారం శనివారం రెండో శనివారం సెలవు ఆదివారం సెలవు కాబట్టి అధికారుల కనుసన్నల్లోనే ఈ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని, ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన చట్టాలని కాపాడాల్సిన వారే పట్టించుకోవడంలేదని, ఇంటి దొంగను ఎవరు పట్టుకోలేరు అన్నట్టు మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి.

వెంటనే గిరిజన చట్టాలను పక్కదారి మళ్లిస్తున్న అధికారులపై చర్య తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ మాసులైన దుమ్ముగూడెం మండల కార్యదర్శి సాయన్న అన్నారు .వెంటనే మట్టి తవ్వకాలు ఆపి సంబంధిత వాహనాలపై, మట్టి తోలకాలు చేసిన యజమాని పై చర్య తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ దుమ్ముగూడెం మండల కమిటీ డిమాండ్ చేసింది.

## ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష..

జిల్లా కలెక్టర్ ప్రియాంక అల.

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూన్ 09, ప్రజాజ్యోతి :

ఆదివారం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా



గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్ల నడుమ నిర్వహించామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించామని ఆమె తెలిపారు. జిల్లాలోమొత్తం 8875 మందికి గాను 21 పరీక్ష కేంద్రాల్లో 6649 మంది పరీక్షకు హాజరైనారు. 2222 మంది అభ్యర్థులు గైహాజరైనరని హాజరు శాతం 74.95% గా నమోదు అయినదని కలెక్టర్ తెలిపారు.

## ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

కొత్తగూడెం, జూన్ 9, ప్రజాజ్యోతి :

10వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, సమస్యలపై ఫిర్యాదులు అందచేయు ప్రజలు ఉదయం 9.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమానికి విచ్చేసి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా దరఖాస్తులు అందచేయాలని కలెక్టర్ సూచించారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కారేపల్లి, జూన్ 9, ప్రజా జ్యోతి: సింగరేణి మండల కేంద్రం కరేపల్లిలో గల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2003-04 విద్యాసంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వవిద్యార్థుల సమ్మేళం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా నాటి గురువులు భీమవరపు శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థుల చదువుల్లో గురువులతో పాటు తల్లిదండ్రులది కీలకపాత్రన్నారు. తల్లిదండ్రుల సహకారంతోనే గురువులు తమ శిష్యులకు నాణ్యమైన విద్యాబోధనను అందించగలరన్నారు. నాటి విద్యార్థులు సుమారు రెండు దశాబ్దాల తర్వాత తాము చదువుకున్న ప్రదేశంలో ఒకే వేదికపై చేరుకొని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకోవటం అభినందనీయమన్నారు. అనంతరం పూర్వవిద్యార్థులు తమ గురువులను సన్మానించారు. ఈకార్యక్రమంలో రామయ్య ఝూన్సీ, భారతిఝూన్సీ, బ్రహ్మారెడ్డి, విజయ కుమార్, శ్రీలత, ఉమ, విజయకుమారి, పద్మావతి, వీరభద్రం, మురళి, ప్రసాద్, రాజు, నూర్జహాన్, సంపత్, సత్యం, స్వాతి, హేమ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి త్యాగానికైనా సిద్ధం

నియోజకవర్గంలో సిపిఐని తిరుగులేని శక్తిగా నిలుపుతా

పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి ప్రజలకోసం పనిచేయండి

కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం, జూన్ 9, ప్రజాజ్యోతి

ప్రజాసమస్యలపరిష్కారం కొరకు ఎలాంటి త్యాగాలకైనా సిద్ధం గా ఉండాలని సిపిఐ రాష్ట్రకార్యదర్శి కొత్తగూడెం ఏమెల్యే కునంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని సిపిఐ జిల్లా కార్యాలయం లో ఆదివారం కూనంనేని సాంబశివరావు సమక్షంలో 19,12 వార్డు మున్సిపల్ కౌన్సిలర్లు విజయలక్ష్మి, బండి నరసింహారావు తోపాటు మరో వంద కుటుంబాలు సీపీఐలో చేరారు. వీరికి కూనంనేని ఎర్రకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు సిపిఐ పార్టీ అండదండగా ఉండి వారి సమస్యలను తీర్చడంలో ముందుంటుందని, సిపిఐ అనునిత్యం ప్రజల పక్షాన నిలబడుతుందని హామీచ్చారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐ మొదటి నుండి కార్మిక, కర్షక వర్గాల సమస్యలు తీర్చడంలో ముందుంటుందని ఆయన అన్నారు. పదవులకోసం కాకుండా ప్రజలకోసం పనిచేసి ప్రజా నాయకుడిగా గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. నియోజకవర్గంలో సీపీఐని తిరుగులేని శక్తిగా నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం శాసనసభ్యులు కూనమనేని మున్సిపల్ కౌన్సిలర్లు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాస్, దుర్గారాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, వంగా వెంకట్, మునిగడప వెంకటేశ్వర్లు, గెద్దాడు నగేష్,



భూక్య శ్రీనివాస్, ఫేహీం, వార్డు కౌన్సిలర్లు యూసుఫ్, మాచర్ల శ్రీనివాస్, యూసుఫ్, విజయ్, దుర్గ, నాయకులు లగడపాటి రమేష్, రమణమూర్తి, కిష్టఫర్, నేరెళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

- ఈ ప్రాంత ప్రజలకి ఉచిత వైద్య సేవలు అందించడం దైవ కార్యక్రమంగా అనిపించింది.

- ఎంతో సంతోషంగా ఉన్నది.. డాక్టర్ పవన్ రెడ్డి - డాక్టర్ గీతా పావని

దుమ్ముగూడెం , జూన్ 09, ప్రజాజ్యోతి

లక్ష్మీనగరం స్టేట్ బ్యాంక్ పక్కన ఉన్నటువంటి కిడ్స్ స్కూల్ నందు భద్రాచలం సూర్య హాస్పిటల్ వారు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య





శిబిరాన్ని దుమ్ముగూడెం జడ్పిటిసి ఎంపీపీ తెల్లం సీతమ్మ,రేసు లక్ష్మి ,భద్రాచలం పట్టణ ప్రముఖులు ప్రముఖ సంఘ సేవకులు లయన్ గాదె మాధవరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.

జడ్పిటిసి ఎంపీపీ మాట్లాడుతూ దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో ఉచితంగా క్యాంప్ ఏర్పాటు చెయ్యడం సంతోషకరమని మునుముందు మరెన్నో ఈ ప్రాంతంలో ఉచిత క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు మరెన్నో సేవలు చేయాలని కొనియాడారు. భద్రాచలం సంఘ సేవకులు లయన్ గాదె మాధవ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ పవన్ రెడ్డి, ఎండి జనరల్ మెడిసిన్ షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ గా ఏజెన్సీ ప్రాంతంలో సేవలందిస్తున్నారని అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొట్టమొదటిగా డాక్టర్ గీత పావని నెఫ్రాలజిస్ట్ కిడ్నీ వ్యాధి నిపుణులు మరియు ఎండి పీడియాట్రిక్ గా సేవలందిస్తున్నారని, గతంలో కిడ్నీకి సంబంధించిన ప్రాబ్లంస్ వస్తే ఖమ్మం హైదరాబాద్ నగరాలకు వెళ్లే వాళ్ళమని ఇప్పుడు మన భద్రాచలంలో అందుబాటులో ఉండడం నియోజవర్గ ప్రజలకి వైద్యం అందుబాటులో ఎప్పుడు ఉంటుందని తెలిపారు.

డాక్టర్స్ పవన్ రెడ్డి, గీతా పావని మాట్లాడుతూ భవిష్యత్తులో మరెన్నో భద్రాచలం నియోజకవర్గం వ్యాప్తంగా మరెన్నో ఉచిత క్యాంపులు ఏర్పాటు చేస్తామని ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తామని మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ప్రజలకు తెలిపారు ఈ రోజున సుమారుగా 215 మందికి ఉచిత వైద్య సేవలు అందించి వారందరికీ ఉచిత మందులని సరఫరా చేశారు వచ్చినటువంటి ప్రజలు మాట్లాడుతూ ఇటువంటి ఉచిత క్యాంపులు నిర్వహించిన డాక్టర్లకి దేవుడు ఎల్లవేళలా వారిని చల్లగా చూడాలని ప్రజల కోరారు వైద్యంతో పాటు ఇలాగా మందులు పంపిణీ చేయడం మా అదృష్టం అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెద్దలు గాదె మాధవరెడ్డి ,జయచంద్రా రెడ్డి , వెంకటరమణారెడ్డి ,అన్నె సత్యాలు ,.లంక అబ్బులు,కనుబుద్ధి దేవా .గుడ్ల రాంబాబు , కణితి రాముడు,తెల్లం హరికృష్ణ ప్రసాద్ , ఖాదర్ బాబా ట్రావెల్స్ జక్కం ప్రసాద్ ,ఎస్ ఆర్ ఎల్ ట్రావెల్స్ సుమేర్ మోతుకూరి శ్రీకాంత్, దామెర్ల శ్రీను, సూర్య హాస్పిటల్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరధ పైపులు పగిలి వృధాగా పోతున్న నీరు

నాణ్యత లేని పైపులతో మిషన్ భగీరధ కు తూట్లు

గుక్కెడ నీటి కోసం అల్లాడుతున్న జనం

పట్టించుకోని అధికారులు

బోనకల్, జూన్ 09, ప్రజా జ్యోతి: గుత్తేదారు డ్రైనేజీ కాలువ నిర్మాణం లో కల్వర్ట్ క్రింద పైపులు పగిలి నీరు వృధాగా పోవటం ప్రజలకు శాపంగా మారింది,నాణ్యత లేని పైపులతో తరచూ పైపులు పగిలిపోవటం వలన నీటి కష్టాలు తప్పటం లేదు గుక్కెడ నీటి కోసం జనాలు అల్లాడుతున్నారు.మిషన్ భగీరథ పైప్లైన్ లకు లీకేజీలు ఏర్పడి రోజుల తరబడి త్రాగునీరు రాకున్నా అధికారులు పట్టి పట్టినట్లు వ్యవహరిస్తున్నారు.మండలం లోని కలకోట ఎస్సి కాలనీ లో తెలుగు బాప్టిస్ట్ చర్చి దగ్గర డ్రైనేజీ కాలువ గుత్తేదారు నిర్లక్ష్యం వలన డ్రైనేజీ కాలువ నిర్మాణం సమయంలో పైపులు ప్రొక్లైన్ పగులగొట్టగా రిపేర్ చేయకుండా కాలువ వదిలి వేయటం వలన కొన్నాళ్ళుగా నీరు వృధాగా పోతుంది నీటి వృధా ద్వారా ప్రజలకు నీరు సరిగా రావట్లేదని స్థానికులు మండిపడుతున్నారు,



అసలే వేసవికాలం కావడంతో ఓ పక్క విపరీతమైన ఎండలు మరోపక్క త్రాగునీటి కటకలతో ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడితే తమ కష్టాలు తీరిపోతాయి అనుకున్న ప్రజల ఆశలు అడియాసలు అవుతున్నాయని ఇంకో వైపు గ్రామాలల్లో కరెంట్ సరఫరాలో అంతరాలు ఏర్పడటం వల్ల ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారని గ్రామ పంచాయితీల్లో ఎల్ టి లైన్ ల క్రింద చెట్లు తొలగించక పోవటం వల్ల విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ప్రత్యేక అధికారుల పాలన నేతిబీరకాయలో నెయ్యి లా ఉందని చాలామంది సెక్రటరీ లు స్థానికంగా నివశించక పోవడం వల్ల గ్రామాల్లో సమస్యలు పేరుకుపోతున్నాయని పలువురు విమర్శిస్తున్నారు,మండలం లోని పలు గ్రామాలకు మిషన్ భగీరథ పైపులు లీకేజీ కారణంగా తరచుగా మంచి నీరు రావటం లేదన్న విషయం పాఠకులకు విదితమే దీనికి సంబంధించి పలుచోట్లా పైపులు పగిలి పోవటం,లీకేజీల్ని ఎల్ అండ్ టి కంపెనీ సాంకేతిక సిబ్బంది ఎప్పటి కప్పుడు మరమ్మతులు చేస్తున్నారు, అయినప్పటికీ నాణ్యతలేని నీటి పైపులు వాడటం వల్లే పదేపదే లీకేజీలు పలుచోట్ల జరుగుతున్నాయని పలువురు బాహాటంగా విమర్శిస్తున్నారు.అధికారులు స్పందించి పగిలిన పైపులను మరమ్మత్ చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

## రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు 25 మంది ఎంపిక

**-జులై 6, 7 తారీఖుల్లో ఖమ్మంలో జరుగు చాంపియన్షిప్లో పాల్గొన్ననున్న లిఫ్టర్లు**

**-అభినందనలు తెలిపిన క్లాసిక్ జిమ్ ప్రొప్రైటర్ సిహెచ్ నగీనా చౌదరి, రాపర్తి రాజా, గౌస్ పాషా, సిహెచ్ మనోజ్ కుమార్**

ఖమ్మం కల్చరల్ జూన్ 9 ప్రజా జ్యోతి.

ఖమ్మం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్లో ఈ నెల రెండో తారీఖున జరిగిన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల మహిళా , పురుషుల పవర్ లిఫ్టింగ్ పోటీలలో విజేతలుగా నిలిచిన 25 మంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ జనరల్ సెక్రటరీ సిహెచ్ మనోజ్ కుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. పురుషుల విభాగంలో 59 కేజీల పవర్ లిఫ్టింగ్ లో జి.సతీష్( క్లాసిక్ జిమ్), 66 కేజీల భాగంలో బి. సాయికిరణ్( క్లాసిక్ జిమ్), 74 కేజీల విభాగంలో కే. గోపీచంద్ (క్లాసిక్ జిమ్), 83 కేజీల విభాగంలో ఎం పవన్( క్లాసిక్ జిమ్) , జయ ప్రదీప్( ఖమ్మం), 93 కేజీల విభాగంలో వై. స్వర్ణకుమార్, పి సిద్ధార్థ( క్లాసిక్ జిమ్), 105 కేజీల విభాగంలో బి. సిరాజ్( క్లాసిక్ జిమ్), 120 కేజీల విభాగంలో బి .కార్తీక్ , బి .ప్రమోద్ (క్లాసిక్ జిమ్), 120 కేజీల విభాగంలో సిహెచ్ రేవంత్ (క్లాసిక్ జిమ్), మహిళా విభాగంలో 47 కేజీల కే .నేహా (క్లాసిక్ జిమ్), 52 కేజీల విభాగంలో ఎండి రెహమతున్నీసా బేగం (క్లాసిక్ జిమ్ ),57 కేజీల విభాగంలో వి .దివ్య ( క్లాసిక్ జిమ్ ), 63 కేజీల విభాగంలో స్రవంతి( స్టే ఫిట్ జిమ్) కే. షైనీ, సమిత (క్లాసిక్ జిమ్), 69 కేజీల విభాగంలో సిహెచ్ నగీన( క్లాసిక్ జిమ్) శరీర ఆయేషా( నరేన్ జిమ్), 72 కేజీల విభాగంలో ఏ .శాలిని, బి .యమునా (క్లాసిక్ జిమ్), 24 కేజీల విభాగంలో వీ. కీర్తన, టి .నిషా( క్లాసిక్ జిమ్), 84 ప్లస్ విభాగంలో ఈ .రోజా (క్లాసిక్ జిమ్ ) అర్హత పొందారు. వీరు జూలై 6 ,7 తారీకులలో ఖమ్మంలో జరగనున్న సీనియర్ స్టేట్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి పోటీలకు సపోర్ట్ చేసిన క్లాసిక్ జిమ్ ప్రొప్రైటర్ సిహెచ్ నగీన చౌదరి ,వ్యాపారవేత్త రాపర్తి రాజా ,ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్ గౌస్ పాషా రాష్ట్రస్థాయికి ఎంపికైన లిఫ్టర్లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.




## ఆదివాసుల గ్రామాలలో భూమి పండుగ

మూడు నుండి ఐదు రోజుల పాటు నిర్వహణ.

కారేపల్లి, జూన్ 9, ప్రజా జ్యోతి:

సింగరేణి మండల పరిధిలోని పలు ఆదివాసి గ్రామాలలో ఆదివారం భూమి పండుగ నిర్వహించారు. అందులో భాగంగా గేటు రేలకాయలపల్లిలో ఆదివాసులు నిర్వహించే తొలి పండుగ భూమి



పండగ వారి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిసింది .ఈ పండుగను ప్రతి ఏడాది జూన్ మొదటి వారంలో నిర్వహిస్తారు .మూడు నుంచి ఐదు రోజుల పాటు ఈ పండగ సాగుతుంది. పండగ తంతులో భాగంగా ముందుగా మహిళలు గద్దెల వద్ద వారి కులదేవతలకు బిందెలతో నీళ్లు పోస్తారు. ఈ సమయంలో భూమి పండగను ఉదాహరిస్తూ రేల పాటలు ఆలపిస్తారు . అదేవిధంగా ఈ సంవత్సరం అంతా వర్షాలు విస్తారంగా కురిసి, పంటలు బాగా పండాలని, ప్రజలు పశుపక్షాదులు క్షేమంగా ఉండాలని తమ కులదేవతలను ప్రార్థిస్తారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో పాటు ఏపీలో విలీనమైన చింతూరు, వీరాపురం, కూనవరం ,ఎట్టపాక మండలాల్లోని ఆదివాసి గ్రామాల్లో ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు .కానీ ఈ ఏడాది ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం గేటు రేలకాయలపల్లి గ్రామంలో ఆదివాసి గ్రామ పెద్దలు, నాయకులు, ఊరువారందరి సమక్షంలో మనస్ఫూర్తిగా ఈభూమి పండుగను సంతోషంగా జరుపుకున్నారు .ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, యువతి, యువకులు, చిన్నారులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీకాంత్ ను పరామర్శించిన విశ్వహిందూ పరిషత్ జిల్లా బృందం

బియ్యం, నిత్యావసర సరుకులు అందజేత.

కారేపల్లి, జూన్ 9, ప్రజా జ్యోతి:

సింగరేణి మండల కేంద్రం లోని విశ్వహిందూ పరిషత్ సభ్యురాలు కొమ్ము లలిత ఉపేందర్ దంపతుల కుమారుడు కొమ్ము శ్రీకాంత్ కు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కుడి కాలు విరిగింది . ఈవిషయం తెలుసుకున్న తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి సత్యం జీ , ఖమ్మం



జిల్లా అధ్యక్షులు బోనాల రామకృష్ణ తో పాటు జిల్లా బృందం అందరూ ఆదివారం లలిత ఇంటికి వచ్చి, శ్రీకాంత్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు యాక్సిడెంట్ సంఘటన ఎలా జరిగింది అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం వారి కుటుంబానికి ఖమ్మం జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు బోనాల రామకృష్ణ 25 కేజీల బియ్యం, నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించారు . ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు జంగా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ వర్కర్ల వేతనాలు వెంటనే చెల్లించాలి

చింతకాని జూన్ 9( ప్రజా జ్యోతి)

మండల పరిధిలో 26 గ్రామ పంచాయతీలో పనిచేస్తున్నటువంటి గ్రామపంచాయతీ వర్కర్ల వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఐఎఫ్టియు ఖమ్మం జిల్లా ఏరియా కార్యదర్శి కే శ్రీనివాసులు డిమాండ్ చేశారు ఆదివారం మండల పరిధిలో నాగులవంచ గ్రామ పంచాయతీ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూజూన్ 16 ఆదివారం ఐ ఎఫ్ టి యు ఖమ్మం ఏరియా 5 వా మహాసభను



జయప్రదం చేయండి. గత మూడు సంవత్సరాల్లో వేసిన కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తులో కార్యక్రమాన్ని రూపొందించుకోవడానికి ఈ మహాసభలు జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు ఈ సభలకు గ్రామపంచాయతీ కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా కోరారు గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లనుహాడ్రైనేజీని శుభ్రపరుస్తూ రాష్ట్రంని ఆదర్శ రాష్ట్రంగా గుర్తింపు తెచ్చినటువంటి కార్మికుల పట్లహా రాష్ట్ర ప్రభుత్వా నిర్లక్ష్య వైఖరి తగదనిహారికి గత 5 నెలలు నుండి ఇవ్వాల్సిన బకాయిలను వెంటనే రిలీజ్ చేసి వారికి ఇవ్వాలని లేనియడలహారాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ వర్కర్స్ ను ఐక్యపరిచి ఆందోళన నిర్వహిస్తుమని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో వర్షాకాలం సీజన్లో పారిశుద్ధ్యం లోపించకుండా గ్రామాలను శుభ్రపరుస్తూహాకృషి చేస్తున్నటువంటి కార్మికుల పట్ల నిర్లక్ష్య వహించడం సరైంది కాదని ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి ముగ్గురు మంత్రివర్యులు స్పందించి గ్రామపంచాయతీ వర్కర్స్ కు పెండింగ్లో ఉన్న వేతనాలను తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.

హాఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు మండల నాయకులు అమర్లపూడి అప్పారావుహా ఆడపు కోటేశ్వరరావు, ప్రభాకరు, వెంకటేశ్వర్లు,రాజ్ కుమార్,బాష ,జయ,హాపద్మహాతదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1 పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ గౌతమ్

ఖమ్మం ప్రతినిధి జూన్ 9 ప్రజా జ్యోతి:

ఆదివారం ఉదయం 10 గంటల నుండి ప్రారంభమైన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నేపథ్యంలో కలెక్టర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఆర్జెసి కళాశాల, క్రియేటివ్ హైస్కూల్, మౌంట్ ఫోర్ట్ హైస్కూల్, సెయింట్ జోసఫ్ హై స్కూల్, కృష్ణ ప్రసాద్ మెమోరియల్ స్కూల్, హార్వేస్ట్ హై స్కూల్, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల నందు ఏర్పాటు చేయబడిన పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు.అక్కడ విధులలో ఉన్న అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ను అమలు చేస్తూ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.



# చరిత్ర శిథిలం .. ఉనికికి కోల్పోతున్న బురుజులు

చిన్నకోడూర్, జూన్ 9(ప్రజా జ్యోతి): పురాతన కట్టడాలు నేటితరానికి గత శతాబ్దాల చరిత్రను తెలియజేస్తాయి. పూర్వం రాజులు గ్రామాల్లో బురుజులు నిర్మించి వాటిపై సైనికులను కాపలా పెట్టి, బురుజులలో యుద్ధ సామగ్రిని నిల్వ ఉంచి, కాపలా ఉంచేవారని చరిత్ర చెబుతుంది. అయితే చరిత్రకు



ఆనవాళ్లుగా ఉండే బురుజులు నేడు శిథిలావస్థకు చేరుతున్నాయి. దీంతో చరిత్ర కనుమరుగయ్యే ప్రమాదం ఉన్నది. మండలంలోని చిన్నకోడూర్, అల్లీపూర్, ఇబ్రహీంనగర్, ఓగ్లాపూర్ గ్రామాల్లో ఎత్తైన బురుజులు ఉన్నాయి. వాటి నిర్మాణాలు పరిశీలిస్తే ఆకాశాన్ని తాకుతున్నట్లు అనిపిస్తాయి. పూర్వకాలంలో ఎలాంటి టెక్నాలజీ (మిషన్స్) లేనికాలంలో అంత ఎత్తుకు రాళ్లు ఎలా చేర్చారు, మనుషులతో కట్టబడినవేనా, ఎలా సాధ్యమైందో అనే ఆలోచన వస్తున్నది. ఆ కట్టడాలను చూస్తుంటే పూర్వీకుల పని నైపుణ్యం మనకు అర్థమవుతున్నది. బురుజుపై పేర్చిన రాళ్లను ఎత్తుకు చేర్చేందుకు ఏనుగులను ఉపయోగించేవారని పూర్వీకులు చెబుతుంటారు. అయితే బురుజులను పట్టించుకోకపోవడంతో రాళ్ల మధ్య నుంచి వాటిపై చెట్లు పెరిగి ఆ చెట్ల వేర్లు రాళ్లను, మట్టిని పెకిలించడంతో బీటలు వారి శిథిలావస్థకు చేరువయ్యాయి. దీంతో ఎప్పుడు బురుజు రాళ్లు, మట్టి కూలి ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వం స్పందించి బురుజులను రక్షించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

చేర్యాల ప్రజాజ్యోతి : తెలంగాణ ఉద్యమ కారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు అందె అశోక్, అంబటి అంజయ్య గౌడ్ అన్నారు. ఆదివారం చేర్యాల మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. 10సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఉద్యమకారులను ఏనాడు పట్టించుకోలేదని వాపోయారు. కేసీఆర్ నియంత అరాచక పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని తీసుకురావడంలో తెలంగాణ ఉద్యమకారులు కీలకపాత్ర



పోషించారని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక మంది పోరాటం చేసి అక్రమ కేసులు జైలు నిర్బంధాలు సైతం లెక్క చేయకుండా పోరాడి ఉద్యమంలో తీవ్రంగా నష్టపోయి కేసుల పాలై పేదరికంలో మగ్గుతున్న ఉద్యమ కారులను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విదంగా ఉద్యమకారులకు 250గజాల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం కోసం 5లక్షల రూపాయలు, నెలకు 25వేల పింఛన్ అమలు చేయాలని, ప్రతీ ఉద్యమ కారునికి ఉచిత వైద్యం, బస్ పాస్, గుర్తింపు కార్డులు మంజూరు చేయడంతో పాటు ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు ఉద్యమకారులు ఎండీ. జహురద్దీన్, అంబటి నర్సయ్య, తౌట రమేష్, బండారి సిద్దయ్య, దూడం అంజయ్య, లక్ష్మయ్య, చింతల వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# టెర్రరిస్టుల పంజా..

మొదటిపేజీ తరువాయి..

విషయం తెలిసిన వెంటనే పోలీసులు, సైన్యం, పారామిలటరీ బలగాలు ఘటనాస్థలికి చేరుకున్నాయని పోలీసులు చెప్పారు. కాల్పుల నేపథ్యంలో డ్రైవర్ బస్సుపై కంట్రోల్ కోల్పోవడంతో బస్సు లోయలో పడిపోయిందని రియాసీ ఎస్పీ మోహిత తెలిపారు. పొరుగున ఉన్న పూంచ్, రాజౌరిలతో పోలిస్తే రియాసీ జిల్లాలో ఉగ్రవాదుల కార్యకలాపాలు చాలా తక్కువ, అయినా కూడా ఈ దాడి జరిగింది. ప్రయాణికుల గుర్తింపు ఇంకా ధృవీకరించలేదని తెలుస్తోంది. మృతులంతా స్థానికులు కాదని సమాచారం. భద్రతా బలగాలు ఘటనా స్థలంలో దర్యాప్తును ప్రారంభించాయి. కాగా, ఈ ఘటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించారు. ఈ దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఉద్దేశపూర్వకంగానే మన జాతీయ భద్రతకు భంగం కలిగిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఉగ్రవాదంపై బీజేపీ ప్రభుత్వానిది అసత్యప్రచారమే అని ఆయన అన్నారు.



# మొక్కలు నాటి పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

### అఖిల భారత విశ్వబ్రాహ్మణ మహాసభ తెలంగాణ అధ్యక్షులు కౌలె జగన్నాథం

హైదరాబాద్, జూన్ 09 (ప్రజా జ్యోతి) : ప్రపంచ పర్యావరణ దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ సంస్థల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని సాగర్ కాంప్లెక్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అఖిల భారత విశ్వబ్రాహ్మణ మహాసభ తెలంగాణ అధ్యక్షులు కౌలె జగన్నాథం మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. అదేవిధంగా గాంధీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి పిలుపు మేరకు గాంధీ సంస్థల ప్రతినిధులు డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి పర్యవేక్షణలో యువత నిర్వహిస్తున్న పర్యావరణ హిత కార్యక్రమాలు అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ గౌరవ అధ్యక్షులు చెన్నయ్య చారి, రాచులూరు సర్పంచ్ శ్రీనివాస్ చారి, కనపర్తి లక్ష్మయ్య, గాంధీ సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి కే.సుభాష్ చంద్ర, ఎన్జీవోస్ కన్వీనర్ పర్యావరణ మిత్ర, డాక్టర్ టి.సురేందర్, వై.శివారెడ్డి, ఎం.నవీన్,



బి.గణేష్, వీ.పవన్ సాయి, కే.సంతోష్, వై.చైతన్య రెడ్డి, జె.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ నిర్మాణ పనులు పూర్తి

### తీరునన్నా యెన్నో యాళ్ల కళ.. కాలుష్య సమస్యలకు చెక్

భద్రాచలం,జూన్ 09, ప్రజాజ్యోతి.

గత కొన్ని ఏళ్లుగా భద్రాచలం పట్టణ వాసులు డంపింగ్ యార్డ్ లేక పడుతున్న అనేక కాలుష్య సమస్యలకు చెక్ పెట్టెందుకు ఇటీవల చేపట్టిన డంపింగ్ యార్డ్ నిర్మాణ పనులు పూర్తయి, అతి త్వరలో అందుబాటులోకి రానుండటంతో హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు. పట్టణ శివారులోని మనుబోతుల చెరువు సమీపాన 8 ఎకరాల స్థలంలో చేపట్టిన నిర్మాణం తుది దశకు చేరింది. మరో వారం రోజుల్లో డంపింగ్ యార్డ్ అందుబాటులోకి రానున్న నేపథ్యంలో గోదావరి కరకట్ట వెంట చెత్తాచెదారం వేస్తూ ఉండటంతో ఏర్పడుతున్న కాలుష్య సమస్యకు పరిష్కారం లభించినట్లు అయింది. మిగిలిన స్థలంలో విస్తృతంగా మొక్కల పెంపకం చేపడుతున్నట్లు అధికారులు చెబుతున్నారు.మిగిలిన స్థలంలో విస్తృతంగా మొక్కల పెంపకం చేపడితే దాదాపు 50 మంది వరకు ఉపాధి లభిస్తుందని అంచనా వేస్తున్నారు.. 2014లో రాష్ట్ర విభజన అనంతరం భద్రాచలం మండలంలో పట్టణానికి ఆనుకొని ఉన్న పంచాయతీలు ఆంధ్రాలో కలిసి పట్టణం మాత్రమే మిగలగా.. చుట్టూ ఉన్న ప్రాంతమంతా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వీలీనమైంధి. విభజనకు ముందు భద్రాచలంలో సేకరించే చెత్తను సరిహద్దున ఉన్న ఎటపాక మండల కేంద్రంలో డంపు చేసేవారు. రాష్ట్ర విభజన అనంతరం అక్కడి ప్రజలు చెత్త డంపింగ్ను అడ్డుకోవడంతో, కూనవరం రోడ్డులో





దీనితో గత పది సంవత్సరాలుగా ఈ ప్రాంత వాసులు డంపింగ్ యార్డ్ కల తీరనున్నది. భద్రాచలం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సుమారు 80 లక్షల వ్యయంతో ఎకరం స్థలంలో డంపింగ్ యార్డ్ ను నిర్మిస్తున్నారు.. ఇందులో 40 లక్షలతో వర్మీ కంపోస్ట్, 35 లక్షలతో %ణ=జజ% షెడ్ల నిర్మాణం జరుగుతుంది. కాగా డంపింగ్ యార్డ్ లో క్రషింగ్ మిషన్ రావాల్సి ఉంది. ప్రస్తుతం భద్రాచలం పట్టణంలోని 19 వార్డుల నుంచి 30 పంచాయతీ వాహనాల ద్వారా రోజు 15 టన్నుల మేర పొడి, తడి చెత్త సేకరిస్తున్నారు. కాగా కొత్తగా ఏర్పాటు చేసే డంపింగ్ యార్డ్ లో పొడి చెత్తను వేరు చేసి, క్రష్ చేసే 40 లక్షల విలువైన యంత్రాన్ని ఐటిసి పేపర్ పరిశ్రమ ఇవ్వనుంది. ఇతర నిర్మాణాలకు 40 లక్షలను గ్రామపంచాయతీ వెచ్చిస్తుంది. ఇవే కాక డంపింగ్ యార్డ్ కి కావలసిన ఇతర యంత్రాలను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కోటి రూపాయల వ్యయంతో కొనుగోలు చేయనున్నట్లు సమాచారం.ఇదిలా ఉండగా డంపింగ్ యార్డ్ కోసం అందుబాటులో ఉన్న ఎనిమిది ఎకరాల్లో ఎకరంనర నిర్మాణాలకు ఉపయోగించి, డంపింగ్ యార్డ్ కోసం ఎక్కడ స్థలం కేటాయించినా కూడా అక్కడి రైతులు వ్యతిరేకరించడంతో బూర్గంపాడు మండలం సారపాక లోని మణుగూరు క్రాస్ రోడ్ వద్ద కొంత స్థలం గుర్తించి అక్కడకు చెత్తను డంపు చేయాలని అధికారులు భావించి అందుకు ఏర్పాట్లు చేయగా.. అక్కడి స్థానికుల నుంచి కూడా వ్యతిరేకత రావటంతో, చివరికి చెత్తను గోదావరి కరకట్టపై ఏర్పాటు చేసిన తాత్కాలిక డంపింగ్ యార్డ్ వద్దకు చేర్చి తగలబెట్టుతుండటంతో ఇటు స్థానికులు ఇబ్బంది పడుతుండటమే కాక, గోదావరి జలాలు కాలుష్యం అయ్యే పరిస్థితి ఉందని తీవ్ర విమర్శలు వెలువడ్డాయి..ఈ నేపథ్యంలో భద్రాచలం పట్టణానికి శివారు ప్రాంతమైన మనుబోతుల చెరువు వద్ద అధికారులు స్థలం కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభించారు..మొత్తానికి అధికారుల పర్యవేక్షణలో భద్రాచలం పట్టణ వాసులకు ఎప్పటినుంచో తీరని కలగా ఉన్న డంపింగ్ యార్డ్ నిర్మాణ పనులు అనుకున్న టైం కి పూర్తి అవటంతో ఈ ప్రాంత ప్రజలకు కాలుష్య సమస్య తీరినట్లేనని హర్షం వ్యక్తం చేస్తున్నారు..

# ఎన్నికల కోడ్ ముగిసింది..

మొదటిపేజీ తరువాయి..

జవాబుదారీ తనంతో పనిచేయాలని తెలిపారు. మధిర అండర్ డ్రైనేజీ నిర్మాణం కోసం 25 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. కాగా.. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద, యాంజియోగ్రామ్, అందించేందుకు 2007లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద 2.84 కోట్ల మంది లబ్ధిదారులున్నారు. ఈ పథకం ద్వారా వారికి 10 లక్షల వరకు ఆర్థిక సహాయం అందుతుంది. రాష్ట్రంలోని 1402 ఆసుపత్రుల ద్వారా ఈ సదుపాయం కల్పించబడింది. ప్రస్తుతం ఈ పథకంలో 1672 చికిత్సా విధానాలు అందుబాటులో ఉన్నాయి. ఇందులో వైద్య నిపుణుల సూచనల మేరకు 1375 ప్రొసీజర్లకు ప్యాకేజీ ధరలను పెంచుతూ డిప్యూటీ సీఎం నిర్ణయం తీసుకున్నారు. యాంజియోగ్రామ్, పార్కిన్సన్స్ సన్, వెన్నుపూసలకు సంబంధించి ఆరోగ్యశ్రీలో అమలు చేయని 65 అధునాతన చికిత్స విధానాలను ఇక నుంచి ఆరోగ్యశ్రీలో అమలు చేయాలని నిర్ణయించారు. వీటితో



పార్కిన్సన్స్, వెన్నునొప్పి వంటి ఖరీదైన వ్యాధుల చికిత్సలు, ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్సల ప్యాకేజీ ధరలను పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించి రూ.497.29 కోట్లు అవసరం కాగా ఈ నిధులను విడుదల చేస్తూ డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రస్తుతం ఉన్న పథకాలకు సంబంధించి నూతన చికిత్సా విధానాలు, ఆర్థిక సవరణల కోసం రాష్ట్ర సచివాలయంలో భట్టి విక్రమార్కతో సమావేశం జరిగింది.పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం పాటు ప్రస్తుతం ఆయుష్మాన్ భారత్‌లో ఉన్న 98 చికిత్సా విధానాలను రాజు ఆరోగ్యశ్రీలో చేర్చడం వల్ల ప్రభుత్వానికి దాదాపు 189.83 కోట్లు ఖర్చు అవుతుంది. ఇది కాకుండా, 65 కొత్త చికిత్సలను అంగీకరించడం వల్ల ప్రభుత్వం 158.20 కోట్లు ఖర్చు చేస్తుంది. పైన పేర్కొన్న సవరణల ఫలితంగా, కొత్త చికిత్సా విధానాలను చేర్చడం కోసం, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఈ సమావేశంలో ప్రభుత్వం అదనంగా రూ.497.29 కోట్లు మంజూరు చేసింది.

## మోదీ ప్రమాణస్వీకారం వేళ రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు

మోదీ ప్రమాణస్వీకారం వేళ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అధిక సీట్లను కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలో కేంద్రంలో నూతన ప్రభుత్వం ఏర్పాటు అయ్యింది. రాష్ట్రపతి భవన్ లో మోదీ భారత ప్రధానిగా మూడోసారి ప్రమాణస్వీకారం చేశారు. ఆయనతోపాటు పలువురు ఎంపీలు కేంద్రమంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. అప్పుడే కేంద్రప్రభుత్వంపై రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. వైద్యవిద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ %-% యూజీ పరీక్ష-2024లో అవకతవకలు జరిగాయంటూ ఆయన ఆరోపించారు. విద్యార్థుల తరఫున ఈ అంశంపై పార్లమెంటులో గళమెత్తుతామన్నారు. నీట్ పరీక్షల్లో లోపాల కారణంగా సుమారు 67 మందికి ప్రథమ ర్యాంక్ రావడంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఆరోపణల నేపథ్యంలో రాహుల్ గాంధీ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. మోదీ మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయకముందే నీట్ పరీక్షల కారణంగా 24 లక్షల మంది విద్యార్థులు, వారి కుటుంబాలను నాశనం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఒకే పరీక్షా కేంద్రంలోని ఆరుగురు విద్యార్థులు గరిష్ట మార్కులతో పరీక్షలో ప్రథమ స్థానాన్ని దక్కించుకున్నారు. చాలా మంది విద్యార్థులకు టెక్నికల్ గా సాధ్యం కాని విధంగా మార్కులు ఎలా వచ్చాయి. అదెలా సాధ్యమవుతుంది. అయినా కూడా నీట్ పరీక్ష లీక్ అయ్యిందని కేంద్రం ఒప్పుకోవడంలేదు. పేపర్ లీకేజీని ఎదుర్కోవడానికి కాంగ్రెస్ బలమైన ప్రణాళికను రూపొందించింది. పేపర్ లీకేజీలు కాకుండా ఉండేందుకు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా చట్టం తెస్తే ఆ సమస్య మరోసారి పునరావృతం కాదు. లోక్ సభలో ఈ అంశాన్ని లేవనెత్తుతా. ఈరోజు నేను దేశంలోని విద్యార్థులందరికీ పార్లమెంటులో మీ వాయిస్ గా మారుతాను.

# గల్లీ నుండి ఢిల్లీ స్థాయికి బండి.. కేంద్ర మంత్రిగా బండి సంజయ్

మొదటిపేజీ తరువాయి..

సాధించారు. కాంగ్రెస్ అభ్యర్థి రాజేందర్ రావుపై 2,25,209 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2019 ఎన్నికలలో సాధించిన 89,508 ఓట్ల మెజార్టీ కంటే మించి సాధించారు.బండి సంజయ్ చిన్నప్పట్నుంచే ఆర్ఎస్ఎస్ సభ్యుడిగా ఉన్నారు. ఏబీవీపీలో వివిధ హోదాల్లో పనిచేశారు. యువ మోర్చాతోపాటు పార్టీలో వివిధ బాధ్యతలు చేపట్టారు. కేరళ, తమిళనాడు ఇన్‌ఛార్జీగా పనిచేశారు. ప్రస్తుతం కిసాన్ మోర్చా జాతీయ ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు. రెండుసార్లు (1994, 1999) కరీంనగర్ సహకార బ్యాంకు డైరెక్టర్‌గా, కరీంనగర్ కార్పొరేషన్‌లో కార్పొరేటర్‌గా రెండుసార్లు గెలిచారు. 2014,



2018, 2023లలో కరీంనగర్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. 2020 మార్చి 11న బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఆయన సారథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికల్లో బీజేపీ 47 కార్పొరేటర్ సీట్లు సాధించింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సందర్భంలో ప్రజా సంగ్రామ యాత్ర పేరుతో తెలంగాణలో పలు దఫాలుగా పాదయాత్ర చేశారు.బండి సంజయ్ ప్రసంగాలు రెచ్చగొట్టే ధోరణిలో ఉంటాయని, ముఖ్యంగా ముస్లింలను లక్ష్యంగా చేసుకుని ఆయన ప్రసంగాలు చేస్తారనే విమర్శలున్నాయి. ఆయన ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్ ప్రకారం ఆయనపై 42 కేసులు ఉన్నట్లు చూపించారు. గతేడాది ఏప్రిల్‌లో పదో తరగతి పరీక్షల ప్రశ్నపత్రం లీకేజీ కేసులో అరెస్టు అయి బెయిల్‌పై విడుదలయ్యారు. బీజేపీ అధిష్టానం 2023లో ఆయన్ను రాష్ట్ర పార్టీ అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించి జాతీయ ప్రధాన కార్యదర్శి పదవి అప్పగించింది...

# జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు విడుదల

మొదటిపేజీ తరువాయి..

మద్రాస్ జోన్ నుంచి మొత్తంగా 5,136 మంది క్వాలిఫై అయ్యారు. తెలంగాణ విద్యార్థి శ్రీనిత్య దేవరాజ్ 268 మార్కులతో మద్రాస్ జోన్ మహిళా టాపర్‌గా నిలిచింది.

విద్యార్థులు తమ రూల్ నంబర్, పుట్టిన తేదీ, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ వివరాలను నమోదు చేసి ఫలితాలను చూసుకోవచ్చు. ఫలితాలతోపాటు ఫైనల్ కీని కూడా ఐఐటీ మద్రాస్ విడుదల చేసింది. ఈ ఏడాది మే 26న నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్-2024 పరీక్షకు దేశవ్యాప్తంగా 1.91 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ఏపీలో 26, తెలంగాణలో 13 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. తెలుగు రాష్ట్రాల నుంచి 40 వేల మంది వరకు పరీక్షకు హాజరయ్యారు. ఈసారి జేఈఈ అడ్వాన్స్‌డ్-2024 పరీక్షకు హాజరైన విద్యార్థుల్లో ఎక్కువ మంది తెలుగు రాష్ట్రాలకు చెందినవారే. దాదాపు 40 వేల మంది విద్యార్థులు పరీక్ష రాశారు. రెండు సెషన్లలో కలిపి 14.10 లక్షల మంది జేఈఈ మెయిన్‌కు హాజరైన సంగతి తెలిసిందే. వీరిలో కటాఫ్ మార్కులతో అర్హత సాధించిన 2.5 లక్షల మంది అభ్యర్థులు అడ్వాన్స్‌డ్‌కు అర్హులవుతారు. అడ్వాన్స్‌డ్ పరీక్షకు మొత్తం 2,50,284 మంది అభ్యర్థులు అర్హత సాధించగా, మొత్తం 1.91 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈసారి జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షకు అభ్యర్థులు పెద్ద సంఖ్యలో దరఖాస్తు చేసుకున్నారు. 2022లో 1.60 లక్షల మంది, 2023లో 1.89 లక్షల మంది నమోదు చేసుకోగా.. ఈసారి ఏకంగా 1.91 లక్షల మంది నమోదు చేసుకున్నారు.ఏపీ, తెలంగాణల నుంచి అత్యధిక శాతం మంది దరఖాస్తు చేసుకోవడం విశేషం. తెలుగు రాష్ట్రాల నుంచి మొత్తం 45,965 మంది అభ్యర్థులు జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షకు అర్హత సాధించగా, 40,000 మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. జేఈఈ మెయిన్ 2024 పరీక్షలో అర్హత సాధించిన 2.50 లక్షల మంది విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించనున్న సంగతి తెలిసిందే. జేఈఈ మెయిన్ తుది ఫలితాలు ఏప్రిల్ 25న ప్రకటించనుండగా, జేఈఈ అడ్వాన్స్‌డ్ కోసం దరఖాస్తు ప్రక్రియ ఏప్రిల్ 27న ప్రారంభమవుతుంది. దరఖాస్తుకు మే 7 వరకు గడువు ఉంది. ఐఐటీ మద్రాస్ మే 26న దేశవ్యాప్తంగా ప్రధాన కేంద్రాల్లో పరీక్షను నిర్వహించింది. మే 31న జేఈఈ అడ్వాన్స్‌డ్ %-% 2024 పరీక్ష రెస్పాన్స్ షీట్‌లను ఐఐటీ మద్రాస్ విడుదల చేసిన సంగతి తెలిసిందే.



## గ్రూప్-4 మెరిట్ జాబితా విడుదల

అయితే, తాజాగా ధృవపత్రాల పరిశీలనకు ఎంపికైన మెరిట్ అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. ఎంపికైన అభ్యర్థులు ఈ నెల 13 నుంచి వెబ్ ఆప్షన్స్ నమోదు చేసుకునేందుకు కమిషన్ వీలు కల్పించింది. ధృవపత్రాల పరిశీలనకు వచ్చే అభ్యర్థులు తప్పనిసరిగా వెబ్ ఆప్షన్స్ నమోదు చేసుకోవాలంటూ వారికి సూచించింది. వెబ్ ఆప్షన్స్ చేసుకున్నవారిని మాత్రమే విడతల వారీగా ధృవపత్రాల పరిశీలనకు అనుమతిస్తామని అందులో పేర్కొన్నది. అభ్యర్థులు వెరిఫికేషన్ కు హాజరుకావాల్సిన రోజువారీ తేదీలను కమిషన్ వెబ్ సైట్ లో పొందుపరచనున్నట్లు తెలిపింది. పరిశీలన కోసం అవసరమైన పత్రాలను సిద్ధం చేసుకోవాలని అభ్యర్థులకు కమిషన్ సూచించింది. కుల ధృవీకరణ సర్టిఫికెట్, బీసీ నాన్ క్రీమీలేయర్, దివ్యాంగ ధృవీకరణ పత్రాలు, ఒకటో తరగతి నుంచి ఏడో తరగతి వరకు స్టడీ/నివాస ధృవీకరణ పత్రం, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు 2021-22 ఏడాదికి సంబంధించిన ఈడబ్ల్యూఎస్ ధృవీకరణ పత్రంతోపాటు అవసరమైన పత్రాలన్నీ దగ్గర ఉంచుకోవాలని సూచించింది. ధృవీకరణ పత్రాల పరిశీలన సమయంలో తప్పనిసరిగా ఆ పత్రాలన్నిటినీ సమర్పించాల్సి ఉంటుందని తెలిపింది. అదేవిధంగా అభ్యర్థులకు అదనపు గడువు ఇవ్వబోమని ఇప్పటికే టీజీపీఎస్సీ స్పష్టం చేసింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967